Regd No. H. 18.

ఏడిప్రతి 30 పైసలు

శుక్రవారం 3-12-71

# ప్రభాత వైభవం

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 43 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 48

# బ్రహ్మానందరెడ్డి యువక భక్తులు యుద్ధానికిదిగుతారా?

బ్రహ్మానందరెడ్డిగారి మంత్రివర్గం నిష్క్రమించింది, పి. వి. నరసింహారావుగారి మంత్రివర్గం అధికారంలోకి వచ్చిన నాటికి, ప్రభుత్వ పొక్కసంలో గుడ్లేవని అందరికీ తెలిసిందే. కాని ఇప్పుడు రాష్ట్ర ధాన్యాగారాల్లో ధాన్యంకూడా లేదనీ, ఎన్ని అవాంతరాలు వచ్చినా ఇంతవరకు పొరుగు రాష్ట్రాలకు బియ్యం సరఫరా చేస్తూ ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ తన అవసరాలకు వరి ఉత్పత్తిలో ఏనాడూ పేరు పొందని మహారాష్ట్రనుంది 40,000 టన్నులు బియ్యం ఉత్పత్తి చేసికొనవలసిన స్థితి యేర్పడింది.

బ్రహ్మానందరెడ్డిగారు, అప్పటి సివిల్ సప్లయిస్ మంత్రి ఆనం సంజీవరెడ్డిగారు కూడా రాజీనామా పెట్టేనాటికి కూడా ప్రభుత్వగోదాముల్లోను, కావలసినన్ని నిలువలు వున్నాయనీ, రూపాయకిలో బొప్పన అక్కర్లు రాష్ట్రమంతటా పంపిణీ చేయింది ధరల పెరుగుదలను అరికడ్తామని పదే పదే ప్రకటించారు. కొత్త మంత్రివర్గం పదవి బాధ్యత వహించి చూస్తే వారికి కనిపించింది ఖాళీ గోదాములు. అప్పటికప్పుడు కేంద్ర నిలవలనుంది బియ్యం సేకరిద్దామనుకుంటే, పాపస్రా ధర్మమా అని రవాణా కోసం వాగన్లు దొరకడంలేదు. 40, 000 టన్నులు వస్తాయనుకుంటే 9,000 టన్నులు వచ్చే వరకు గగనమై పోయింది.

ప్రభుత్వంలో వాకబు చేస్తే తెలుస్తున్న వివరాలు వింతగా నున్నాయి. గత పిడెనిమిది మాసాలనుంది అనావృష్టి కారణంగా పంటలు పోతున్నాయని వార్తలు ఒకవైపు, రాష్ట్రం వెలుపలకు బియ్యం దొంగ రవాణాలు జరుగుతున్న వార్తలు మరొక వైపు వినవచ్చాయి. కాని ప్రభుత్వం చేసింది-దొంగ రవాణాను అరికట్టి దానికి ఏర్పాటు చేసిన విజిలెన్స్ సెల్ సిబ్బందిని పొదుపు పేర తగ్గించి వేసేశారు. అంతేగాక నూకల పేర బియ్యం మంది రకానివి వందల వేల టన్నులు రవాణా జరిగిపోయాయి. ప్రభుత్వం యిచ్చిన వర్కిట్లు ప్రకారమే మూడు లక్షల టన్నుల ఎగుమతి జరిగాయి. కాని ప్రతి వర్కిటుపైన, అందులో గుర్తేశించిన ప్రమాణానికి రెండింతలు మూడింతలుగా రవాణా జరిగిపోయాయి.

## మా హైదరాబాదు విశేషాలు

బాధ్యతవున్న ఏ ప్రభుత్వంకూడా ఈ విధంగా బియ్యం ఎగుమతులకు అనుమతివ్వదు. అనావృష్టి ఇంత ఘోరంగానూ విస్తృతంగాను వుంటుందని వూహించడం ఎవరికైనా అసంభవమైన విషయమేకాని, ఇంత త్వరపడి, దొంగదాటుగా పెద్ద పెట్టున బియ్యం ఇతర రాష్ట్రాలకు రవాణా జరిగిపోవడానికి సమ్మతించడం, అందుకు దోహదం చేయడం క్షమించరానిది. కాని అంతకంటే ఘోరమైనది రవాణా అవుతున్న ప్రతి బియ్యం బస్తాకి రూ 4 బొప్పన రాబట్టి గది వసూలు చేయడం.

ఒకవైపు ప్రకృతి దిన్నచూపుచూసి పంటలు నష్టమైపోతే, మరోవైపు ప్రభుత్వమే నిలవలను రవాణా కానింది మానవ కల్పితమైన క్షామం వీర్పడడానికి కారణభూతమైంది.

బియ్యం రవాణా నిలువలన్ని కొత్త ప్రభుత్వ పరమయ్యాయని చెప్పడానికి తున్నాయి. ఆంధ్ర ప్రాంతంలోని పదకొండు జిల్లాలలోను అధికారాన్ని కోల్పోయినవర్గం ఒక్కొక్క వ్యక్తికవొప్పన పెట్టబోతున్నారట. బిరెట్టు దొరికితే సరే లేకపోతే 1967 లో వలె స్వంత అభ్యర్థులను పెట్టి పోటీచేయించాలనే వుద్దేశ్యం పిరికున్నదట. అందుకు సూచనలు కనిపిస్తున్నాయి. విజయవాడలో జరిగిన సోషలిస్టు పోరంను బ్రహ్మానందరెడ్డి వర్గం విలీకరణకు సమీకరణకు ఉపయోగిందాలని తలదారు. కాని మిగతా వర్గాలు కూడా ఈ ఫోరమ్ సమావేశాలకు వెళ్లారు. పైగా సోషలిజం మంత్రంజపింది కాంగ్రెసు బిరెట్టు సంపాదించుకుందామనుకున్నవారు కూడా గుంపులుగుంపులుగా అక్కడచేరారు. దివంకి ఎలాంటి ప్రభావాన్ని కలించకుండానే ఈ సమావేశం ముగిసింది. ఎవరి దారిన వారు వెళ్లారు. కేంద్రమంత్రి కె. వి. రఘునాధరెడ్డిగారుకూడా విజయవాడ సమావేశాన్ని బ్రహ్మానందరెడ్డి వర్గం స్వప్రయోజనాల కోసం ఉపయోగించడలచడం తనకే ప్రమాదకరమని గుర్తించవలసిన స్థితి ఏర్పడింది.

ప్రదేశ కాంగ్రెసు సంఘం బ్రహ్మానందరెడ్డి వర్గం చేయిదాటిపోయింది. కాని యువజన కాంగ్రెస్ ఇంకావారి ఆధీనంలోనేవుంది. దీన్ని ప్రస్తుతం వీరు ఉపయోగించుకుంటున్నా రనుకోవలసి వస్తున్నది. మన రాష్ట్రంలో ప్రతిపక్ష కాంగ్రెస్ ఏనాడో చచ్చిపోయింది. మిగిలిపోయిన కొద్దిమంది అధికార కాంగ్రెసులో చేరిపోవాలనుకుంటే, బ్రహ్మానందరెడ్డిగారు దాలాకాలం నిరోధించారు. కాని వారిని చేర్చుకోనాలనే అధిష్టానవర్గం నిర్ణయిస్తుంటే, అందుకు యూత్ కాంగ్రెస్ అందోళన లేవదీసింది.

—కొరవ 12 వ పేజీలో

Ask For

GWALIOR **HEADLINERS** SUITING

**Terenesho**

**Nellore.**

OPPOSITE: **BOMBAY DYEING.**

## శ్రీ విజయ ఫైనాన్స్ కార్పొరేషన్

(Regd. No. 2623)

16/31 జొన్నలగడ్డవారిపిధి - నెల్లూరు-1.

బెనిఫిట్-కం-సేవింగ్సు స్కీము

### మొదటి డ్రా ఫలితములు

పై స్కీముయొక్క మొదటి డ్రా 30-11-71 తేది టౌనహాలులో శ్రీయుతులు ఆనం వెంకటరెడ్డి, రేబాల లక్ష్మినరసారెడ్డి, యం. వి. ఆర్. శాస్త్రి, టి. నారాయణరెడ్డి, జి. సారంగపాణిగార్ల సమక్షంలో డ్రా జరుపబడినది. ఈ క్రింద నుదహరించినవారికి బహుమతులు వచ్చినదని తెలుపుటకు సంతసించుచున్నాము.

మొదటి బహుమతి: రూ. 25,116, నెం. 974 శ్రీమతి కె. వి. వసుమతి W/O రామయ్య, రంగనాయకులపేట, నెల్లూరు.

రెండవ బహుమతి: రూ. 5,116 నెం. 1486, శ్రీ కూరపాటి కాళిదాసు S/O వెంకటసుబ్బారావు, వవ్వళపిధి, నెల్లూరు-2.

మూడవ బహుమతి: రూ. 2516, నెం. 782, శ్రీనివాస వస్త్రాలయం, ట్రంకురోడ్డు, కావలి.

నాల్గవ బహుమతి: రూ. 1516, నెం. 71, శ్రీ మాలం బ్రహ్మనారాయణశెట్టి S/O ఓబుళ్ళేశ్వరసింగెట్టి, చిత్తూరు.

ఐదవ బహుమతి: రూ. 1116, నెం. 1347, శ్రీ పూడిపూరు యోగేశ్వర రావు, S/O సుబ్బరామయ్య, చీరాల.

ఒక్కొక్కరికి రూ. 316 ల వంతున.

ఆరవ బహుమతి: నెం. 437, శ్రీ పెంటాల నారాయణ S/O లక్ష్మయ్య, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు.

ఏడవ బహుమతి: నెం. 1050, శ్రీ గాదంశెట్టి వెంకటకుమార్ S/O వర సింహులు, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు.

ఎనిమిదవ బహుమతి: నెం. 95 శ్రీ పి. బాలకృష్ణరావు, ఒంగోలు.

తొమ్మిదవ బహుమతి: నెం. 37, శ్రీమతి దువ్వూరు అనురాధ, D/O శ్రీనివాసులురెడ్డి, రామన్నపాళెం.

పదివ బహుమతి: నెం. 1242, రవి కాఫీనర్సు, ట్రంకురోడ్డు- నెల్లూరు.

పదకొండవ బహుమతి: నెం. 902, శ్రీ కొనగళ్ళ సుబ్బరామయ్య, S/O శేషాచలం, పద్మనాభుని సత్రం

పన్నెండవ బహుమతి: నెం. 142, శ్రీమతి కామిశెట్టి చంద్రావతి W/O శ్రీరాములు, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు.

పదమూడవ బహుమతి: నెం. 1200, శ్రీ పన్నవరెడ్డి సుధాకరరెడ్డి C/O రమణారెడ్డి, హైదరాబాదు.

పదునాల్గవ బహుమతి: నెం. 955, శ్రీ తూమా వెంకటనత్యం, S/O వెంకట సుబ్బారావు, పొదిలి.

పదిహేనవ బహుమతి: నెం. 36 శ్రీ అమ్మనరెడ్డి S/O యల్. వి. సుబ్బా రెడ్డి, శింగరాయకొండ.

పదహారవ బహుమతి: నెం. 1004, శ్రీ తన్నీరు విజయకుమార్ C/O రేకాల శ్రీరాములు, ఈదలకూరు.

పదిహేడవ బహుమతి: నెం. 264, శ్రీ వై. జయంబినాయుడు C/O వై. పి. పెరుమాళ్‌నాయుడు, నవాబ్‌పేట, నెల్లూరు.

పదునెనిమిదవ బహుమతి: నెం. 1134, శ్రీ నిలిశెట్టి వెంకటేశ్వర్లుశెట్టి C/O మంగయ్యశెట్టి, మెలారుమంపు, మద్రాసు.

పందొమ్మిదవ బహుమతి: నెం. 919, రాజ్యలక్ష్మి వస్త్రాలయం, ట్రంకురోడ్డు, కావలి.

ఇరవైవ బహుమతి: నెం. 1091, శ్రీ దీవెళ్ళ వెంకటేశ్వర్లు, S/O సుబ్బ రామయ్య, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు.

కన్సొలేషన్ బహుమతులు ఒక్కొకటికి రూ 116 వంతున

నెం. 978 మోడెం దినవెంకటసుబ్బయ్య దిన్నబజారు నెల్లూరు,
,, 975 గుమ్మిడాల వెంకటేశ్వర్లు, S/O సుబ్బరాయుడు, దిన్నబజారు.
,, 1485 అయితా వెంకటరమణమ్మ, D/O వెంచనరసింహ్మం, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు.
,, 1487 సేగు సుబ్రహ్మణ్యం S/O సుబ్బరాయుడు, నెల్లూరు.
,, 781 బద్దు సుధాకరరావు S/O వెంకటరమణయ్య, వెంగంపల్లి, అత్మకూరుతాలూకా.
,, 783 దింతపూడి సుబ్బారావు, S/O వెంచలయ్య, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు.
,, 70 కె. వెంకటరెడ్డి, కె. వి. ఆర్. బ్రదర్సు, నెల్లూరు.
,, 72 తన్నీరు కాలకృష్ణయ్య, పొదలకూరు.
,, 1346 పందాగుల యుజ్ఞనారాయణ, శివరాజవారివిధి, నెల్లూరు.
,, 1348 నాతా యానాదిశెట్టి, S/O దిన్నయ్యశెట్టి, వవ్వళపిధి, నెల్లూరు-2.

బహుమతులు 12-12-71 తేది సా॥ 6 గంటలకు కార్పొరేషన్ భవనమునందు యివ్వబడును.

ఇట్లు,
భాగస్తులు.

జనవాక్యము

శ్రీ విరోధికృతు మార్గశిర బహుళ పాడ్యమి శుక్రవారం 3 12-1971

# భూపరిమితులు

పరిమితుల సమస్య రావణాసురుని కాష్ఠమే అయిపోయింది. అది ఒకనాటికి తెగేట్టు లేదు, తెల్లనారేట్టులేదుకాని; ఈసమస్యతో ప్ర జల్లో వుల్వరూపేవారు కొందరైతే, వేదనతో క్రుంగిపోయేవారు కొందరుగా వుంటున్నారు. ఈ పరిమితులనేం అఖరుకు వివిధంగా వుండబోతాయో ఏమో కాని, రాజకీయవాదులు మాత్రం కుమ్మ లాడుకుంటూ, అరమక పెట్టేస్తున్నారు. ఓటుదృష్టి, సిద్ధాంతాల నిబ్బింపు కొందరి దైతే; వాస్తవిక దృష్టి, అనుభవపూర్వక మైన ఆలోచన కొందరిదిగా వుంటుం న్నది.

భూములకు, పట్టణాలలోని ఆస్తులకు పరి మితులు విధించాలనేది ప్రభుత్వ వుద్దేశ్యం. అది ఈనాటిదికాదు; స్వతంత్రం వచ్చి నప్పటినుండి వుంటున్నదే. ఈ సంస్క రణ చట్టాలను పెక్కురాష్ట్రాలు చేశాయి; పరిమితులు విధించాయి. కాగితంమీద వున్న చట్టం భూమిమీదకు వచ్చిందా లేదా అనేది వేరేప్రశ్న. పట్టణ ఆస్తులకు ఒక్క కాశ్మీర్‌లో మాత్రం పరిమితి పెట్ట బడింది; అదీ ఇటీవల జరిగింది. తక్కిన ఏ రాష్ట్రంలోను పట్టణ ఆస్తుల పరిమి తులచట్టం చేయబడలేదు.

ఇప్పుడు పీటి రెబటీ తొంచర విర్పడింది. కాంగ్రెస్ చీలిక పీటిని వరీ తొందర పెట్టాయి. శ్రీమతి ఇందిరాగాంధీ, ఆమె కాంగ్రెస్ సంమము ప్రజలకు వాగ్దానం చేసింది; ఆ వాగ్దానంతోనే బ్రహ్మాండమైన విజయం పొందింది. అందువల్ల ఆ వాగ్దానా లను నెరవేర్చవలసిన బాధ్యత కారం ఆమె మీద పడ్డాయి. శాసనసభలకు ఎన్నికలు సమీపిస్తున్నాయి కాబట్టి పీటి విషయంలో ఆలోచన ఎక్కువైంది; తర్జన భర్జనలూ ఎక్కువయ్యాయి. పీటికోసమే రాత్యాంగ సవరణలు చేయబడినాయి. ఈ సంచలనంతో, ఆస్తులుకలిగిన పట్టణ గ్రామీణ వాసుల్లో అందోళన దిగిమిరి పోయింది. దేశం యుద్ధమఖంలో వుంటూ, అందరిదృష్టి దేశభద్రతమీద కేంద్రీకృతం కావలసిన ఈ విషమ సమ యంలో;ప్రజలమనసు ఈ సమస్య మీద కొట్టకలాడుతున్నది, వారి వుత్సాహ శక్తులను దండగచేస్తున్నది. ఈ అత్యవ సర పరిస్థితుల్లో పాలకపార్టీ ఈ పరిమి తుల రచ్చను పెట్టకుంటే బాగుండేదేమో!

భూ పరిమితుల సమస్య క్లిష్టమైనది; అందరూ భావిస్తున్నంత సులభమైంది కాదు. అందువల్లే ఇందిరమ్మ పార్టీలో కూడా ఏకాభిప్రాయంలేదు. పూర్వంచేసిన భూ సంస్కరణల చట్టంలో పరిమితుల విధింపును వ్యక్తులు పరిగణనకు తీసుకో బడ్డారు. ఒక్కొన్నవ్యక్తికి గరిష్ఠ పరిమితి ఇన్నిఎకరాలని నిర్ణయింప బడింది. ఇప్పుడు వ్యక్తికి కాకుండా, కుటుంబానికి పరిమితి నిర్ణయించాలట; ఆ పరిమితిని కూడా తగ్గించాలని సంకల్పించారు. ఆ సంకల్పం తుది నిర్ణయ రూపంలోకి రాలేదు; ఇంకా వివాదంగానే వున్నట్లుంది. విధించబోయే పరిమితుల స్వరూప స్వభావాలు తెలియక, భూమి కలిగిన రైతులు దొంగదార్లు వెతుక్కోవడంలో నిమగ్నమై పోతున్నారు. ఎప్పుడో పోయేది చేంది తెలిదని భూమి కోసం ఇప్పుడు మనోవేదనను అనుభవిస్తున్నారు. భూమిపోవడం వుండడం ప్రశ్నకాదుకాని, ఎటూతేలకుండా రైతాంగం ఈ విధంగా హింసకు గురవ్వడం బాధాకరం.

భూపరిమితుల సంబంధించి అనేకసమస్య లున్నాయి. భూమి స్వభావాన్ని నిర్ణ యించడం కష్టం. ఒకపూర్తినే అనేక రకాలైన భూములుంటాయి. ప్రక్క ప్రక్కనేవున్న భూములలోకూడా ఎంతో తేడావుంటుంది. ఒకపొలంలో ఎకరాకు రెండువుట్లు పండితే; దాన్ని ఆనుకొని వున్నదానిలో వుట్టెడుకూడా పండవు. ఒక భూమి రెండు పంటలకు అనువైతే, ఇంకోభూమి ఒకపంటకే పరి మిత మవుతుంది. ఒక కయ్యలో ఫిల్టర్ పాయింటు పడితే, ప్రక్క కయ్యలో పడదు. మొదటి తరగతి మాగాణి భూమిగా పరిగణింపబడేదానికంటే, పనికిరాని మెట్టగా భావింపబడేదానిలో ఎక్కువ ఆదాయం రావచ్చు. అందువల్ల భూముల తరగతులను నిర్ణయించడం అంత సులభమైన విషయంకాదు. ప్రతి గ్రామాన్ని రెక్కలు తీసుకున్నా, ఆ గ్రామంలో కూడా ఎన్నో భేదాలుం టాయి. పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ సభ్యు లొకరు వెలిబుచ్చినట్లు, హిమాచల్ ప్రదేశ్‌లో ఐదుఎకరాల భూమి యిచ్చే ఫలితం, ఇతరరాష్ట్రాల్లో యాభైఎకరాల మాగాణిలో కూడా రాకపోవచ్చు. కేరళలో ఎకరాలో వచ్చే ఆదాయం రాజస్థాన్‌లో వంద ఎకరాలలో కూడా రాకపోవచ్చు. ఆంధ్రలో కోనసీమతో ఇతర ప్రాంతాలను పోల్చడానికిలేదు. ఈ విధంగా భూ పరిమితికి ఒక ప్రమాణ మంటూ నిర్ణయించడం సాధ్యమైనవని కాదు. ఒకవేళ నిర్ణయించినా దానివల్ల రైతాంగం విపరీతమైన కష్టనష్టాలకు లోనుగాక తప్పదు.

వ్యక్తిని కాకుండా కుటుంబానికి పరిమితి నిర్ణయించడంకూడా న్యాయంకాదు. వీవ్యక్తికావ్యక్తి విభాగమైపోతున్న రోజు లివి. అటువంటిది కుటుంబానికి నిర్ణ యిస్తే, విభాగమైనవుడు వాళ్ళు వ్యవ సాయ కూలీల స్థితికి రావలసివుంటుంది. వ్యవసాయకూలీని వున్నతస్థితికి తీసుక రావడం లక్ష్యంగా వుండాలికాని, రైతును కూలీని చేయడం ఆశయం కారాదు. ఎక్కువకాని,తక్కువకాని, వ్యక్తిగతంగా పరిమితులుండడం సమంజసంగా వుంటుంది.

ప్రభుత్వం నిర్ణయించ దలచినట్లుగా విన బడుతున్న పరిమితులను చూస్తే, ప్రభుత్వం రైతాంగానికి తీరని అపకారం చేయబోతున్నదని భావించవలసి వస్తు న్నది. అధికార పార్టీవాళ్ల సంకల్పించిన పరిమితులే నిర్బంధంగా అమలు జరిగితే రైతు కుటుంబాలవారు వున్నత విద్యలను అభ్యసించడానికిలేదు, వైద్య ఆరోగ్య సౌక ర్యాలను పొందడానికిలేదు, వంటినిండా గుడ్డ కట్టుకోడానికి లేదు, ఇల్లు వాటిని వాసయోగ్యంగా పెట్టుకోడానికి లేదు. వున్న భూమిని ప్రభుత్వం పెరుక్కొగా, రైతాంగం నికృష్ట జీవితాలను గడప వలసి వుంటుంది. అకాశాన్నంటుతున్న నేటిధరల్లో ఒక్క మనిషి కనిసావసరా లతో బ్రతకడానికి ఎంతవుతున్నదోలెక్క వేస్తే, రైతు కుటుంబానికి ఎంత అవసర మవుతుందో, ఆ అవసరాలకు భూపరి మితి ఎంతగా నిర్ణయించవలసి వుంటుందో విదితమవుతుంది.

సాంఘిక న్యాయం చేకూర్చడవల్లించే. ఒకరు విలాసాలతో తులతూగడం, ఇంకో కరు పస్తులతో మాడడం సహించలేము, సహించకూడదు. కాని న్యాయమనేది అందరికీ వర్తించాలి. అదాయాలకు పరి మితులులేవు; చేతనాలకు పరిమితులు లేవు. ఒక వ్యక్తి నెలకు పదివేలుకూడా ఖీతం పొందవచ్చు. సోషలిజాన్ని ప్రబో ధించేవారు, సాంఘిక న్యాయాన్ని ఎలు గెత్తి చాటేవారు నెలకు నాలుగైదు వేల వేతనాల పొందవచ్చు;రాజప్రాసాదాల్లో వుండవచ్చు. ఒక కుటుంబంలో ఎంత మంది వుంటే అందరూ వుద్యోగాలు చేసి వేరు వేరుగా వేలు గడించవచ్చు; కాని భూమిని నమ్ముకున్న రైతుకు మాత్రం కుటుంబం పరిగణనకు తీసుకోవాలి, అదాయం వచ్చినా రాకపోయినా పరిమి తులు విధింపబడాలి! దాలి దాలని అదా యాలతో అతను దరిద్రుడు కావాలి! ఇదేనా సోషలిజము? ఇదేనా సాంఘిక న్యాయము?

వందలు వేల ఎకరాలు పెట్టుకొని, అవి ఎక్కడుందీది తెలియకుండా, మితిమీరిన అదాయాలతో కన్నుమిన్ను తెలియకుండా వుండే పాతవ్యవస్థ పోయితీరవలసిందే. కాని సామాన్య రైతు గౌరవంగా స్వతం త్రంగా సుఖంగా బ్రతకడానికి లేకుండా చేయడంమాత్రం న్యాయమూకాదు, అది శ్రేయస్కరమూ కాదు. భూములులేని వేవవారు భూమిమీదనేబ్రతకాలనిలేదు; బ్రతకలేరుకూడా. వారికి వేరేవృత్తులు, సుఖంగా జీవనం సాగించగలిగిన వృత్తులు, గ్రామాలలోనే చూపించాలి. అవని చేయలేక, తమమీదున్న అ బాధ్యతను నిర్వర్తించలేక పరిమి తులతో తమ అలోపాన్ని కప్పిపుచ్చుకో చూస్తున్నాయి ప్రభుత్వాలు. సిద్ధాంతాలు చదువుకొని నినాదాలు చేసేవాళ్ళనివరూ చాపించలేరు కాని; వ్యవసాయము, పాలము, రైతాంగంయొక్క సాధక బాధ కాలు, కష్టసుఖాలు, ప్రత్యక్ష సమస్యలు తెలిసిన రాజకీయవాదులు, ముఖ్యంగా కాంగ్రెస్‌వాదులు, పరిమితుల సమస్యను వాస్తవికదృష్టితో ఆలోచించమని, చర్చించమని, అమలుజరపమని కోరు తున్నాము. నిర్ణయించబడే పరిమితి అదాయాన్నిబట్టి వుండాలికాని, ఎకరాల లోనో హెక్టార్లలోనో కాదని మనవి చేస్తున్నాము. ఈ విషయంలో కారణీయ అసంతృప్తం వాస్తవికదృష్టితో వ్యవహరిం చిందిని; అదాయాన్నిబట్టే భూ పరిమితి నిర్ణయించవలసిందిగా కోరింది. ఈ మాత్రం వాస్తవికదోరణిని, రైతాంగానికి సన్నిహితమని భావించబడే కాంగ్రెస్ అనుసరించడం అవసరం. అదాయ పరి మితిని నిర్ణయించడంలో కూడా ఇతర వర్గాలకు, రైతుకు వివక్షత రావ వద్దని విజ్ఞప్తి చేస్తున్నాము.

——

# జీవనాడి

## కావలి మునిసిపల్ రాజకీయాలు

మొదటి పేజీ వ్యాసం తరువాయి

పాము. కారవ ప్రాంతాలకుకూడా విస్త రింపచేయడానికి పని జరుగుతూవుంది. ఎన్నో విధాలుగా పట్టణాభివృద్ధికి కృషి చేశాము. కష్టపడి పనిచేశాను. కాని పీటి న్నిటికీ ప్రధానంలేదు. ఆ ఆలోచనే నాకు కలగలేదు. కారణం నేను పాలిటీషియన్ను కాకపోవడమే.

పట్టణంలోని ధనికులు, నాయకులు అంతా నాపై కక్ష పెంచుకొని, కట్టగట్టి, నాపై యుద్ధం ప్రకటించారు. నాకు తెలి యని, నాకు సంబంధించని విషయాల్లో నాపై నిందలుమోపి, అసత్య ప్రచారం చేసి, కౌన్సిలర్ల నలేకులను కావలినుండి మాయం చేశారు. అలా మొమకు చేయ వలసివచ్చింది? వారిని కావలిలోనేవుంది కౌన్సిల్ సమావేశంలో బలాబలాలు తేల్చు కోవచ్చుగదా? పైగా నామీద లేనిపోని అపనిందలు మోపారు; కౌన్సిలర్లను అప హరించినట్టు చెప్పారు; నా మనుష్యులను దూషించారు; దౌర్జన్యం చేసి కొట్టించారు. కాని మేము భయపడలేదు. దౌర్జన్యానికి లొంగదలచుకోలేదు. ఏనాటికైనా న్యాయం గెలవగలదని నమ్ముతున్నాము. అనలు కౌన్సిలర్లను మద్రాసు కెందుకు తీసుక పోయినట్టు? ఒక ప్రముఖవ్యాపారి యింట్లో యెందుకు దాచిపెట్టినట్టు?

పదవిని పట్టుకొని వూగులాడవలెనని నా కెప్పుడూ వుద్దేశ్యంలేదు. నేనేం తప్పు చేశానని నా మీద అవిశ్వాస తీర్మానం పెట్టారు? ప్రజలకు నాపై విశ్వాసంలేదా? లేక కొద్దిమంది పెద్దవాళ్ళకు నా మీద విశ్వాసం పోయిందా? ఆ కొద్దిమందికి నా మీద ఎందుకు ద్వేషం కలిగిందో ముఖవు లతో నేను ప్రజల ముందు వుంచగలను. ప్రజాభిప్రాయానికి తల వొగ్గడానికి నేను సిద్ధంగా వున్నాను. నేను చేర్మనుగా వుండాలో, వుండకూడదో ప్రజా నిర్ణయా నికి వదలడానికి నేను సిద్ధమే. అందరు కౌన్సిలర్లు రాజీనామా చేసి ఈ సమస్యపై తిరిగి ఎన్నికల్లో నిలబడడానికి అంగీకరిస్తే, నేను, నన్ను బలపరుస్తున్న కౌన్సిలర్లు రాజీనామా చేయడానికి వెంటనే అంగీక రిస్తాము.

కావలి —తోట రామమూర్తి
చేర్మన్, మునిసిపల్ కౌన్సిల్

▲

పోస్టల్‌శాఖ సమర్థత

కలకత్తానుండి నెల్లూరుకు నెలరోజులు ప్రయాణం!

కలకత్తానుండి నెల్లూరుకు నెల రోజులు ప్రయాణం సాగించిన ఒక కవరు కథ తెలిసింది. డాక్టరు సి. రామయ్యంగారికు ఏదో కంపెనీ నుండి కలకత్తాలో 30-10-71 తేది పోస్టు చేయబడిన కవరు, 27-11-71 తేది టంచర్‌గా చేరింది! కవరుమీద అక్టోబరు 30 కలకత్తా ముద్ర, నవంబరు 27 నెల్లూరు ముద్ర వున్నాయి. ఇంకే ముద్ర లేదు. నెలరోజులపాటు ఈ కవరు ఎక్కడ పెత్తనాలు చేస్తుండి నట్లు? ఒరిస్సా వుప్పెనలో ఇక్కట్లు పడిందనుకోడానికైనా, ముందే బయలుదేరిందే! ఆలస్యానికి తిట్ట కుండా కరెక్టుగా చేర్చినందుకు అభినందిద్దామా!

## కొండయ్య సమర్థన అసమంజసం

జి. సి. కొండయ్యగారి కొత్తకాంగ్రెసు వ్యవహారంగూర్చి గతవారం ఆవవాణి పీర్షి కలో ప్రచురించిన యం. కృష్ణ (మద్రాసు) తాజా వాస్తవానికి బాలాదూరంగావుంది. కొండయ్యను సమర్థించేందుకు కృష్ణగారు కుంటిసాకులెన్నో చెప్పారు. మనది ప్రాచి కేటెడ్ డెమోక్రసీ అన్నారు. అమాట నిస్వార్థ ప్రజాసేవకులకు అన్వర్తించదు. రాజకీయాల్లో యిన్ని మార్పులు సంభ వించినా, తాము నమ్ముకొన్న సిద్ధాంతాల కోసం పార్టీని విడనాడక యిప్పటికీ రాజ కీయ జీవితం గడుపుతున్న నాయకులెం దరులేరు? వారంతా తమ పార్టీ బలహీన పడగానే ప్లేటు ఫిరాయించారా? ఒకరి లోపాన్ని కప్పిపుచ్చడానికి చెడు వుదా

—కారవ 12 వ పేజీలో

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లి.,
(భారతప్రభుత్వ యాజమాన్య సంస్థ)
నవాబుపేట - నెల్లూరు-2.

మేము యీ క్రింది కనబరచిన విత్తనములు మీకు లభ్యంచేస్తున్నాము.

| | | | |
|---|---|---|---|
| 1. వరి | IR-20 | రూ. 1-50 కిలో | |
| 2. వరి | రత్న | 1-50 కిలో | |
| 3. వరి | జయ | 1-40 కిలో | |
| 4. పెండ | పూసాపావాని | 8.00 కిలో | |

మా అనుమతిపొందిన ఈ దిగువ డీలర్లవద్ద యిదే ధరలకు దొరకును.

1. M/s ఆంధ్ర రైతు డిపో,
మిట్టపాళెం, గూడూరు. ఫోన్. 230.

2. M/s చందూ ఏజన్సీస్,
నవాబుపేట, నెల్లూరు-2. ఫోన్: 473PP

ఇదిగాక యింకా యితర రకముల కూరగాయలు, పుష్పబీజములు, దొన్న పైరుకు కావలసిన పురుగుమందు 'థిమెట్' కూడా దొరకును.

— ఇట్లు —
ఆఫీసర్-ఇన్-చార్జి,
సబ్ యూనిట్ - నెల్లూరు.

ఐతేలు, గియ్‌తేలు చాలవున్నా.....

# భారతీయ జనసంఘం పునర్జన్మ పొందగలిగితే దేశాన్ని ఉద్ధరించవచ్చు!

పట్నవాసాలలో ఒక కుటుంబానికి ఎక్కువలో ఎక్కువ ఇంటివసతి ఆస్తి ఎంత వుండవచ్చును అని చర్చించి కట్టడం ఖర్చు రెండులక్షల రూపాయలైతే అంతకుమించి వుండరాదని భారతీయ జనసంఘం తీర్మానించింది. ఇంటిస్థలం విలువ ఇందులోకి రాదు. వెయ్యి చదరపుగజాల భూమి (స్థలం) ఒక ఇంటికి గరిష్ఠపరిమితిగాకూడా ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ఇంకొక తీర్మానంలో (ఘజియాబాద్‌లో నవంబర్ 26న జరిగిన కార్యవర్గ సభలో పార్టీ ఆర్థికవిధానాన్ని వ్యక్తీకరించడమైనది. అందుకు సంబంధించిన తీర్మానాలివి) విదేశీ బ్యాంకులను, కంపెనీలను జాతీయం చేయవలసిందన్నారు.

మరొక తీర్మానంలో భూసంస్కరణలను శీఘ్రంగా, నిజాయితీగా అమలు జరుపవలసిందన్నారు. సందులున్నచోట పూడ్చవలసిందన్నారు. ఆదాయంమీద ఆధారపడిన గరిష్ఠపరిమితిని భూస్వామ్యానికి చక్కనిపద్ధతిలో, నిర్దుష్టమైనవిధాన విధించవలసిందన్నారు.

ప్రధాన స్వత్వములలో (రాజ్యాంగం) పంచేసేహక్కును చేర్చవలెనని ఆ తర్వాతి తీర్మానంలో అన్నారు. క్రమేపీ ఒకటి-ఇరవై నిష్పత్తిలో ఆదాయాలుండేటట్లు చేయవలసిందనికూడా అన్నారు.

వ్యవసాయాదాయాలమీద ఆదాయపుపన్ను విధించవలెననీ, ఆదాయాన్నిబట్టి భూస్వామ్య గరిష్ఠపరిమితి వుండవలెననీ కూడా నిర్ణయించారు. వ్యవసాయదారులు సైతం గౌరవపూర్వకమైన జీవితం గడపవలెను గనక ఆ విధంగా నిర్ణయించారట.

దీనికితోడు సుబ్రహ్మణ్యస్వామి స్వదేశీ ప్లాన్ ప్రచారంచేసి అణ్వస్త్ర నిర్మాణం చేసినా దేశసౌభాగ్యానికి అనుకూలంగానే ఆర్థికశక్తిని తిప్పకుని పోవచ్చునని ప్రజలకు నచ్చచెప్పండి.

RSS స్థానే BSS తీసుకరండి. అందులో ముస్లిములను, క్రయిస్తవులను, పార్శీలను చేర్చండి. భారతీయ తత్వం బోధించండి. హిందూ రాష్ట్ర వాదాన్ని మరచిపోండి. ఇక దానితో పనిలేదు

ఈ విధంగా ఇందిరా కాంగ్రెస్‌కంటె మీరు ముందేగాని వెనకబడిలేరని భారతీయ ప్రజానీకానికి ముందుంచి చెప్పండి. సెక్యులరిజం మా కార్యక్రమంలోనూ వున్నదని నమ్మించండి.

రాబోవు ఎన్నికలలో, స్వతంత్ర పార్టీతో పొత్తుకు పోకుండా, గట్టిగా ఒంటరిగా నిల్చి ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థులను ఎదిరించండి. ఆ ఎన్నికలలో మీకెక్కువ స్థానాలు రావు. ప్రచారం బాగా జరుగుతుంది. ప్రజలకు మీ విషయం అర్థమవుతుంది. ఇందిరా కాంగ్రెస్‌స్థానే మీరువస్తే, ఆ పార్టీ చెప్పేదంతా మీరు చేస్తారనీ- పైపెచ్చు చిత్తశుద్ధిగల కార్యకర్తలు, ఉపనాయకులు, నాయకులు దేశానికి దక్కుతారనీ ప్రజలకు తెలుస్తుంది. 1977 ఎన్నికలు మీదిగాకపోవు- ఓపిక అవసరం.

అన్నిటికంటె ఎక్కువగా స్వంతంగా మీ అంతటమీరు గ్రహించలేకపోతే మీకు Brain washing (మెదళ్ళ మరమ్మత్తు) చాల అవసరం. ఇది మేము సూచించినంత సులభంకాదు. కానీ, నిజం బోధపడితే ఎంతటి అసాధ్యమైన కార్యాన్నయినా సాధ్యంచేయగలశక్తి భారతీయ జనసంఘీయులకున్నది.

ఇందిరాగాంధి మీకు సేవ చేసింది. మిమ్ములను గాఢనిద్రలోనుండి మేల్కొల్పింది. ముజీబుర్ రహమాన్ ద్వి-జాతి సిద్ధాంతాన్ని నిర్మూలించాడు. ఈ ఇరువురికి మీరు సర్వదా కృతజ్ఞులై వుండవలెను.

**వారం వార్తలు**

ఇందిరాగాంధిని మీరెదుర్కొనవలెనంటే ఆమెకంటె రాడికల్ మార్గాన సంచరించక తప్పదు. అది న్యాయం, అవసరంకూడా. ఆమె ఎంతో కాలం ఈ దేశాన్ని యిట్లా నడపలేదు. చారిత్రకంగా ఒక కార్యం పూర్తిచేయుడానికి ఆమె వచ్చినట్లున్నది. ఆ తర్వాత దేశాన్ని నడిపించడానికి ఎవరో ఒకరు సిద్ధంకావలసిందే. మీరేగనక ఆ పనికి పూనుకోగలిగితే దేశంలోని సోషలిస్టుశక్తులన్నీ మీవెంటవస్తాయి. కమ్యూనిస్టు శక్తులు నేడు ఇందిరాగాంధి వెంటబడినట్లు మీవెంటబడి రక్షణ కోరగలవు.

ఇందులో ఐతేలు - గియితేలు చాలా వున్నవని మేమెరుగుదుము. కాని, నిర్జీవమైపోయి సాధారణమైన మరణం పొందిన కాంగ్రెస్ సంస్థకు ఒక్కవ్యక్తి- ఇందిరా గాంధి- ఇంత ప్రాణంపోయుంగా లేనిది- అందరు కార్యకర్తలుగల భారతీయ జనసంఘం పునర్జన్మపొంది దేశాన్ని ఉద్ధరించడం అసంభవమా?

మొరార్జీ, చవాన్ (అప్పుడు), కామరాజ్, నిజలింగప్పగార్లంతా కలిసి ఇందిరా గాంధిని ఏ విధంగా మార్చినారో, అంతకంటె ఎక్కువగా భారతీయజనసంఘాన్ని ఇందిరాగాంధి కాకిడి మార్చగలదని అనిపించడం తప్పా?

* * *

ఇంతకూ ఇందిరాగాంధి కాంగ్రెస్ రేపటి ఎన్నికలలో (అవి వచ్చేలోగా బాంగ్లాదేశ్ సమరం ముగిసిపోవచ్చును- ఏదైనా అవాంతరం మనం అనుకోకుండా వస్తేతప్ప!) ఎటువంటి అభ్యర్థులను నిల్పుతుంది?

—కొరవ 8 వ పేజీలో

# మూర్తిరాజుగారి సేవ జీవితం నిర్మలమైంది, త్యాగపూరితమైంది!



శ్రీ మూర్తిరాజు

ఇటీవల కొన్ని దినపత్రికలలో రాష్ట్రమంత్రి శ్రీ మూర్తిరాజుపై పశ్చిమగోదావరి జిల్లాకుచెందిన కాంగ్రెసుప్రముఖులు-శ్రీయుతులు కొమ్మారెడ్డి సూర్యనారాయణ (యం. పి.), అల్లూరికాపిసిరు (జి. ప. చేర్మన్), చిట్టూరి సుబ్బారావు (యం. యల్. సి.), కలిదిండి విజయనరసింహరాజు (యం. యల్. ఏ) కొన్నిఆరోపణలు చేయడం అందరు యెరిగినదే. ఈ ఆరోపణలుగూర్చి పశ్చిమ గోదావరిజిల్లావారు అంతగాపట్టించుకొనకపోయినా, నిజానిజాలు సమగ్రంగా తెలియనియితర జిల్లాల్లో యిది కొంతసంచలనం కలిగించినట్టుంది.

ఈ నలుగురుకాంగ్రెసువాదులు మూర్తిరాజుగారిపై చేసిన ఆరోపణలు ముఖ్యంగా వ్యక్తిగతమైనవి. ఆయన సొంత అస్తినుగూర్చి, అస్తులనగూర్చి చేసినవి. వారు యిలా అన్నారు- "తనకుగల ఎనిమిది లక్షలరూపాయల విలువచేసే సొంత అస్తులతో ఒక ట్రస్టు యేర్పాటుచేసి ప్రజాహిత కార్యాలకు వినియోగించదలచినట్లు శ్రీ మూర్తిరాజు యిటీవల ఒక ప్రకటన చేయడంతో, అందుకు వ్యతిరేకంగా యీ సమస్యను తిరుగదోడవలసివచ్చింది". ఈప్రకటనలో ఆ విమర్శకుల ధోరణి వ్యక్తమయింది.

మూర్తిరాజు విరాళమిచ్చిందితనస్వంత ఆస్తేగాని, పరుల అస్తిగాదు. తన అస్తిం ఆయన ఏమిచేసికొన్నా యితరులకందులో ప్రమేయం వుండ నవసరం లేదుకదా! దానిమీద సంపద పన్ను కడుతున్నారా- అని వారు ప్రశ్నించారు. ఆ ప్రశ్న వేయవలసినది ప్రభుత్వాధికారులను. ఈ వితర్కులు కట్టవలసిన పన్నులగూర్చి ప్రభుత్వాధికారులుగాక, యితరులను ప్రశ్నిస్తే యెంత సమంజసంగా వుంటుందో వారు వూహించుకోలేకపోయారు.

మూర్తిరాజుగారు తన స్వగ్రామమైన చిననిండ్రకొలనులోగల స్వంతభవనాన్ని, అస్తిని ట్రస్టుగా పేర్పరచడానికి ఇచ్చివేస్తున్నారు. ఈ వుద్దేశ్యం ఆయనకిప్పుడు పుట్టిందికాదు. అందుకొక వుదాహరణగా చిన్న సంఘటన గూర్చి చెప్పాలి - కొద్ది సంవత్సరాల క్రితం సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ పాకనందర్భంలో ప్రభాకరజీతో కలిసి చిననిండ్రకొలనులో మూర్తిరాజుగారి భవనానికి వచ్చారు. ఆనాడు జయప్రకాశ్ ఒక ప్రజాహిత కార్యానికి మూర్తిరాజును విరాళం అడుగుదామని వచ్చారు. కాని మూర్తిరాజు

—కొరవ 10 వ పేజీలో

# బాంగ్లాదేశ్ విప్లవం రానేవచ్చింది కాని...

ఈ పంక్తులందేటప్పటికి ముక్తివాహిని విజయం సంభవం కావచ్చును. కాకుంటే అయ్యే పరిస్థితి సమీపించవచ్చును. చైనా వైఖరి స్పష్టంగా తెలియకుండలేదు. దాని మర్మం బోధపడడంలేదు. సాధారణంగా బాంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని అందరికంటె ముందుగా మావో ప్రభుత్వమే గుర్తించవలసివుండెను. అప్పుడు యాహ్యాఖాన్ ఇందిరాగాంధిసహకారాన్నికోరివుంటే మన కొక పెద్దపరీక్ష ఏర్పడేది. సాయపడితిమా పగవానికి బలం కలిగించినట్లవుతుంది; సాయం నిరాకరించితిమా మావో ప్రేరణతో వచ్చిన బాంగ్లాదేశ్ చిచ్చు మన సీమలో ప్రవేశిస్తే దానిని ఏ విధంగా ఎదుర్కొంటె నేసమస్య వచ్చిపడేది. కాని, ఒడలుబడ్డు, బిడ్డు ఓపలు బనవి.

ఇందిరాగాంధి ప్రభుత్వం బాంగ్లాదేశ్ విప్లవాన్ని సమర్థించి, దానికి తోడ్పడక తప్పకలేదు. చైనా ఇంకా తటస్థమాయిస్తున్నది. ఇప్పటికీ పాక్ నియంతలతో-విప్లవ వ్యతిరేకాత్మక శక్తులతో- బాంధవ్యం బహిరంగంగా ప్రకటిస్తున్నది. ఇది మొదట రష్యా నేర్పినవిద్య. చైనా చంగ్-కై-షేక్ వశమైవుండగా దానిమీద తిరుగుబాటు చేసిన మావోబృందాలకు రష్యా సాయపడలేదు. చంగ్-కై-షేక్ ప్రభుత్వంతో సరసంగా, మైత్రితో రష్యా వ్యవహరించింది. కమ్యూనిస్టు ప్రపంచంలో ఆ వైఖరిని ఎవ్వరూ విశేషంగా ఖండించలేదు.

ఏకసీమలో సోషలిజాన్ని అనగా కమ్యూనిస్టు రాజ్యాన్ని గట్టిపరచి ఆ తర్వాత ప్రపంచంలో కమ్యూనిస్టు పార్టీ సాగించే విప్లవాల సంగతి చూడవలెనని స్టాలిన్ స్థిరీకరించాడు. విప్లవాన్ని ఎగుమతి చేయనన్నాడు. అందువల్ల చైనాకు దానిని ఎగుమతిచేయలేదు. మావో, అందువలన, రమారమి పదహారేళ్ల స్వదేశీ కమ్యూనిస్టు విప్లవాన్ని పేదరైతాంగం-మధ్యతరగతి- కార్మికులు- మేధావులను కల్పుకుని సాగించి, నెగ్గినాడు.

ఆ తర్వాత చైనా రష్యా సాయాన్ని అణుశస్త్రశక్తినీనూ, ఇతరత్రా పొందినది. ఒక దశాబ్దం కాగానే రష్యాతో తెగతెంపులు చేసుకుని, అందులోనూ స్వదేశీ వ్యూహం అవలంబించి సాఫల్యం పొందినది. ఆ సమయంలో రష్యాకంటె చైనా ఎక్కువగా విప్లవాలను ఎగుమతిచేసి, విమోచనోద్యమాలకు సాయం చేస్తుందని అనుకున్నారు. అనేక దేశాలలో దాని పరపడి అట్లే వుండెను. మనదేశంలో 'నూలో మా ఛేర్మెన్' అనే ఉద్యమం ఒకటి స్వల్పంగా తలయెత్తినందువల్ల, మనకూ ఆ భ్రమ కలిగింది.

కాని, చైనా స్వదేశీ పద్ధతిని విడనాడకుండా పూర్వచైనా వైభవాన్ని ఒక గొప్ప కమ్యూనిస్టు రాజ్యంగా సిద్ధంకావలెనని సంకల్పించినట్లున్నది.

దీనికంతటికీ కారణం లెనిన్ తర్వాత ట్రాట్‌స్కీ బదులుగా స్టాలిన్ రష్యా రాజ్యాన్ని పొందడం. ప్రపంచ విప్లవవాది ట్రాట్‌స్కీ. అదే సరైన కమ్యూనిస్టు విప్లవవిధానం. కాని స్టాలినిస్టుల దుష్ప్రచారంవలన ట్రాట్‌స్కీపేరు ఎర్రటి ప్రపంచంలో ఎవరు స్మరించడానికి వీలులేకుండా చేశారు. పర్యవసానం? కమ్యూనిస్టు రాజ్యాలసంఖ్య, కొన్ని చారిత్రక హేతువులమూలాన, పెరిగిందిగాని కమ్యూనిస్టు విప్లవోద్యమపు శక్తి విరిగింది.

లేకుంటే అంత క్రూరంగా కమ్యూనిస్టు నాయకులను చంపివేసిన సుడాన్ అధిపతియైన నిమీరీకి సాయపడి, తన దేశంలో మాస్కో-అభిమానంగల పాత్రికేయుల సమాధి చేయించిన సాదత్ మహాశయునితో రష్యా స్నేహంగావుండి, సంధిపత్రాలు సంతకంచేసి, అతని అభిమానాన్ని ఆదరాన్ని పొందడానికి తాపత్రయపడడం-అపూర్వమైన బాంగ్లాదేశ్ విమోచన విప్లవాన్ని కన్నెత్తిచూడకుండా ఆ విప్లవాన్ని అతిక్రూరంగా అణచివేయడానికి సంకల్పించిన యాహ్యా చైనాకు బంధువు కావడం సంభవమా?

లోగడ, ఈ శీర్షికలో, మేము ప్రస్తావించినట్లుగా రాజ్యాలన్నీ స్వదేశీ ఐపోయినవి. తమ రాజ్యసభకు అది కలిసివచ్చేట్లుంటే ఇతర విప్లవాలకు ఇవి సహాయపడతవి పాక్షికంగా! లేకుంటేలేదు! విప్లవ నినాదాలుమాత్రం గంభీరంగా వుంటవి! ఇంపీరియలిస్టులపైన వాదా దుమ్మెత్తిపోయడం తగ్గదు!

ఐతే ట్రాట్‌స్కీ భావానికి ఎర్రటిప్రపంచంలో బలంకలిగివుంటే ఏమయ్యేది? ప్రపంచమంతా ఎర్రబారిపోయినందువల్ల, ప్రపంచానికి శ్రేయస్కరంగా వుండేదా?

తప్పక వుండేది. ఎందుకంటే, వినండి: కమ్యూనిస్టుతత్వం, కార్యక్రమం పాశ్చాత్య ప్రపంచంలో, ముఖ్యంగా స్కాండినేవియాలో సమ్మతంగా వుండేదికాదు. ఆ దేశాలలోని విప్లవకారులు వోటు శక్తిగా, వాక్-పత్రికా-సభా స్వాతంత్ర్యాల శక్తిని చక్కగా వినియోగించుకుని కమ్యూనిస్టు ఉద్యమ సారాంశాన్ని మరింత ఉత్తమమైన మానవ తత్వంతో బోధించి విప్లవాలను సాధించేవారు. రష్యాలోని ట్రాట్‌స్కీ పార్టీ, ఆయా సీమలలోని కమ్యూనిస్టుపార్టీలు ఆ ఉద్యమాలకు సాయపడి కృతకృత్యులయ్యేవారు. దాని ప్రభావం రష్యామీదకూడా పడేది. కమ్యూనిస్టులలోనూ విభిన్నమైన అభిప్రాయాలు కమ్యూనిస్టుద్యమ ప్రధానాంశాలకు భంగం

—కొరవ 10 వ పేజీలో

**లోకవృత్తం**
లోక సంచారి

**పసిరికలు-
-కామెర్లు
భయపడపనిలేదు**
డాక్టర్ సి. రామయ్యంగార్
రంగనాయకులపేట - నెల్లూరు.

**రేపల్లె డి॥ ము॥ కోర్టులో**
**O. S. No. 105 of 1971**

వై. నారాయణరావు —వాది.
ఋన్. తాతయ్య —ప్రతివాది.

పైనెంబరు దావాలో ప్రతివాదికి నోటీసు నిమిత్తము 27-12-71 తేదికి వాయిదా వేసియున్నారు. గాన సదరు వాయిదా తేదిన వుదయం 11 గంటలకు ప్రతివాది హాజరై ఆక్షేపణలు తెలుపనిచో వరోక్షమందు విచారించి తీర్పు చెప్పబడునని యిందుమూలముగా తెలియచేయటమైనది.

—బండ్రెడ్డి బ్రాహ్మణయ్య,
వాది అడ్వకేటు.

**ఒంగోలు సబ్ కోర్టులో**
**Sc. 9 of 68 E. P. 61 of 70**

నాదినేని వెంకటసుబ్బయ్య —డి. హో.
వడ్డినేని తిరుపతిస్వామి — జె. డి.

ఒంగోలు డిస్ట్రిక్టు సంతనూతలపాడు సబ్‌రిజిష్ట్రరు చేరిన చిలకపాడు గ్రామములోని జెడ్డిమెట్టుడెట్టరు నె 133 రు పట్టా సర్వే నెం. 91/2 రు య 3-20 ట్లలో య 1-60 ట్లు మెట్టభూమికిహద్దులు: [తూ] పోతినేని పున్నమ్మ వగైరాల భూమి [ద] నల్లూరి నారాయణ వగయిరాల భూమి [ప] పోలినేని కొండయ్య భూమి [ఉ] వడ్డినేని వెంకటేశ్వర్లు భూమి యీ హద్దులలోని య 1-60 ట్లు 0.64 హె. శిస్తు రూ. 14-85 లు, డి. హో. వాల్యుయేషన్ రూ. 3000, అయినా వాల్యుయేషన్ రూ 9000 లు, Upset prices fixed Rs. 4000 వేలం తేది 20-12-71, ఫరదర్ హియరింగు 27-12-71 తేది యీ భూమిని 10-1-70, 22-1-70 తేది రూ. 1700 లకు జె. డి. ఒంగోలు సహకార భూమి తనఖాబ్యాంకుకు పెట్టిన ఋణ్యాధీనపు తాకట్టుకులోబడి వేలంవావలెను.

—బత్తుల సత్యనారాయణ,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

**కడప డి॥ ము॥ కోర్టులో**
**E. P. No. 124 of 71**

**O. S. No. 343 of 68**

M/s మునగా శేషాచలమయ్యశెట్టి, వెంకటరంగయ్యశెట్టి రిజిష్టరుఫర్మ్ కడప రెప్రజెంటెడ్ పై పార్టనరు ఋం. సుబ్రమణ్యం —పిటీషనర్.

1 నీలం పిచ్చారెడ్డి వగైరా —రెస్పాండెంట్లు

పై నెంబరులోని 1-వ రెస్పాండెంటు యొక్క యీ దిగువ షెడ్యూలుదాఖలా ఆస్తిని 3-1-72 తేదిన పగలు 11 గంటలకు బహిరంగముగా కోర్టువారియెదుట యాలంవేయబడును. సవాలుదార్లు ఎవ్వరైనను సవాలుచేయవచ్చును.

— షెడ్యూలు —

కడప డిస్ట్రిక్టు, కడప సబ్ డిస్ట్రిక్టులో చేరిన చెన్నూరు గ్రామపొలంలోని నెంబరు వారి వివరం:

1. సర్కారు తరి స. నెం. 132/3 య 1-15 ట్లు తరం రూ. 10-67 లు క్రయం రూ. 2000 లు.

2. సర్కారుకిస్కి స. నెం. 13/ఎ(7) య 0-26 ట్లు తరం రూ. 1-53 లు. క్రయం రూ. 10000 లు.

—పి. సీతారామయ్య,
పిటీషనర్ల అడ్వకేటు.

# వర్జీనియా పొగాకు-
# అవసరమైతేనే మందులు వాడాలి!

నలుబది సంవత్సరములకుపైగా ఆంధ్రదేశము పొగాకుఉత్పత్తిలో పేరెన్నికగాంచినది. ఆంధ్రప్రదేశపు మొత్తము పొగాకు వుత్పత్తిలో ఎక్కువభాగము ఒంగోలు, గుంటూరుజిల్లాలలో పండించబడుచున్నది. ఈ పంట అమూల్యమైన విదేశీమారకద్రవ్యమును సంపాదించుచున్నది. గుంటూరు జిల్లాకు నాగార్జునసిరు వచ్చిన తరువాత దాదాపు 50 శాతము పొగాకు పంటతగ్గిపోయినదికనుక ఎగుమతిదారులు తమ పొగాకు కొనుగోలుకై ఒంగోలుజిల్లాపై ఆధారపడియున్నారు. కనుక ఒంగోలుజిల్లాలోని పొగాకు రైతులు పొగాకు పండించుటలో మిక్కిలి జాగ్రత్త చూపవలసియున్నది.

ఈ సంవత్సరము అనగా 1971-72వ సంవత్సరములో పొగాకు పైరునకు వర్షములునకాలములో కురిసినవి. పొగాకునాట్లు అక్టోబరు మొదటివారంనుండి ప్రారంభించినారు. ఎక్కువభాగము గోనట్లుపూర్తి అయినది. మిగిలిన విస్తీర్ణములోనవంబరు 20తేది నాటికిపొగనాట్లుపూర్తికాగలవు ఈ సంవత్సరముయిప్పటివరకు వాతావరణము పొగాకునకు చాలా అనుకూలముగావున్నది. కనుక ప్రతిసంవత్సరము వేయు విస్తీర్ణము కంటే 15 వేలఎకరములు ఒంగోలుజిల్లాలో అదనముగా వేయుచున్నారు. అందువలన ఉత్పత్తిగూడా 10 నుండి 15శాతమువరకు యెక్కువగా వచ్చును. అక్టోబరు మొదటి వారములో వేసినపైరు నాటినవాటికి దాదాపు ఒక అడుగుయెత్తువరకు పెరిగినది. 6నుండి 9 ఆకులవరకువేసినది. గొర్రుతో సేద్యము చేయుచున్నారు.

### రకములు

మొత్తము విస్తీర్ణములో 80 శాతము శేలికరకములైన వైటుగోల్డు, ఋన్‌పిబుల్‌క్ర మించియున్నవి. ఇవి ఏలాంటి నేలలోనైన పండించగుండిచ్చును. కాని తూకముచాలా తక్కువగా నుండుటవలన రైతునకు ఆదాయంతగ్గును. మిగిలిన 20శాతములో 'కనకప్రభ' (H-R62-7) 10శాతము, వర్జీనియా గోల్డు, డెల్‌క్రెస్టుకలసి 10శాతముల క్రమించియున్నది. 'కనకప్రభ' రాజమండ్రి పొగాకు పరిశోధనా సంస్థయందు కనుగొనబడి రైతునకు గతమూడుసంవత్సరములనుండి పంపకం చేయబడుచున్నది. ఈ రకం యెక్కువ దిగుబడి యిచ్చుటయేగాక నాణ్యమైనరకములను హెచ్చుగా యిచ్చుచున్నది. కనుక రైతులు కనకప్రభరకమును పండించుటకుఆసక్తి చూపుచున్నారు. వచ్చేరెండులేక మూడు సంవత్సరములలో కనకప్రభ హెచ్చు విస్తీర్ణము ఆక్రమించగలదు.

> **ఏర్‌కన్డిషన్డ్ షెడ్లలో పూలచెట్ల పెంపకం!**
>
> పూలంటే అమెరికావారికి ఎక్కువ మక్కువ వున్నట్లుంది. ఒహార్లో ఎక్కడచూచినా పూలే కనుపిస్తాయి. ఇక్కడ పూలమొక్కలను, కూరగాయలచెట్లను ఏర్‌కన్డిషన్డ్ షెడ్లలో పెంచుతున్నారు. ఆయారకాలనుబట్టి వేడి,శీతల వాతావరణాలను కల్పించి పండిస్తున్నారు. ఒక్కోషెడ్డు అర ఎకరం వుంటుంది.
>
> (నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి జాబునుండి)

### క్రిమిసంహారములు-
### విదేశీయుల ఆక్షేపణలు

ప్రస్తుతంవాతావరణంసరిగాయున్నది. పొగాకుపైరు బాగుగానే యున్నది. కాని క్రొత్తగా కొనుగోలుచేయు విదేశీయులు పొగాకు కొనుగోలుపై ఆంక్షలు విధించియున్నారు. విరివిగా వుపయోగింపబడుచున్న క్రిమినాశక మందులను గురించి ఆదుర్దాపడుచున్నారు. కొన్ని క్రిమిసంహారకమందులు ఆకులపైఎలాగే చాలాకాలము నిలిచిపోవుననియు, అందువలనఆట్టిపొగాకు అనారోగ్యము కలిగించుననియు, కనుక అలాంటి పొగాకును యితరదేశములు కొనుటకు అభ్యంతరము తెలుపుచున్నారు. కనుక మనరైతాంగము అవసరమైనప్పుడే మందులను క్రింద సూచించిన విధముగా వాడవలయును.

### తెగుళ్ళు : నివారణ

ఈ సంవత్సరము ఎక్కువగా లద్దె పురుగు, మకిల ప్రస్తుతము మన జిల్లాలో కనుపించుచున్నది. పేనుబంక కూడా ముమ్ముందు రావచ్చును. కనుక ఈ క్రింద నుదహరించిన విధముగా క్రిమి సంహారక ద్రవ్యములను వుపయోగించి రైతులు తమ పొగాకు పైరును కాపాడుకొనవచ్చును.

మకిల (ground beetle): మొక్కలు నాటిన కొలది దినములకే నల్లని పెంకె పురుగులు మొక్కలను మొదలు దగ్గర కొట్టి వేయును. దీని మూలముగా ఎక్కువ మొక్కలు చనిపోయి (gaps) ఖాళీలు ఏర్పడును.

**ఒంగోలు
వ్యవసాయశాఖ
సలహాలు**

అరికట్టు విధానము:- ఎండోసల్ఫాన్ (థయోడాన్) 35 శాతము మందు $1\frac{1}{2}$ లీటరు 1125 లీటర్ల నీళ్ళలో కలిపి ఒక హెక్టారుకువాడవలెను. మొక్కలను నాటునప్పుడు పైనీటిలో ముంచి నాటవలెను. లేనియెడల 1 బొన్సు మందును 6 గ్యాలనులు అనగా $1\frac{1}{2}$ కిరసనాయిలు డబ్బాలు నీళ్ళతో కలిపి పైరు నాటిన తరవాతకంపుతో చల్లవలెను. ఎకరమునకు $\frac{1}{2}$ లీటరు థయోడాన్‌మందు పట్టును. $\frac{1}{2}$ లీటరు ఖరీదు 15 రూపాయలు.

"కానుగపిండి" అంద బాటులో వున్న యెడల 5 గ్రాముల కానుగపిండిని గుప్పెడు ఇసుకలో కలిపి పొగమొక్క యొక్క మొదలు దగ్గర వేయవచ్చును. ఒక హెక్టారునకు 75 కేజీలు కానుగపిండి అవసరము. పైకానుగపిండి (1) ఉపయోగించుట సులభము. (2) మొక్కపై ఎలాంటి మిగులు వుండదు.

2. లద్దెపురుగు:- ఇవి పచ్చగాను లేక నల్లగాను లేక ఇటుకరంగుగాను వుండును. ఇవి పగటిపూట నేలలో వుండి రాత్రిపూట ఆకులను తినును. పైరునకు ఇవి విపరీత నష్టమును కలిగించును.

అరికట్టు విధానము:- (1) ఎండోసల్ఫాన్ 35% (థయోడాన్) మందు 30 M. L ను 22 లీటర్ల నీళ్ళతో కలిపి చల్లవలెను. ఎకరమునకు 400 M.L థయోడాన్ అవసరము.

(2) సెవిన్ 50 W. P 50 గ్రాముల మందును 22 లీటర్ల నీళ్ళతో కలిపి చల్లవలెను. ఎకరమునకు 500 గ్రాములు కావలయును. 500 గ్రాముల మందు ఖరీదు 9 రూపాయలు.

పై రెంటిలో ఏదో ఒక దానిని ప్రతి పది రోజులకు పురుగులున్నచో చల్లవలయును.

(3) పేనుబంక (Apids) :- ఇవి చిన్న చిన్న దోమలవలె వుండును. ఇవి ఆకుల అడుగుభాగమున గుంపులు, గుంపులుగా వుండును. ఇవి మూడు విధములుగా పొగాకు పైరుకు నష్టము కలిగించును. (1) శీతాపంము తెగులు అను వైరస్ తెగులును ఒక మొక్కనుండి మరియొక మొక్కకు వ్యాపింపచేయును. (2) ఆకు నందలి రసమును పీల్చి మొక్కను పెరగకుండా చేయును. (3) ఈ పురుగులు తియ్యని ద్రవమును స్రవించును. దానిపై నల్లని బూజు వృద్ధిచెంది ఆకులను తీర్చుటకు పనికిరాకుండా చేయును.

అరికట్టు విధానము:- (1) మెటాసిస్టాక్సు మందును 1 బొన్సు 6 గ్యాలనుల నీళ్ళలో కలిపి చల్లవలెను. ఎకరమునకు 200 M. L మందు అవసరము. 100 M. L మందు ఖరీదు 5 రూపాయలు. (2) రోగారు-40 30 E. c మందును 1 బొన్సు 6 గ్యాలనుల నీళ్ళలో కలిపి చల్లవలెను. 250 M. L రోగార బాటిలు ఒక ఎకరమునకు సరిపోవును. దానిఖరీదు రూ 10-50

మొదట పేనుబంక కనబడిన వెంటనే పై మందులలో ఏదో ఒక దానిని చల్లవలెను. తరవాత ప్రతి 10 లేక 15 రోజులకు చల్లవలెను.

ఆఖరి మందు చల్లుటకును ఆకు విరుపునకు మధ్య ఒక వారము దినములు వ్యవధి వుండవలెను. లేనియెడల మందు ఆకులపై మిగిలిపోవు ప్రమాదము కలదు.

# వరికాండమును తొలిచే పురుగును
# నాశనంచేసే డిడి-136 కీటకాలు

మనదేశములో వరికాండమునుతొలిచే పురుగులు ఐదురకములు వున్నట్లు శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. ఇవి వరిమొక్కలు లేతగావున్న సమయములోను, ఆతర్వాత పూతమీదవుండే సమయంలోను దాడిచేసి పంటకు విపరీతమైన నష్టమును కల్గించుతాయి. మొక్క లేతగా వుండే సమయములో దాడిచేసినప్పుడు కాండమును తొలిచే పురుగులు మొవ్వు చివరిభాగమున తొలిచి, అటు పైన ఆకులు బయలుదేరకుండా మొక్కలను చంపివేస్తాయి.

చేను పూతకొంచ వున్నప్పుడు దాడిచేసిన పురుగులు కంకుల పైభాగములోనికి పోషక పదార్థము వెళ్ళకుండా మొక్కను పాడుచేస్తాయి. దీనివలన గింజలు పాలు పోసుకోకుండా తెల్లకంకి తెగులుకు లోనౌతాయి. ఈ కాండము తొలచు పురుగులు ఖరీఫ్ పంట కాలములోను, రబీపంట కాలములోను వరిచేనుపై దాడిచేసినా, వాటివలన రబీ పంటకాలములోనే ఎక్కువ నష్టము కలుగుతూన్నట్లు కనుగొనబడింది.

### అరికట్టే విధానము

వరిచేనుకు పెట్టిన నీటిలో పలుకులుగా వుండే క్రిమినాశక ఔషధములను కలిపి వీటిని అరికట్టవచ్చును. చేను వూడ్చిన తరువాత 20 నుండి 25 రోజులకొక పర్యాయము ఈ మందులనువాడి ఎక్కువపంటనిచ్చే వరిరకములను కాండమును తొలిచే పురుగులబారినుండి రక్షించవచ్చును. చేనులోని నీటిలో ఈ మందులను కలిపిన తరువాత ఒకవారముపాటు ఆ నీటిని నిలకట్టాలి. పలుకులవలె వుండే లిండేన్, డయాజినాన్, సిటోలేన్, ఎన్ డి 6626 (హెక్టారుకు ఒక్కొక్క పర్యాయము 1. 5 కి. గ్రా॥ యాక్టివ్ ఇన్‌గ్రిడియంట్), కార్బోఫ్యూరాన్ (ఫ్యూరాడాన్) [హెక్టారుకు ఒక కిలోగ్రాము వంతున] ఉపయోగించాలి. ఎండ్రిన్‌ని హెక్టారుకు 0.625 కి. గ్రా॥ వంతున ఉపయోగించాలి. ఎండ్రిన్, పెరాథియాన్, యాంటిథియాన్, అల్డ్రిన్, లిడ్లేన్ మొదలైనవాటినిహైవాల్యూమ స్ప్రేయరుతో మొక్కలపై చల్లవచ్చును. కాని, కాండమును తొలిచే పురుగులు ఎక్కువగా దాడిచేసిన సమయములోనే ఈ విధముగా చల్లుటవలన మంచిఫలితము వుంటుంది. వరిమొక్కలు లేతగావుండే సమయములో పైన పేర్కొనిన పలుకులవలెవుండే మందును ఉపయోగించి పంట ఎదిగిన తరువాత స్ప్రేపద్ధతిని అవలంబించుటవలన మంచి ఫలితములు కలిగినట్లు తేలింది.

> **సేద్యగాని జీతం
> 34 వేల రూపాయలు!**
>
> అమెరికాలో సేద్యగానిజీతం సంవత్సరానికి 4500 డాలర్లు. అంటే అధికార మారకం రేటు ప్రకారం 34 వేల రూపాయలు. బ్లాక్ మార్కెట్ రేటయితే రూ.45000లని చెప్పవలసి వుంటుంది. అంటే నెలకు 3 వేలకు పైగానన్నమాట. మనదేశంలో కలెక్టర్లకు కూడాలేదు ఈ జీతం! 500 ఎకరాలుండే రైతు-తాను, తన కుమారుడూ, ఒక్క సేద్యగాడితో - చేసుకుంటున్నాడు. ఇక్కడ సేద్యగాళ్ళకుకూడా కార్లున్నాయి!
>
> (నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి జాబునుండి)

ఒక పంట కోసిన తరువాత ఆ వరి మోళ్ళలోవుండే కాండమును తొలిచే చిన్న పురుగులు అదే నేలలో వేసిన రెండవ వరి పంటకు వ్యాపించి, ఆ పంటకు నష్టము కలుగజేస్తాయి. అందుచేత మొదటి పంట కోసిన తరువాత ఆ మోళ్ళను తగులబెట్టుట లేక నేలలోపల దున్నుట వలన వీటిని చాలా భాగము అరికట్టవచ్చును. వరి కాండమును తొలిచే పురుగులకు తట్టుకొనగలిగే కొత్త వరి రకములను పండించుట ద్వారాకూడా వీటి వ్యాప్తిని అరికట్టవచ్చును.

రత్న, విజయ, ఐ. ఆర్- 20 పొట్టి వరి రకములు కాండమును తొలిచే పురుగుల దాడికి బాగా తట్టుకొనగలవు. కాండమును తొలిచే పురుగులు ఎక్కువగా దాడిచేసే

—తరువాయి 10 వ పేజీలో

# ఆత్మకూరు ప్రభుత్వాస్పత్రిలో మందుల్లేవు, తిండిలేదు!

మన హాస్పిటల్స్థితి పోనుపోను అధ్వాన్నంగావుంది. డాక్టర్లులేని ఆస్పత్రులు కొన్ని అయితే, డాక్టర్లువుండీ రోగులకు వుపకరించని ఆస్పత్రులూ కొన్ని. వ స్క్ల లం గా మందుల సరఫరా వుండి అమ్ముకొనినిసే ఆస్పత్రులు కొన్నిఅయితే, అసలు మందులు లేని ఆస్పత్రులూ మరికొన్నిగా వుంటున్నవి. ప్రభుత్వఆస్పత్రులుగూడా ఈవిధంగావుండడం శోచనీయం. డాక్టరు, కాంపౌండరు తీరంలో పాతికవంతుకూడా వుండదు మందుల కేబాయింపు. అటువంటి ఆస్పత్రులు పేదవాళ్లకు ఎట్లా వుపయోగపడుతాయి? పేదవాళ్లకు వుపయోగపడలేని ప్రభుత్వ ఆస్పత్రులెందుకు?

ఆత్మకూరు పంచాయతి ఉపాధ్యక్షుడు శ్రీ చేబర్ల చెంచురెడ్డి ఆ ఆస్పత్రిగురించి వ్యాస్తున్నాడు, చదవండి:

"ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రికి ప్రతి నిత్యం 400 నుండి 600 మంది వరకు బాటసారులు వస్తుంటారు. వెనుకబడిన ప్రాంతం కాబట్టి, రోగులు ఎక్కువగా

## పల్లెల వార్తావళి

ప్రభుత్వ ఆస్పత్రిమీదనే ఆధారపడుతారు. రెండు నెలలుగా ఆత్మకూరు ఆస్పత్రిలో మందులేలేవు. డాక్టరు వివిచేస్తారు - పీడ వార్తకకూడా మందులు తెచ్చుకోమని చిట్టు వ్యాసిస్తున్నాడు. ఇన్‌పేషెంట్లకు ఆహారం లేదు. ఇతర గ్రామాలనుండి వచ్చిచేరే పీడ బిక్కి రోగులుకూడా తమ ఆహారం తామె తెచ్చుకోవలసిందే.

"కలరావంటి అంటువ్యాధులకు కూడా ప్రత్యేక వార్డులులేవు; అందరు రోగులు వుండేచోటనే వారిని వుంచవలసిన పరిస్థితి. మా ఆస్పత్రి ప్రెసిడెంటువారి హయాంలో ఎట్లా వుణ్ణిందో; ఇవ్వాడూ ఎదుగుబొదుగు లేకుండా అట్లనేవుంది ప్రభుత్వం- తాలూకా కేంద్రంలో వుంటూ, నిత్యం వందలాది పేదరోగులకు ఆధారమైన ఇటువంటి ఆస్పత్రి విషయంలో అనాదరంగా వ్యవహరించడం విచారకరం"

తాలూకా కేంద్రంలో వుండే ఆస్పత్రి ఇంత నిరుపయోగంగా, దరిద్రంగా వుండడం ఘోరంగదా! రోగుబు మందులివ్వలేం, టి.డిపెట్టనీ ఈ ఆస్పత్రిలో ఇద్దరు డాక్టర్లున్నారట. ఈపరిస్థితికి వారే నొచ్చుకుంటున్నారట. ఇది ఒక్క ఆత్మకూరు హాస్పిటల్ స్థితేకాదు; ప్రతి ఆస్పత్రీ ఈ విధంగానే దుస్థితిలో వుంటుంది; సందేహంలేదు! వున్న ఆస్పత్రులను పాడుపెట్టి, కొత్తఆస్పత్రులను పెట్టడం ఎందుకు? పట్టణ వాసులకు ఆస్పత్రో, వ్యయపేటు డాక్టరో విధో ఒక సౌకర్యం వుంటుంది. పల్లెవాసులకు ప్రభుత్వ ఆస్పత్రులే దిక్కు. ముఖ్యంగా పేదవారికి, వ్యవసాయ కూలీలకు ఇవే ఆధారం. ప్రజలకు నిజమైన వైద్యసౌకర్యం కల్గించడమంటే, పల్లెలలోని ఆస్పత్రులను అన్నిసౌకర్యాలతో నిర్వహించడమే. ప్రభుత్వం పల్లెల ఆస్పత్రుల పట్ల ప్రత్యేక శ్రద్ధవహించాలని, తగినన్ని మందులు తదితరవస్తువులు సరఫరా చేయాలని కోరుతున్నాము. అదేమి

—కొరవ 11 వ పేజీలో

## వింజమూరు టీచర్లకు విముక్తిలేదు!

జి. వ. చే సరండర్ చేయబడి, సమితులచే నిరాకరింపబడిన 36 మంది టీచర్లకు ఎట్టకేలకు వుద్యోగాలివ్వబడినట్లు గతవారం ప్రకటించాము. అది పూర్తిగా యథార్థంకాదని తర్వాత విచారించగా తెలిసింది. కోటసమితికి పంపబడిన 15 మందికిమాత్రం అక్కడ నాన్‌పానల్ అభ్యర్థులు లేనికారణంగా, గూడూరు వెంకటగిరి సమితులకు వునర్ కేటాయింపబడినారట. వాళ్లు అక్కడ చేర్చుకోబడినారనే చెప్తున్నారు. కాని వింజమూరు సమితికి కేటాయింపబడిన 7 మందిమాత్రం ఇంకా విధుల్లోనే వున్నారు; వాళ్ళకు ఇంకా విముక్తి కలుగలేదు.

వింజమూరు సమితిలో 7 మంది నాన్‌పానల్ టీచర్లు పనిచేస్తున్నారట. వాళ్ళను రిసేసి, వీళ్ళను చేర్చుకోమని జి. వ. ఆదేశమట. ఒకసారి జి. వ. కు 'డ్యూటు' చేయబడినప్పుడు వాళ్ళు జి. వ. సిబ్బందే అవుతారు కాబట్టి; ఆ 7 మందిని తాను తీసుకోనంటాడట సమితి ప్రెసిడెంటు. ఆ విధంగా జి. వ. కు వ్రాయను కూడా వ్రాశాడట. వీరిరువురి వివాదంలో ఈ వీడుమంది వుపాధ్యాయులు నలిగిపోతున్నారు. ఈ నెలరోజులకు వీరికి ఎవరు జీతం ఇస్తారో తెలియదు.

—కొరవ 11 వ పేజీలో

# మాటకచేరి

** గోపి **

★ జన్నవాడ త్రవ్వకాల్లో బయటపడిన పెయ్యోళ్ల నాటి సంగతులు ★★ ఆం. ప్ర. సాహిత్య అకాడమి వారి తెలుగు సామెతల మూడవ ఎడిషను

జన్నవాడ త్రవ్వకాల్లో బయల్పడిన 'భూగృహం' గూర్చి రెండువారాల క్రితం 'బుజ్జిరైతు' చాల సంక్షిప్త వ్రకథనం అందించింది. అది తొలచబడిన పద్ధతిని బట్టి, అందులో దొరికి వస్తువులనుబట్టి అదొక సన్యాసి సమాధి అయివుండవచ్చు నని భావించాము. ఆర్కియాలజికల్ శాఖవారు దాన్నుగూర్చి శ్రద్ధతీసుకొని, సమగ్రంగా పరిశోధన చేస్తారని, కొత్తవిషయాలు దానివల్ల వెలుగులోకి తెస్తారని ఆశించాము. కాని ఆ మహానుభావుల్లో కదలికే రాలేదు.

ఇప్పుడాంటే, 25 లేదా యింకా భూగృహం కనిపించింది. ఇది మొదటి దానికి దగ్గర్లోనేవుంది; అంతకన్నా పెద్దగా మైంది. జన్నవాడ యువజన మండలి సభ్యులు శ్రమదానం రోడ్డు నిర్మాణానికి రాళ్ళుతీస్తుంటే యిది బయటపడింది. పగిలిన రుండముక్కల, ద్విశూలం, యినుప పళ్ళదిలె, ముక్కోణాకారపు మట్టిదిమ్మె, చిన్న యినుప ముక్కాలిపీట, సానరాయి అందులో దొరికాయి. అవన్నీ భద్రంగా మన పురాసంబంధ శాఖవారికి అప్పగించబడ్డాయి. వారు వాటిని పరిశోధకులకు పంపే ప్రయత్నాలేమి యింతవరకూ చేసినట్లు లేదు.

ఇంతలో, అదృష్టవశాత్తూ మొన్నసోమవారం ఒక ప్రముఖ చారిత్రక పరిశోధకుడు నెల్లూరు వచ్చాడు- సొంతపనిమీద. ఆయనకు యీ జన్నవాడ కథాకమీషను మమ్మస్తం యిరిగింది, హైదరాబాదు ప్రయాణం వాయిదావేయించి, జన్నవాడకు తీసుకపోయాము. మేమక్కడికి చేరేటప్పటికి పొద్దుగూకింది. టార్చి సాయంతో ఆయన ఆ భూగృహాలను, పరిసరప్రాంతాలను క్షితంగా పరిశీలించారు.



జన్నవాడ భూగృహం

జన్నవాడలో బయల్పడిన రెండవ భూగృహ దృశ్యం ఇది. ఆ రాతియింటి గోడి మగిసిరి దింపి, ప్రైరుండి తీసిన చిత్రం. ఆతని తలపై-భూమి ప్రైమట్టానికి మధ్య 54 అంగుళాల నిడివిగుంది.

ఆయన చెప్పిన సంగతులు అపక్తికరంగా వున్నాయి. అవి సన్యాసుల సమాధులు గిమాధులు అయివుండడానికి పిల్లే దన్నారు. అసలు సన్యాసులకు చాటీ సంబంధమే లేదన్నారు. దాదాపు వెయ్యేళ్ల క్రితం ఆ ప్రాంతంలో పెద్ద పట్టణం వుండి వుండాలని, ఆ పట్టణవాసులు సంపన్నుల, పెద్దరైతులు అయివుండాలని తేల్చారు. పెద్ద రైతులు తమయింటి అవరణాలో నిర్మించుకొన్న 'కావుపాతర'లే ఆరెండు భూగృహాలని, యింకా త్రవ్వితేస్తే అట్లాంటివి మరికొన్ని బయటపడవచ్చునని అన్నారు. ఈ

—కొరవ 11 వ పేజీలో

# అరాజకానికి దారితీసిన కాలేజి ఎన్నికలు-

# రైళ్లమీద రాళ్లవర్షం; విద్యార్థుల అరెస్టు

## ఆంధ్రకేసరి కోడలుకు కాంగ్రెస్ టిక్కెటు?

ఒంగోలు కాలేజి విద్యార్థి యూనియన్ ఎన్నికలు పెద్ద అలజడికి దారితీశాయి. ప్రశాంతంగా, స్పోర్టివ్ స్పిరిట్‌తో జరిగిపోవల్సిన ఎన్నికలు రచ్చలు గలభాలతో, రాళ్ళవర్షంతోరెండురోజుల పోరాజీవితాన్ని స్తంభింపజేసాయి.

29 తేది సాయంకాలం కాలేజి ఆవరణంలో ప్రిన్సిపాల్ శ్రీ వి. రామచంద్రరావు విద్యార్థుల సమావేశం ఏర్పాటుచేసి, ఎన్నికలు ప్రశాంతంగా ఎటువుకొమ్మని వుపదేశించారు. కాని విద్యార్థులు ఆవుపదేశాన్ని యీ చెవితోవిని, ఆ చెవిలోనుండి వదిలివేశారు. ఆసభలో స్టూడెంటు పెడరేషన్ విద్యార్థి మాట్లాడబోగా, కొందరు విద్యార్థులు అడ్డుపడ్డారు; దిలిక దిలిక గాలివానైంది. రెండు వర్గాల మధ్య కొట్లాట ప్రారంభమైంది. పరిస్థితి అదుపు దప్పడం చూచి, ప్రిన్సిపాల్ పోలిస్‌స్టేషనుకు పెలిఫోను చేశారు. యస్. ఐ. శ్రీ డి. నరసింహారావు హుటాహుటిగా కాలేజి ఆవరణానికి వచ్చారు. అప్పటికే విద్యార్థుల వుద్రేకాలు మితిమీరిపోయాయి. కాలేజి కమిటీ కార్యదర్శి డాక్టరు జి. రామవాదార్య కారు అద్దం పగులగొట్టారు; ప్రిన్సిపాల్ గదిలోకి వెళ్లడానికికూడా ప్రయత్నించారు. యస్. ఐ. ధైర్యం కలిగించుకొని, విద్యార్థులను మందలించబోగా కొందరు విద్యార్థులు అయన్ను నెట్టివేశారు; కొందరు బూతులు తిట్టారు; పోలిసు అనవసరంగా బెదిరించడం చేసికొంటున్నదని అక్షేపించారు. ఈ యుద్ధకాండను ప్రిన్సిపాల్, కమిటీ కార్యదర్శి, అధ్యాపకబృందం ప్రత్యక్షంగా తిలకిస్తూ, ఏమిచేయలేని అసహాయ స్థితిలో ప్రేక్షకులుగా వుండిపోయారు.

సాయంకాలం జరిగిన యీ సంఘటన అంతటితో సమసిపోలేదు. రాత్రి వెంకటేశ్వర సినిమాహాలువద్ద మళ్ళీ విద్యార్థుల మధ్య గలభా రేగింది. పోలిసురావడంతో నద్దు మణిగి పోయింది.

తిరిగి విద్యార్థులు రైల్వేస్టేషను మీద పడ్డారు. యూనియన్ ఎన్నికల గొడవలకు, రైళ్ళ రాకపోకలకు సంబంధమేమిటోగాని ఎక్స్‌ప్రెస్ వెనుక కంపార్టుమెంట్లు రెండుమీద రాళ్ళ వర్షం కురిపించారు. అద్దాలు ముక్కలై పోయాయి. మద్రాసు నుండి వచ్చిన లింక్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా ఆపారు. దాదాపు 300మంది విద్యార్థులు యీ బృహత్కార్యంలోపాల్గొన్నారు. అనవసరమైన టెన్షన్ విర్యదిపోయింది, రిజర్వ్ పోలిసు వచ్చి 150 మంది విద్యార్థులను కస్టడీలోకి తీసికొన్న తర్వాత వాతావరణం కాస్త చల్లబడింది.

## ఒంగోలు వార్తలు

29 తేది సంఘటనకింద కొందరు విద్యార్థులపై 2 టౌన్ పోలిస్ కేసు నమోదు చేసింది.

కాలేజి యూనియన్ ఎన్నికలు దాదాపు అన్ని కాలేజిల్లోనూ యిట్లానేఅనారోగ్యకరము, అవాంఛనీయము అయిన పరిస్థితులనే సృష్టిస్తున్నాయి. మునుపటి రోజుల్లోనూ విద్యార్థుల్లో పార్టీలు, అపార్టీ అభ్యర్థులుగా యెన్నికల్లో పోటీచేయడమూ వుండేదిగాని యిట్లా రచ్చపట్టి, కొట్లాటలకుదిగి, భయకంపిత పరిస్థితులను యేర్పరచడం వుండేదికాదు. అయితే యిందుకు విద్యార్థులను తప్పపట్టడంకూడా సముచితంకాదు. వాళ్ళను అదోవకు తీసుకవస్తున్నది మననాయకులు, విద్యావిధానం, సమాజ పరిస్థితులు!

రెండురోజులు ఒంగోలు యుద్ధ వాతావరణాన్నిచవిచూచింది. బాలమేలు-ప్రాణనష్టందాకాపోలేదు.ప్రిన్సిపాలు కాస్తమెలకువగా, కాకచక్యంతో వ్యవహరించివుంటే పరిస్థితిఇంతగా అదుపుతప్పి వుండేదికాదు.

### ప్రకాశంగారి కోడలికి అభ్యర్థిత్వం?

దూరానవున్న శాసనసభయెన్నికలు రకరకాల పూహాగానాలకు అవకాశం కలిగిస్తున్నాయి. ఈసారి ఎన్నికల్లో ఒంగోలు

—కొరవ 8 వ పేజీలో

# మహూరి వరి-

# గండవరంలో గొప్పగావుంది

కొత్తగా ఏ వరిరకంవచ్చినా వేలం వెర్రిగానే వుంటుందనుకోండి; మహూరి విషయంలో అవిధంగా భావించే వీల్లేదు. వీమంటే, దాన్ని కొత్తగా సాగుచేయడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లోని అనేకోట్ల కాలకాలంనుండి సాగుచేస్తున్నారు; మంది ఫలితం ఇచ్చేదిగా రుజువైంది; పాపులర్ అయింది. నాణ్యమైనరకం, మార్కెట్ వుండేకూడా. నెల్లూరుజిల్లారుమాత్రం ఈ సంవత్సరమే దిగుమతైంది. పేనవాళ్ళ అనుభవాలు ఆశావహంగా వున్నాయి. మొక్కడుగున, అక్టోబరులో నాటినా బాగుంది.

ఇందుకూరుపేట సమితిలో మహూరి సాగుచేయబడివుందని, రైతులు పోయి నూడవచ్చునని వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ మధుసూదనరావు ప్రకటన గతవారం 'బుజ్జిరైతు'లో చదివిన తర్వాత, కోవూరు సమితినుండి ఒకటి రెండుజీపులు వచ్చాయి. అందులో ఒకటి కోవూరు వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ జి. సుబ్రహ్మణ్యం వాగుసింది. అందులోని విశేషాలు-

కోవూరు సమితిలో ఈ సంవత్సరం మొట్టమొదటిసారిగా నూరు ఎకరాలలో మహూరి ప్రవేశపెట్టబడి, రైతుల దృష్టిని అత్యంతంగా ఆకర్షిస్తున్నది. ఒక్క గండవరం గ్రామంలోనే ఎల్లారు ముద్దు కృష్ణారెడ్డి-అబ్బాయిరెడ్డిసోదరులు ఒకే ప్లాటుగా 39 ఎకరాలలో మహూరి వేశారు. అంతేకాదు ఖరులో నారుపోసి సెప్టెంబరు మొదటివారంలో నాటారు. ప్రస్తుతం చెప్పుకోదగిన వుంది. ఆగ్రామంలోని రైతులనేకాక, ఇతర గ్రామాల రైతులనుకూడా ఆకర్షిస్తున్నది. గంటకాగపెరిగింది; ఎకరారు రెండున్నర వుట్లు కావచ్చునని అంచనా వేయబడుతున్నది. దీనికి మొత్తం 60 పొన్న నత్రజని, 30 పొన్న భాస్వరము, 15 పొన్న పొటాష్ యిచ్చే రసాయనిక ఎరువులు వాడబడినవి.

మహూరిలోని సుగుణము తెగుళ్ళను తట్టుకోగలగడమే. దీనితోపాటే దీని పంట బల్క్ హెచ్-9 కు వ్యతిరేకంగా, మోము పిప్పి ఎక్కువగా ఆశించాయి. మహూరి మాత్రం ఏ తెగుళ్ళూ గురికాలేదు.

—కొరవ 11 వ పేజీలో

## యలమంచిలి ప్రిన్సిపలు డి. ము. కోర్టులో

Sc. 89/69 E. P. 526/71

పిన్నమరాజు వెంకటసింహాచలం—వాది.
బల్లి సోములు —ప్రతివాది

వేలం పత్రికేషను

పైనెంబరు అమలుబాకీకిగాను ప్రతివాది తాలూకు యీక్రింది యిల్లు నివేశనము పైకోర్టువారిచే 17-1-72 తేది ఉదయం 11 గంటలు లగాయితు వేలం వేయింపబడును కాన కావలసినవారు వచ్చి పాడుకొనవలెను.

: షెడ్యూలు :

విశాఖపట్నం డి॥ యలమంచిలి తా॥ కలవలపల్లి పంచాయితీకి చేరిన కలవలపల్లి శి॥ చినకలవలపల్లి గ్రామంలోయున్న నెం. 280 రు యిసెసుమెంటుకలిగిన రు. 18 86 పంచాయితీపన్ను [తూ-ప] 20 గజములు (18.29 మీ.) [ఉ-ద] 18 గజములు (16.46 మీ.) కొలతలుగల పెంకుటిల్లు అందలి జాగాకు హద్దులు:

[తూ] యన్నంరెడ్డి నారాయణ వగైరాల యిల్లు; [ద] యన్నంరెడ్డి అప్పలనాయుడు వగైరా యిల్లు; [ప] బల్లి మునిలియిల్లు; [ఉ] యన్నంరెడ్డి నారాయణ యిల్లు.

కోర్టువారు నిర్ణయించిన కిమ్మతు రు 1000 లు.

—కొల్లూరు విశ్వనాధము
వాది అడ్వకేటు.

## కనిగిరి డి॥ ము॥ కోర్టులో

Sc. 7 of 70

తంగుటూరి లక్ష్మీనరసింహ్మాం —వాది.
డి. హో.

1. గెరా సామియేలు వగైరా—ప్రతివాద్దు
జె. డెటర్లు.

ఈక్రింద కనపరచిన షెడ్యూలునాఖలా ప్రతివాద్దుతాలూకు స్థిరాస్తిని 17-1-72 తేది యీలము కోర్టువారియెదుట.

షెడ్యూలు: ఒంగోలు డి॥ యిలాకా కనిగిరి తాలూకా కనిగిరి మేజరు పంచాయతీ యేరియాలోని నె 8 రు వార్డులోని ప్రతివాదులు తాలూకు మిద్దె, మిద్దెముందు వుండు కల్లికోటపెంకు వసారా, మిద్దె వసారాముందు కాళీస్థలములో తూర్పు తట్టు కట్టిన కల్లికోటపెంకుయిల్లు నిట్రాడి తాటాకుల యిల్లున్నూ, పడమరప్రక్క వుండే కల్లికోట పెంకుటిల్లు, రెండు దూలాల పూరి కొష్టాంకన్నూ హద్దులు:

[తూ] వీధి [ద] ప్రతివాదితాలూకు మిద్దె గోడ [ప] గొంది బజారు [ఉ] గేరా ఆంధ్రాసు తాలూకు యిండ్లు వాటికి సంబంధించిన కాళీస్థలము: ఈ హద్దులలోని తూర్పు పడమర పొడుగు 8 గజములు లేక 2-230 మీ. వుత్తర దక్షిణం 19 గజములు లేక 5-760 మీ. చదరం 152 గజములు లేక 42-362 మీ. యీ స్థలములో కట్టబడియుండే మూడుఅంకణముల మిద్దెయున్నూ, మిద్దెముందు వుత్తర పు దిశన అనుకొనివుండే కల్లికోటపెంకు వసారాయున్నూ ఈ మిద్దెకువేసిన వసారా ముందున్న తూర్పుగోడకు అనుకొని వేసియుండె కల్లికోటపెంకతో వేసిన పంచ యిల్లున్ను, దానికి దక్షిణంగావుండే నిట్రాడి పూరికసాలయున్ను, మిద్దెకు ముందున్ను, పడమట గోడకు అనుకొని వేసియుండే రెండు దూలాల పూరికొష్టాంన్ను పూరికొష్టాంకు అనుకొనియుండే కల్లికోట పెంకుపంచయిల్లున్ను, మిద్దెయొక్కయు, వసారాయొక్కయు, కల్లికోటపెంకు ఇండ్లయొక్కయు, పూరియిండ్లయొక్కయు, పైకప్పునామానులు దూలములు, కూచములు ఈ ఇండ్లకు అమర్చిన తలుపులు, ద్వారబంధ్రములున్నూ, కిటికీలు, అరమరలున్ను ఈ యిండ్లముందు కాళీస్థలములోవుండే చేదుడుబావిన్ని ఇండ్ల అడుగుస్థలమున్నూ.

డి. హో. వాల్యుయేషను రూ. 500 లు, అమీనా వాల్యుయేషను రూ. 2000.

—వి. వి. యల్. నారాయణరావు,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

# నెల్లూరు ముచ్చట్లు

**విమర్శకుడు**

## సెలక్షన్లు హైదరాబాదులోనేనా?

రాష్ట్ర రాజకీయాలకు ఢిల్లీ కేంద్రమైనట్లు, జిల్లా రాజకీయాలకు హైదరాబాదు సెంటరైంది. రేపు ఎన్నికలకు అభ్యర్థుల సెలక్షను, గిలక్షను అంతా హైదరాబాదులోనే జరిగిపోతుందట. అభ్యర్థులందరూ ఒకేసారి హెల్సికొడుకులై నెల్లూరుకు దిగుతారు కాబోలు! ప్రజలపేరు వాడుకోవడం తప్ప, రాజకీయాలకు ప్రజలు ఎంత దూరంగా వుంచబడుతున్నారో చూడండి!

ముఖ్యమంత్రిగారు ప్రతి జిల్లాకు ఒక్కో పరిశీలకుణ్ణి వేశారట- ప్రస్తుత ఎం. ఎల్. ఎ. లు, ఎం. ఎల్. సి. లు, జి.ప. ఛైర్మన్లు, సమితిరాజులను విచారించి, అభ్యర్థులను సూచించడం ఈ పరిశీలకుల పని అట. వీరి రిపోర్టులను ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ పరిశీలించి, అభ్యర్థుల సిఫారసులపత్రాన్ని పట్టుకొని ముఖ్యమంత్రిగారు 15 తేది ప్రాంతంలో ఢిల్లీ పోతారట. అభ్యర్థుల జాబితా అక్కడనుండి ప్రకటితం కాబోతుంది.

నెల్లూరు జిల్లాకు గోగినేని సత్యనారాయణగారని, పాతకాంగ్రెస్‌లోవుండి బోర్డు తిప్పినవ్యక్తి, అబ్జర్వర్‌గా నియమింపబడినాడు. ఆయన న్యూ ఎం. ఎల్. ఎ. క్వార్టర్సులో శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిగారి రూములోనే అందరినీకలుసుకొని, వారివారి అభిప్రాయాలు తెలిసికొన్నారని, ఇంకా తెలిసికొంటున్నారని తెలుస్తున్నది. అందువల్లనే కాంగ్రెస్ వాదినేవాడు- నెల్లూరులో ఒక్కపిట్టలేదు. శాసన సభ్యుడో- శాసనమండలి సభ్యుడో కాకపోయినా, వారివలె బత్తాలుగిత్తాలు వచ్చే అవకాశం లేకపోయినా, మేగోరె అసెంబ్లీ సమావేశం ప్రారంభమైన నాటినుండి హైదరాబాదులోనే మకాంపెట్టి వున్నాడు. ఇప్పుడు రాజకార్యాలున్నాయనుకోండి, లేకపోయినా జి. ప. హెడ్‌విక్ నాలుగురోజులైనా కప్పించుకుందామని మేగోరె అప్పుడప్పుడు మకాం మారుస్తుంటాడు!

ప్రస్తుతం వున్న సభ్యుల్లో మూడవ వంతు మందిని 'రిటైర్' చేయించాలనేది అఖిలభారత కాంగ్రెస్ సంఘ వుద్దేశ్యం. యువకులకు స్థానం కల్పించాలనేదికూడా మరో ఆశయం. ప్రస్తుతం ప్రతిపక్షంవారు ఎన్నికైవున్నస్థానాలకు కాంగ్రెస్‌అభ్యర్థులనువెతకడంమూడోది. పరిశీలకులు ఈ మూడు దృష్టిలోపెట్టుకొని విచారణజరిపి, తమ రిపోర్టును ఇవ్వవలసి వుంటుంది. నెల్లూరుజిల్లాకు సంబంధించి మూడవవంతు మందిని ఎవర్ని విరమించుకోమంటారో తెలియదు. ఆ సూత్రంప్రకారమైతే ముగ్గురు నలుగురు పోవలసివుంటుంది. ఆ ధాన్స ఎవరికొస్తుందోమరి! లెక్కప్రకారం ప్రతిపక్షస్థానాలు ఐదు వున్నాయి. ఇందులో పాపిరెడ్డిగారిది (బుచ్చి) లెక్కవేయడానికి లేదు కాబట్టి నాలుగే అనుకోవాలి; ఈ నాలుగులోకూడా పెళ్లికూరు ఇప్పుడు ప్రతిపక్షంలో లేదు; కొత్తకాంగ్రెస్ ప్రవేశాన్ని గూర్చి ఆయన 'సీరియస్' గానే ఆలోచిస్తున్నట్లుంది. అందువల్ల నెల్లూరు, సర్వేపల్లి, ఉదయగిరి మాత్రం ప్రతిపక్షస్థానాలవుతాయి; వాటికి కాంగ్రెస్ అభ్యర్థులను వెతకాలి. వెతకాల్సిన అవసరమేముంది, ఒక్కోదానికి అరడజనుమందైనా ఆరాటపడుతుంటారు!

అభ్యర్థులు, ఆ రాజకీయాలు బోలెడన్ని వున్నాయి. వచ్చేవారం ప్రత్యేకంగా చర్చించుకుందాం.

• • •

వేమారెడ్డి వెంకురెడ్డి, కొండయ్య ప్రభృతులకు కొత్తకాంగ్రెస్ ప్రవేశం అధికారయుతంగా లభించింది. అందువల్ల జిల్లాలో లెక్కకు ఒక్కకాంగ్రెసే వుండబోతుంది. గ్రూపుల గొడవ వేరే విషయం.

డిసెంబరు వచ్చినా ఎలక్షన్ వాతావరణంమాత్రం రాలేదు. చలితప్ప వెచ్చదనంలేదు!

• • •

మాజీమంత్రి (మాజీ అని వ్రాయడం కాస్త కొఱుకుగా నేవుంది) శ్రీ సంజీవరెడ్డి ఇటీవల రెండుసార్లు నెల్లూరు వచ్చిపోయినట్లున్నారు. పబ్లిక్ దర్శనంలేదు. పదవుండడం, పూడడం మామూలు వ్యవహారంగా పరిగణించవలసిన రోజుల్లో వున్నాం మనం!

## పకోడీపొట్లం తగాదా- సంస్కృత కళాశాల మూత

చివరికి మూలపేట సంస్కృత కళాశాల కూడా ఘెరావోలకు, ఘర్షణలకు నిలయమైపోయింది. 25 తేది జరిగిన 'పకోడి పొట్లంతగాదా' పోలీసు జోక్యం దాకాపోయి, గత వారంరోజులుగా కాలేజీ మూతపడేట్టు చేసింది. ఆరోజు ఇంటర్వెల్ సమయంలో ఒక విద్యార్థిని టిఫిను కారియర్లోని పకోడీలు కె. శంకరప్పనేవిద్యార్థి తస్కరించాడట. అమ్మాయిలకు కోపం వచ్చింది. శంకరప్ప ఒక పకోడి పొట్లం తెచ్చి అమ్మాయిల వెయిటింగు రూములోకి విసిరేశాడట అది సుశీలాబాయిఅనే విద్యార్థినికి తగిలింది; ఆమె గయ్‌మని లేచిందట. శంకరప్ప తన మీదికి రాబోతే గరమ్ గరమ్‌గా ఒక్క చెంపదెబ్బ యిచ్చిందట. దాంతో అతనికి పౌరుషం పెట్రేగిపోయి, ఆ అమ్మాయిని క్రింద పడదోసి చెప్పుతో కొట్టాడట. ప్రిన్సిపాలు శ్రీ ఉడాలి సుబ్బరామశాస్త్రి యిద్దర్నీ పిలిచి చీవాట్లుపెట్టి, సుశీలాబాయిని 15 రోజులు సస్పెండు చేశారు; శంకరప్పను టి. సి. యూనివర్సిటీకిపంపి చర్యతీసుకోవల్సిందిగా కోరారు. 26 తేది విద్యార్థులందరూ ప్రిన్సిపాల్ను ఘెరావోచేసి, శంకరప్ప శిక్ష తగ్గించాలని ఆదేశించారు. ఇద్దరికీ సమానమైన శిక్షలు విధించాలిగానీ పక్షపాతం పనికిరాదని ఆక్షేపించారు. ప్రిన్సిపాలు తనచేతిలో యేమీలేదని చెప్పారు. విద్యార్థులు కాలేజి వెలుపలచేరి నినాదాలివ్వ ప్రారంభించారు. ప్రిన్సిపాలు పోలీసును పిలిపించారు. సి. ఐ. రాకతో విద్యార్థులు చల్లబడ్డామకాని క్లాసులకు రావడం మానుకొన్నారు. ప్రిన్సిపాలు 26 నుండి కాలేజికి సెలవులిచ్చారు. ఇదీ కథ. గోటితోపోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చుకున్నారు. ప్రిన్సిపాలు కాలాను గుణ్యంగా లౌక్యం ప్రదర్శించివుంటె వ్యవహారం యింత ముదిరేదికాదేమో!

## జన్నవాడ భూగృహాలు

జన్నవాడ భూగృహాలు పురావస్తు పరిశోధనశాఖవారి దృష్టిని ఆకర్షించాయి. హైదరాబాద్‌నుండి ఆర్కియాలజిస్టు శ్రీ వరబ్రహ్మశాస్త్రి 2 తేది వచ్చి, జన్నవాడ భూగృహాలను పరిశీలించారు. వాటిలో దొరికిన దీపాలు వగైరా సామగ్రిని హైదరాబాద్ తీసుకపోయారు. ఏమి తేలుస్తారో చూద్దాం!

## వెంకటగిరి కాలేజి

వెంకటగిరి కాలేజీకి తాను శాశ్వత ప్రిన్సిపాలుగా వుండాల్సిందేగాని, తనను సాగనంపే అధికారం కమిటీకి లేదని శ్రీ వై. వి. చలపతిరావు నెల్లూరు సబ్ కోర్టులో వేసిన దావా త్రోసివేయబడింది; స్టే తొలగించారు. చలపతిరావుకు హైకోర్టులోనూ, సబ్ కోర్టులోనూ చుక్కెదురైంది. ఇక పోరాటం విరమించడం మంచిది.

## ఇరువురు అభాగినులు

మొన్న 27 తేది ఒక స్త్రీ, అంతకు పదిహేనురోజులక్రితం ఇంకో స్త్రీ రంగనాయకులగుడికి ఎదురుగా మంత పంపర్ల రోడ్డు మరణించారు. వీళ్లు భిక్షుకురాళ్లు; వయస్సు నలభైనేళ్లపైబడు వుండవచ్చు. ఆకలి, అనారోగ్యం ఈఅనాథల దిక్కులేని చావులకు కారణమై వుంటుంది. కోటి భిక్షుకులే శవాలను తీసివేశారట. మునిసిపాలిటీకి పోలీసుకు తెలిసివుండదు.

ఇటువంటి చావులవిషయం విన్నప్పుడు హృదయం కలతచెంది పోతుంది.

## నోట్లకేసు

నూరురూపాయల దొంగనోట్లకు సంబంధించి కొత్తఅరెస్టులు, కొత్త విశేషాలు ఏమీలేవు. అరెస్టుకాబడిన సీతారామరెడ్డి తరపున జామీనుపిటిషను పెట్టబడి, విచారణజరిగి, వాయిదా వేయబడింది.

## యువతి ఆత్మహత్య

నెల్లూరు బాలాజీనగర్ వాసి పోలంరెడ్డి రమణారెడ్డిగారి 18 ఏళ్ళ కుమార్తె అనసూయారెడ్డి 30 తేదిరాత్రి రంగనాధ ఆలయం వెనుక నున్నది రేవులో పెన్నలో పడి ఆత్మహత్య చేసుకున్నదట. ఒక పుస్తకము, అందులోనే మూడు ఫోటోలు (ఆమెదికూడా), ఒక బొట్టు-గట్టున వుండినవట. ఆ బొట్టు ఒక చీటికరుకు వ్రాసిందట.

ఈ అమ్మాయి ? వ తరగతి వరకు చదువుకొని, ప్రస్తుతం సంగీతం నేర్చుకుంటున్నదట. శవాన్ని తీసినప్పుడు నీళ్లు త్రాగిన సూచనలేమీ లేని కారణంగా, అనుమానంతో పోలీసు పోస్టుమార్టెమ్‌కు పంపిందట. ఆ రిపోర్టు వస్తేగాని ఇది ఆత్మహత్యని ధృవపరచడానికి లేదంటున్నారు. ఆ అమ్మాయి ఆ రాత్రి బాలాసేవు దేవాలయంలో ప్రదక్షిణాలు చేసిందట.

## వెంకటగిరి చెక్‌పోస్టు

గతవారం లారీల వరాలీ వార్తలో డిప్టీ తాసిల్దారు నిజాయితీగా, ధైర్యాన్ని ప్రశంసిస్తూ మేము వ్రాసినదాన్ని చదివిన ఒక పాఠకుడు చెప్తున్నాడుగదా:

"మీరు దొంగ రవాణా బ్రహ్మ అంటూ బ్రహ్మయ్యను సూచించే వ్రాశారు. నిజమే; బ్రహ్మయ్య దొంగ రవాణా వీరుండే. కాని మీరు ప్రశంసించిన నాయన దొరలైఅ రోజే, ఆ ఉదయమే, ఆ దారినే ఆ చెక్ పోస్టు గుండానే పది లారీలు పొయ్యాయి. అవి ఎట్లా పోగలిగాయి? చెక్‌పోస్టు వాళ్ళకు తెలియకుండా, వాళ్ళ కళ్లుకప్పి పోయి వుంటాయంటారా? లేనేలేదు; తెలిసే పోయాయి. అయితే అవి పోయేటప్పటికి తెల్లవారలేదు; ఈ రెండు లారీలు వచ్చేటప్పటికి ఎండ పడింది. పగలు ఆ రెండిని వాటించే ధైర్యం లేకపోయిందేమో- అంగీకరించలేదు; వాళ్ళు పట్టాయింది పోయారు. అంతే. రోజూ అర్ధరాత్రి లారీలైనా వెంకటగిరి మార్గంగా పోతుండ్డి వాయంతే, ఎట్లా పోయివుంటాయో ఒక్కసారి ఆలోచించండి."

—ఇదే ఆ పాఠకుని వృత్తాంతం. అతను విషయజ్ఞుడైన పాఠకుడు. అందువల్ల ఏమిసమాధానం చెప్పడం? అతను చెప్పినదానిని ఎట్లా ఖండించడం?

ధాన్యం దొంగరవాణా ఏజన్సీలు ఒక్కొక్కటి లంచాలక్రింద నెలకు 25 వేల రూపాయలు ఖర్చుపెడతారట దీని బట్టి ఎంత ఎక్కువగా దొంగరవాణా జరుగుతున్నది, మనచెక్‌పోస్టులు ఎంత నిజాయితీగావున్నది విదితమవుతుంది.

## మున్సిపల్ రోడ్లకి కలెక్టరుగారి గ్రాంటు

నెల్లూరురోడ్ల దుర్భరస్థితిని చూస్తూ, అనుభవిస్తూ ఎవరైతేమాత్రం ఎట్లావూరుకుండగలరు? క్రియాశీలురైన కలెక్టరు శ్రీ పీకరామవర్మ కరవు నిధులనుండి నెల్లూరు మునిసిపాలిటీకి 89 వేలు మంజూరుచేశారు. ఈసహాయం చేసినందుకు కలెక్టరుగారికి ధన్యవాదములు చెప్తూ; ఈ ధనం పూర్తిగా కంట్రాక్టర్ల కైంకర్యం కాకుండా, ప్రతి రూపాయి సద్వినియోగం కావాలని ఆకాంక్షిస్తున్నాము. నెల్లూరుకు ఇంకొంత మొత్తాన్ని ఇవ్వవలసిందిగా వీకరామవర్మ గారికి విజ్ఞప్తి చేస్తున్నాము.

## పి. పి. శెలవు

పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ కొండా రామచంద్రారెడ్డిగారు అనారోగ్య కారణంచూపి ఆరుమాసాలు శెలవు పెట్టారట.

ఇది బహుశా కోర్టు వాతావరణం సరిపడని అనారోగ్యంగా వుండవచ్చు!

## శర్మ సహాయనిధి

ఉపాధ్యాయుడు స్వర్గీయ శర్మ సహాయనిధినుండి అప్పులు తీర్చింది రూ 1400 లు కాదని; రూ 1297-26 లని శ్రీ కె. నారాయణరావు సవరిస్తున్నారు.

కలెక్టరుగారు తన విచక్షణానిధినుండి రూ 500 లు ఇచ్చారట. శ్రీ బి. ఎస్. రెడ్డిగారు రూ 214-25 లు ఇచ్చారట. మరో రూ 30 లు కూడా వచ్చిందట. శర్మకుటుంబ సహాయార్థం విరాళాలివ్వదలచినవారు 10 తేది లోగా శ్రీమతి బృందావేదిగారి పేరుతో పంపవలసిందిగా హామీ కోరుతున్నారు.

---

# పార్లపల్లి బాంబుకేసులో- 13 మందికి శిక్షలు

భయాందోళనలు కలిగించిన నక్సలైట్ల పార్లపల్లి బాంబుప్రేలుడు సంఘటనలో మొత్తం 34 మందిముద్దాయిల్లో పదముగ్గురికి జిల్లాజడ్జి శ్రీ డి యల్. యన్. రాజు గత 30 తేద శిక్షలు విధించారు. 8-4-70 న కోవూరు తాలూకా పార్లపల్లెకు చెందిన పూండ్ల జయరామయ్య యింట్లో ఒక నాటుబాంబుప్రేలి, అతను గాయపడ్డాడు; దర్యాప్తుచేయగా మర్రిపాడువాసి పర్వతరెడ్డి రమణారెడ్డిని హత్యచేయాలనే కుట్రతో నక్సలైట్లు నాటు బాంబులు తయారుచేసినట్టు, ఒకటి అకస్మాత్తుగా ప్రేలినట్లు కొడవలూరు పోలీస్ పూండ్ల జయరామయ్య వగైరాలమీద కేసు మోపింది. అప్రూవర్లుగామారిన కుందాల కోటీశ్వరరావు, చిట్టిశెట్టి వెంగయ్యల సాక్ష్యాన్ని జిల్లాజడ్జినమ్మి, పూండ్ల జయరామయ్య, పూండ్ల వెంకటసుబ్బయ్య, గున్నం నరసయ్యలకు ఎక్స్‌ప్లోసివ్సుయాక్టు క్రింద ఐదేసియేళ్ళు; ఐ. పి. సి 120 (బి) క్రింద షేక్ కాసిం, బొంతా రమణయ్య, శేషయ్య, వాక్కాం వెంకటసుబ్బయ్య, వసుమర్తి బుజ్జయ్య, బోడి హనుమంతరావు, ఇంతా కృష్ణారెడ్డి, ఎజా. పురంధర్, ఇరగబోయిన శ్రీనివాసరావు, వన్నెం ఆదిశేషయ్యలకు తలా ఐదేసి కఠిన శిక్షలు విధించారు. మిగతా 21 మందిమీద కేసు త్రోసివేశారు. జిల్లా జడ్జి తీర్పు యిచ్చిన తర్వాత ముద్దాయి ఇంతా కృష్ణారెడ్డి "యీ శిక్షలు మమ్మల్నేమీ చేయలేవు; ప్రజలే నిన్ను శిక్షిస్తారు" అని అరచాడు.

ప్రాసిక్యూషను పక్షంగా పి. పి శ్రీ కొండా రామచంద్రారెడ్డి, శ్రీ బి. రామమూర్తి; ముద్దాయిల తరపున గుంటూరు లాయరు శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహం, కావలి లాయరు శ్రీ వి. రమణారెడ్డి, కోవూరు లాయరు శ్రీ యస్. వి. యల్. రమణారెడ్డి, నెల్లూరు లాయరు శ్రీ సి. వి. సుబ్బరామయ్య వాదించారు.

# పెండ్లిండ్లు

## గోగినేని వివాహాలు

వ్యవసాయ మైనా వ్యాపారి, పాత్రికాధిపతి అయిన శ్రీ గోగినేని వెంకటేశ్వరరావుగారి ఇరువురు కుమారులకు నవంబరులో కృష్ణా, గోదావరి జిల్లాల్లో వివాహాలు జరిగాయి. దూరం కారణంగా నెల్లూరు చూడలేకపోయిందికాని, పెండ్లిండ్లు మహావైభవంగా జరిగాయట.

వెంకటేశ్వరరావుగారి ద్వితీయపుత్రుడు చిరంజీవి రమేష్‌బాబుకు (బి. కాం.), తూర్పు గోదావరిజిల్లా దంగేరు వాసి శ్రీ రావిపాటి రాజారావుగారి పుత్రిక సౌభాగ్యవతి సుజాతకు వధువుఇంట వివాహం జరిగింది. పూర్వాచారపు నేత్రపర్వంగా వుంది. వైతాళికులు, వాద్యఘోషలు, చిత్రవర్ణ కాగితాలసందా వేడుకలు – అబ్బో, అక్షరాలా దంగేరు దేవేంద్రలోకం అనిపించింది. వేదాంతం వారి నృత్యాలు, మాధవపెద్ది–పిఠాపురం–రమాదేవిగార్ల సంగీతం అహూతులను రంజింపజేశాయి.

వెంకటేశ్వరరావుగారి తృతీయపుత్రుడు అయుష్మంతుకు కుమార్ రాజాకు; కృష్ణా జిల్లా మారేడుమాకవాసి శ్రీ కోనేరు సత్యనారాయణగారి పుత్రిక సౌభాగ్యవతి సత్యకుమారికి విజయవాడ రైసమిల్లర్స్ అసోసియేషన్ భవనంలో వివాహం జరిగింది. గోగినేనివారి పెళ్ళికి అసంఖ్యాకంగా అన్నిరంగాలలోని ప్రముఖులొచ్చారని, అడంబరంగా జరిగిందని చెప్పడం అనవసరంగానే వుంటుంది.

వెంకటేశ్వరరావుగారి అదృష్టం– బుద్ధిమంతులైన కుమారులను కలిగివుండడం. మరొక విశేషం– పాత ఆచారాలను, సాంప్రదాయాలను వదలకపోవడమేకాదు, తూచ తప్పకుండా అనుష్ఠించే అధునికులు శ్రీ వెంకటేశ్వరావు.

గోగినేనివారి పెళ్ళిళ్ళకు స్వయంగా పోలేని కొరతను మా బి. వి రమణయ్య (గూడూరు) తీర్చాడు.

## "ఫిలిప్స్" పెండ్లి

పెళ్లిపత్రికమీదకూడా 'ఫిలిప్స్' ముద్ర వేసుకున్నవుకు, దాన్ని ఫిలిప్స్ పెండ్లి అనడం తప్పుగానుకుంటాము!

'ఫిలిప్స్' తాను, తానే 'ఫిలిప్స్' గా తా దా త్మ్యం చెందే సాయినాధీయుకు; వెల్తురు, సంగీతము, గాలి ఇత్యాది సౌకర్యాలన్ని కల్గించే ఎలక్ట్రిగల్, రేడియో, ఫ్యాన్లు వగైరా వ్యాపారదపుకు; మాటలో తీపి కర్కాణ నిలయంలో కళ్యాణమహోత్సవం జరిగింది. నరసింహం అనుకు మిత్రసంపద గలిగిన వ్యక్తి – నెల్లూరీయులు పెక్కుమంది హాజరయ్యారు.

ఈ సందర్భంలో శ్రీ నరసింహం 27 తేది నెల్లూరులో 'రిసెప్షన్' ఏర్పాటు చేశారు. కుమారి గాయత్రి గంధర్వ గానం మధురను నేసింది.

## చంద్రశేఖర్ పరిణయం

శ్రీ మోర్ల చంద్రశేఖర్ పాసుపొందిన ప్రభుత్వోద్యోగంలో ఇరుక్కున్నాడు కాని, పొలిటీషియన్‌గా వంశవలసినవాడు. చురుకుదనం, దొరవ, సమయజ్ఞత, సూక్ష్మగ్రాహకత్వం. ఎదటి మనిషిని ఆకట్టుకునే కలువుగోలతనం-అన్ని క్వాలిటీలు గలిగిన



కాటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఎం. ఎ. మీనాక్షి

కార్యము, వర్తనలో వినయము విరుసు, స్వభావంలో శాంతము శిక్షణము, సమ్మిత్రమంగా వుండే మిత్రుడు; సతత ఖద్దర్ ధారి; మునిసిపల్ కౌన్సిలర్‌గా, అల్డర్‌మెన్‌గా, రంగనాథస్వామి ఆలయ మేనేజింగ్‌ట్రస్టీగా వ్యాసేవారంగంలో కూడా వుండినవ్యక్తి-

శ్రీ ప్రత్తి నరసింహులుశెట్టిగారి కుమారుడు, రేడియో ఇంజనీరు చిరంజీవి రవీంద్రబాబు (ఆర్. ఇ.) కు; కోయంబత్తూరు జువెలర్ శ్రీ ఎస్. కుప్పురాజ్ కుమార్తె, పట్టభద్రురాలి సౌభాగ్యవతి రాజకుమార్తె(బి ఎ)కు 24 తేది మద్రాసు బోగ్ రోడ్డు రుక్మిణీ యువకుడు. పాతరోజుల్లో స్థితిగా దిన్నవాడైనా బుద్ధి కుశలతతో వ్యాపారంలో కాంగ్రెస్ అభిమానిగా గౌరవంగా వాసిచేసిన స్వర్గీయ మోర్ల యానాదయ్య కుమారుడు శ్రీ చంద్రశేఖర్.

ప్రస్తుతం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్స్ ఆఫీసరుగా వున్న ఆ చంద్రశేఖర్; బంధురు, శ్రీ యం. వెంకటనారాయణరావు కుమార్తె సౌభాగ్యవతి రమాదేవిని గత 21 తేది బంధురులో పరిణయమాడాడు; స్వేచ్ఛాజీవిగా వుండిన చంద్రశేఖర్ సంసారబంధితుడైనాడు. చంద్రశేఖర్ దంపతులకు మా శుభాకాంక్షలు.

## కాటంరెడ్డివారి కళ్యాణం

సౌమ్యుడు, వివాదరహితుడు అయిన కోవూరు వాసి శ్రీ కాటంరెడ్డి వెంకురెడ్డి విద్యాధికుడైన తన కుమారుడు చిరంజీవి శ్రీనివాసులురెడ్డి ఎం. ఎ. కి; తన మేన కోడలు, గంగవరం స్వర్గీయ గణేశం సుబ్బారామరెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి మీనాక్షితో గత 24 తేది శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో వివాహం జరిపారు. పెద్ద బంధుత్వాలు కలిగిన రైతుకుటుంబం కాబట్టి. ఆహూతుల సంఖ్య పెద్దగానే వచ్చింది. ఈ సందర్భంలో వెంకురెడ్డిగారు 25 తేది గొప్ప విందు చేశారు.

పెళ్ళికూతురువాళ్ళకూడా పెళ్ళిరోజు రాత్రే గంగవరంలో ప్రత్యేకంగా దిన్న రిచ్చారు.

---


## N. T. R.

### అభిమానసంఘం

కోవూరు తాలూకా, నార్తురాజుపాళెం గ్రామమునందు అంధుల అందాల అభిమానముడు, పద్మశ్రీ–నటరత్న:

**నందమూరి తారక రామారావు,**

అభిమాన సంఘం 28–11–71 తేదిన స్థాపింపబడినది.

అడ్రస్: నావల్టీ హైరింగ్ షాప్స్,
ఇట్లు
ప్రెసిడెంటు:
Sk. నబీబాషా B. SC.
సెక్రటరీ:
డి. రామారావు B. SC., M.H.T.



## వెంకటగిరి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

E. P. 15 of 71 O. S. 87 of 70

అవిలాల అనందరావు —డిక్రీహోల్డరు.
వంతంగి లక్ష్మమ్మ — జెడ్జిమెంటుడెట్టరు.

— ప్రకటన —

ఈ దిగువ షెడ్యూలుదాఖలా జె. డి. తాలూకు స్థిరాస్థిని హైకోర్టు వారియెదట 20–12–71 తేది వగలు 11 గంటలనుంది వేలంవేయబడును. కావలసినవారు పాడుకొనవచ్చును.

షెడ్యూలు: నెల్లూరుజిల్లా, వెంకటగిరి తాలూకా, తాళ్లపల్లి గ్రామము.

| వ. నెం. | పట్టా నెం. | సర్వే నెం. | విస్తీర్ణము య–సెం. | వివరము | అసిలు కిమ్మత్తు | డి. హో. కిమ్మత్తు |
|---|---|---|---|---|---|---|
| 1. | 83 | 34/3 | 0—30 | మాగాణి | రూ. 1000 | రూ. 300 |
| 2. | 98 | 30/1 | 0—84 | ,, | 2000 | 840 |
| 3 | 101 | 25/16 | 0—76 | ,, | 1800 | 760 |
| 4. | 101 | 28/2 | 0—31 | ,, | 1000 | 310 |
| 5. | 101 | 33/2 | 0—57 | ,, | 1000 | 500 |
| 6. | 101 | 43/2 | 0—53 | ,, | 1200 | 500 |
| 7. | 101 | 48/4 | 1—24 | ,, | 2000 | 500 |
| 8. | 101 | 30/18 | 0—45 | ,, | 1500 | 400 |

—బి రామదాసు, డి. హో. అడ్వకేటు.





## వివాహమునకు–ముందు–వెనుక పోయిన యవ్వనమును తిరుగా పొందండి.

మీవ్యాధి వీరకమైనను దిగులుపడవద్దు. పురుషత్వంతక్కువ ఇంద్రియ బలహీనత, బాల్యంలో వృద్ధత్వం, స్వప్నస్కలితం శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్కలితం, మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు శృంగార రహస్య నిపుణులైన **డా. సూరజ్ చౌదరి** గారిని సంప్రదించండి.

**సూరజ్ చౌదరి డిస్పెన్సరి** కో-అపరేటివ్ బ్యాంకు ఎదుట,
(మదీనా వాచ్‌కంపెని ప్రక్కన) 16/112, ట్రంకురోడ్డు—నెల్లూరు.



## In the Court of the Subordinate Judge of Adoni.

O. S. 51 of 70 E. P. 9 of 71
Jowli Sunkaiah —D Hr.
Golla Narappa —J. Dr.

COURT NOTICE

Please take notice that the schedule mentioned moveable properties of rhe Judgment debtor will be sold in court auction on 20—12—71 at 11 a. m, in court premises. Intending purchasers may come and bid in court auction.

SCHEDULE

9 సంచులు శెనక్కాయలు: అందాజు క్రయం: రూ. 540 లు.

వేరుశనగ పొట్టు: అందాజు క్రయం: రూ. 60 లు.

—డి యల్. గంగాధరశెట్టి,
డిక్రీహోల్డరు అడ్వకేటు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పి డబ్ల్యు. డి. (రహదార్లు భవనముల శాఖ) నెల్లూరు డివిజన్.

## చిట్ టెండరు నోటీసు

నెం 30/71-హెచ్. డి.

1. సీలువేసిన లంసం కాంట్రాక్టువర్తి టెండర్లు I, II, III క్రింది సరియైన అనుభవముగల కాంట్రాక్టరు అయినవారి వద్దనుండి యీదిగువరకనబరచిన పనులకుగాను నెల్లూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదార్లు భవనముల శాఖ గారిచే తేది 18-12 71 సాయంకాలము 4 గంటల వరకు తీసుకొనబడును. టెండర్లు అదేరోజు సాయంకాలం 4-15 గంటలకు తీయబడును.

2. టెండరు ఫారము పొందుటకు దరఖాస్తు నదరు చలానాతో ఆతవరచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్. అండ్ బి.) వారి ఆఫీసుకు 10-12-71 తేది లోపల చేరునెడల అంగీకరింపబడును.

3. టెండరు ఫారములువగైరా ఆఫీసు పనిచేయుకాలములో 13-12-71 నుండి 15-12-71 తేదివరకు అమ్మకపువస్తువులో సహా టెండరు ఫారమయొక్క దిగువ నుదహరించిన ఖరీదుమొత్తమును నెల్లూరు డివిజను (ఆర్. అండ్. బి.) ఎగ్జిక్యూటివు ఇంజనీరుగారి పద్దుకు 'III అదర్ రెమిటెన్సెస్' (III other remittances) క్రింద చలానాచేసి, సదరుచలానా ఆతవరచి దరఖాస్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారి ఆఫీసుకువంపిన టెండరు ఫారములు పొందవచ్చును.

(4) ధరావత్తుసొమ్ము దిగువ కనబరచిన పనులకుగాను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రహదార్లు, భవనముల శాఖ నెల్లూరుగారి వద్దకు "రెవిన్యూడిపాజిట్టు" క్రిందకట్టవలెను. ధరావత్తుసొమ్ము కరెన్సీనోట్లు, చెక్కులు, వడ్డీయిచ్చు బదిలీకాపత్రములు మరియు తక్కువమొత్తము డిపాజిట్టులు వగైరాలు అంగీకరింపబడవు.

5. ఇజారాంబాక్సు డిపార్టుమెంటునుండి పొందిన ఇజారాంబాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును టెండరుకు జతపరచవలయును.

6. టెండరు లేక మొత్తము టెండర్లను వీకారణము తెలుపకయే ఎగ్జిక్యూటివు ఇంజనీరు (ఆర్. అండ్ బి.) నిరాకరించుటకు అధికారము కలిగియున్నారు.

వరుసనెంబరు 1 పనివివరము: స్పెషల్ రిపేర్సు బి. బి. వేరింగ్‌కోటు కావలి, ఉదయగిరి, సీతారాంపురంరోడ్డు 61/2 నుండి 77/3 కి. మీ. వరకు. టెండరు ఫారము ఖరీదు 25-75. ప్రథమధరావత్తు సొమ్ము రు 3100/-. కంట్రాక్టు కాలపరిమితి 9 నెలలు.

వి. వి. రత్నము బి. ఇ.,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
రహదార్లు భవనముంశాఖ, నెల్లూరు.



చలికాలానికి
ఉలా స్వెట్టర్లు
మఫ్లర్లు
పిల్లల
ఉలా సూట్స్
టోపీలకు
**సిటీ డ్రెస్ హౌస్**
ట్రంకురోడ్డు,
నెల్లూరు.
టెలిఫోన్: 444



2-12-71 గురువారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్‌లో
**THE LOST MAN**
ఏప్లవ దోపిడి
(కలరు)
5-12-71 ఆదివారం ఉదయం
ఆటతో
MEXICAN OLYMPICS
మెక్సికన్ ఒలింపిక్స్
(కలరు).



## ఇల్లు అమ్మబడును

డోరు నెం. 17/83 తిప్పరాజువారి వీధిలోనుండు సుమారు 7 అంకణముల విస్తీర్ణంబది, 7½ అంకణముల పెంకు కట్టుబడి, 30 అంకణముల ఖాళీస్థలము గల యిల్లు అమ్మబడును.

—: వివరములకు :—
**సి. శ్రీనివాసులు,**
17/83 తిప్పరాజువారివీధి,
నెల్లూరు.



## రీ టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా గ్రంథాలయ సంస్థకు ఈ క్రింద తెలియపరచిన ప్రభుత్వముచే అంగీకరింపబడిన కంపెనీలనుండి సరికొత్త స్టీలు సామానులు (Brand new standard steel furniture from the approved agencies of the Govt.of A. P.) 15–12–71 తేది సాయంకాలం 4 గంటలలోగా టెండర్లు క్రింది నంతకముదేసిన వారికి చేరునట్లు కోరదమైనది.

(1) సెమిక్లోజ్‌డ్ (Sides closed-six shelses) 75" × 36" × 18")-12.

(2) మడతకుర్చీలు 36.

ప్రతి టెండరుదారుడు రూ. 200(రెండువందలరూపాయలు) నెల్లూరుజిల్లా గ్రంథాలయసంస్థ నిధులకు జమచేసి సదరు చలానానుగాని లేక బ్యాంకు డ్రాఫ్టునుగాని టెండరునకు జతపరచవలయును. అట్లు జతపరచని టెండర్లు నిరాకరించబడును. టెండర్లు నిరాకరించబడును. టెండర్లు జిల్లా గ్రంథాలయసంస్థ కార్యాలయములో సదరు అధ్యక్షులు (chairman)గారిచేగాని, వారి అనుమతిపొందినవారిచేగాని అదేరోజు 4-30 గంటలకు హాజరయిన టెండర్లుదార్ల సమక్షమున తెరువబడును. ఎట్టికారణము తెలుపకుండానే ఏ టెండరుగాని లేక అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు, గ్రంథాలయ అధ్యక్షులకు హక్కు గలదు. ఇతర వివరములు ఆఫీసు వేళలందు తెలుసుకొనవచ్చును.

బి. వెంకటేశ్వర్లు,
కార్యదర్శి.

For
DCM
FURNISHINGS,
TURKISH TOWELS
SAREES,
SUITINGS,
DRESS
MATERIALS,
SHIRTINGS Etc.,
VISIT:-
MODERN STORES
TRUNK ROAD,
NELLORE.
Phone; 421.

ఆటో రిక్షా
APN 5764 అబోడ్డ్ ఓక్రయించ బడును. మంది గండిషన్‌లో వున్నది. వలయువారు ఈ క్రింది అడ్రసువారిని సంప్రదించగోరుకాము.
పసుమర్తి వెంకటసుబ్బారావు,
4/1-6. వున్నాళాసాహెబ్ పేట,
నెల్లూరు-2.

## చిత్తూరు డి॥ ముు॥ కోర్టులో

E. P. 217 of 71 Sc. 329 of 66
వి. పి. శ్రీరాములుశెట్టి —వాది.
యఱ. శంకరయ్యనాయుడు, ఎస్. చంద్ర శేఖరనాయుడు —ప్రతివాదులు.

పైనెంబరులోని రెండవప్రతివాదికి భార్య పడిన ఈ క్రింది షెడ్యూలుదాఖలా సొత్తులను పైకోర్టువారివలన 10-1-1972 తారీఖున పగలు 11 గంటలుకు బహిరంగ మైన వేలం జరుపబడును. ఆడిగేవారలు వేలం షరత్తులను కోర్టులోవచ్చి తెలుసుకొని ఆడగవచ్చును.

— షెడ్యూలు —

ఏ పాళ్యం నబ్‌తాలూకా అరగొండ గ్రామం. లెఖదాఖలా గొల్లపల్లె గ్రామంలో 1. సర్కారు నంజ సర్వే నెం. 1560 య 0-09 ట్టు కి 1-40. 2. డిటో సర్వే నెం. 1566/5 య 0-07 ట్టు కి 1-40. 3. డిటో సర్వే నెం. 1607/4 య 0-13 ట్టు కు 2-54.

—కె. సి. శ్రీనివాసాచారి,
వాది అడ్వకేటు.

## నెల్లూరు సబ్‌జడ్జి కోర్టులో

E. P. 53 of 71 C. S. 41 of 69
శ్రీ తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానం —పి. హో.
మద్దిన కృష్ణయ్య —డె డి.

ఈ నెంబరును మీరు కూలు-37 నోటీసు తారీఖినకొనసందున పబ్లికేషన్ ద్వారా తారీఖగలందులకుగాను 18-12-71 తేదీకి వాయిదావేయబడియున్నది.

కావున సదరు పేర్కొన్న ఉదయం 10 గంటలకు కోర్టుకు హాజరయి మీరు స్వయంగా గాని, వకీలుద్వారాగాని మీకంటే అడ్డేవరణాను తెలుపుకొనగలయెడల మీ పరోక్ష మునకదారింది తీర్మానించబడును.

—పి. వి. నరసింహారావు.
డి. హో. అడ్వకేటు.

## జిమ్మాకారైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు. 15-00 |
| 6 మాసములకు | రు. 8-00 |
| విడిప్రతి | రు. 0-30 |

# ఒంగోలు

(3 వ పేజీ కొరవ)

అసెంబ్లీ స్థానానికి అభ్యర్థులెవరువుంటారు– అనే చర్చ రాజకీయ ఔత్సాహిక మంది కాలక్షేపంగా వుంది. రాష్ట్ర రాజకీయాల రాస్తరేఖల మార్పు ప్రభావం జిల్లా రాజకీయాలమీద స్పష్టంగా వుండబోతుంది. పైగా శ్రీ వెంకురామానాయుడు కొత్త మంత్రివర్గంలో మంత్రికావటంతో జిల్లాలోని వర్గాల రంగులు గబగబా మార్చు చెందవచ్చు ననుకొంటున్నారు.

ఒంగోలు స్థానానికి యిప్పటి బాగా ప్రచారంలో వున్నపేరు– దావలి సంజీవ రావు యాదవ్. ఈయన నాయుడుగారికి మఖ్యుడు; మాజీమంత్రి శ్రీ రొండా నారపరెడ్డికి బద్ధవ్యతిరేకి. ఈయనపేరు అంత యెక్కువగా వినపడడానికి అదికూడా ఒక కారణంగా పేర్కొనవచ్చునంటారు. ప్రస్తుత శాసనసభ్యుడు శ్రీ దింతా రామచంద్రారెడ్డి నారపరెడ్డి వర్గీయుడు. కాబట్టి అయనకు టికెట్టు లభించే అవకాశాలులేవని భావించ బడుతూంది. సంజీవరావు యువకుడు, విద్యావంతుడు; ఇందిరమ్మ సిద్ధాంతాలకు అనువైనవ్యక్తి కాబట్టి అయనకే అవకాశాలు మెరుగు అనుకొంటున్నారు.

ఇవన్నీ యిట్లావుండగా, కొందరు రాజకీయ పండితులు వ్యాప్తిలోకితెచ్చిన ఇంకొక వదంతి– ఇది ప్రకాశంశతజయంత్యోత్సవ సంవత్సరం గనుక ఆయన కోడలికి కాంగ్రెసు టిక్కెట్టు లభించవచ్చునని. ఆమెకు టిక్కెట్టు యిచ్చడం, గెలిపించడం సముచితం. కాని కాంగ్రెసు వర్గపోరాటాల్లో ఇంకటి మంచిపనికి అవకాశముంటుందా అనే అనుమానంవుంది. ప్రకాశంజ్ఞాపకార్థంగా జిల్లాకు అయనపేరు పెట్టారు. అది చాలుననుకొన్నా అనుకోవచ్చు మన కాంగ్రెసు దొరలు!

## బ్యాంకు ఎన్నిక

ఒంగోలు కోఆపరేటివ్ బ్యాంకు ఎన్నికలు 9 తేది జరుగనున్నవి. వ్యవధి వారం రోజులే అయినా ఇంకా ఎన్నికలవేడి పుట్టలేదు; కోలాహలం ప్రారంభంకాలేదు; రసకందాయంలో పడలేదు. అందుకొక కారణం–అధికార వర్గ అభ్యర్థి ఎవరైదీ యింకా తేలకపోవడం. ప్రస్తుత అధ్యక్షుడు చెరువు సుబ్రహ్మణ్యశాస్త్రి గమ్మకు నిలిచి నట్టున్నారు. ఈసారి అయన యెన్నికల రంగంలో ప్రత్యక్షంగా కత్తి, డాలు పట్టుకొని దిగబోరట. తెరవెనుక వుండి కథ నడిపిస్తారట. గత 30 యేళ్లుగా అయన కత్తికి యెరుదులేకుండా గడగించి. బ్యాంకు అధానుపాత్రై, రెండుసార్లు సూపర్ సీడ్ అయినా, అయన పదవికి ముప్పుతాటిల్ల లేదు. ఎట్టాగో తంటాలుపడి పదవిని కాపాడుకొన్నారు. అయితే ఈసారి అయన అస్త్రసన్యాసం చేస్తారనడంతో, వారసు డెవ్వరా అన్న డిమాండ్లు రంజుగా సాగుతున్నాయి.

సుబ్రహ్మణ్యశాస్త్రి ఎన్నికల్లో పోటీ చేయక పొయినా, తనకు విశ్వాసపాత్రు డయిన వ్యక్తికే పట్టం కడ్తారని విని పిస్తూంది. మ్యూవలీ వగైరా యెన్నికల్లో కీలకమైన పాత్ర ధరించి, పోక విధంగా ఒంగోలు కింగ్ మేకర్ అనిపించుకొన్న శాస్త్రిగారు, ఈ ఎన్నికల్లోకూడా తన ప్రభావం, పలుకుబడి తరిగిపోకుండా చూచుకొనే ప్రయత్నాల్లో వున్నారు.

ఎన్నికల్లో గెలిచి తీరాలన్న పట్టుదల కన్నా, నిలిచి తీరాలన్న వుత్సాహంతో జనసంఘం ఓటర్ లిస్టు తీసుకొని ప్రచారం ప్రారంభించింది. మునుపటి యెన్నికల్లో కూడా జనసంఘం పోటీచేసింది; భంగపడి పరిచేసింది; ఫలితం మాత్రం దక్కలేదు. ఈ సారి అంతకన్నా ఎక్కువ ఆశించే అవకాశాలు కనపించడంలేదు.

అధికారవర్గం అభ్యర్థుల లిస్టు ముసుగు తొలగించుకొని అయట పడనిదే యిన్నిక లకు వూపు రాదు. అలాగా ఎవరు ప్రచార రంగంలో ప్రవేశించినా చప్పగానే వుంటుంది. శాస్త్రిగారి గర్జనం కోసం అందరూ యెదురు చూస్తున్నారు. తన వారసుడుగా ఎవర్ని అయన నిర్ణయిస్తారో, ఆ నిర్ణయానికి అయన అనుచర బృందం ఎట్టా రియాక్ట్ అవుతుందో చేరుకూడాలి.

## కందుకూరు కలరా-
## మున్సిపల్ చావు

కందుకూరులో కలరా వ్యాపించినట్లు అప్పుడే మున్సిపల్ని పొట్టన పెట్టుకొన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆరోగ్య శాఖాధికారులు యింత దాకా పట్టించు కొన్నట్లు లేదు. ఋణాలమీద వుదృతమై దావానలంగా వ్యాపించిపోయే వ్యాధి కలరా. ఆరోగ్యశాఖ అప్రమత్తతతో వుండకపోతే, జన నష్టం యెక్కువకావచ్చు. డి. యం. ఓ గారు – వెంటనే కదలండి.

## కందుకూరులో జిల్లా కలెక్టరు

రాతు సత్రాగలవాడైతే గుర్రం కాగా దొరుకుతుంది. ఒంగోలు జిల్లాకలెక్టరు శ్రీ కె. చంద్రయ్య సిన్సియర్ ఆఫీసరు; సామాన్యజనం కష్టాలను గుర్తించి, వారి భాగుకోసం కృషి తలపెట్టేవాడుగనుకనే– ఒంగోలు జిల్లాలో, ముఖ్యంగా కందుకూరు తాలూకాలో అభివృద్ధి కార్యక్రమాలు విరివిగా సాగాయి గత 19 తేది కందుకూరు తాలూకాఫీసులో శ్రీ చంద్రయ్య అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష చేశారు. ఇళ్లస్థలాలకు 343 పట్టాలు, 744 యేక్‌సాల్ పట్టాలు పేదసాదకు పంచారు. రైతులకు వుచితంగా పైరుమందులు యిచ్చారు. 111 మంది పేదలకు యిళ్లు కట్టుకోడా నికి తలా వంద రూపాయలు యిచ్చారు. పంచాయతీ సమితుల్లో రూ 25890 లు కరువు పనులకుగా ఖర్చుచేశారు. కందుకూరు స్టేట్ బ్యాంకు రూ 8476 లు ఋణాలు యిచ్చింది. ఇట్లా అనేకానేకమైన ప్రజోపయోగకరపథకాలు చేపట్ట బడ్డాయి.

చంద్రయ్యగారు తాలూకాలోని కరువు పనులు పరిశీలించారు. దినపత్రిని, మోపాడు రోడ్డు తనిఖీచేశారు. కందుకూర్లో మున్సిపులు నిర్వహిస్తున్న కంబోచనా కేంద్రం చూశారు.

కలెక్టరుగారిమీద ప్రజలకువున్న నోరవాహినానాలు అనాటినటలో వ్యక్తమయ్యాయి దానాపు పదివేలమంది పేదజనం సభకు వచ్చారు. కందుకూరులో మున్నెన్నడూ యింత పెద్దసభ జరుగలేదన్నారు.

## కందుకూరు తాలూకా
## ఆఫీసుజాప్యం

రెడ్ టేపిజానికి మనదేశం పుట్టిల్లు. దానికి మనం బాగాఅలవాటు పడిపోయాం. అయినా కందుకూరు తాలూకాఫీసు జాప్యం గురించి ఫిర్యాదలొస్తున్నాయంటే; అది చాలా ఘనమైనస్థాయిలో వుండనుకోవాలి. అక్కడ యేభూపూళ్ళయినా కాగితాలు కదలవట. రూమిశెస్తునుండి పంచాయితీలకు రావలసినవాటా పైకం మూడేళ్ళయినా కొన్ని గ్రామాలకు అందలేదట. మరికొన్ని పూళ్ళలో భూములు రిజిస్టరయి నవ్వరు పట్టాల బాస్పదు పడిపోగా జరుగలేదు. ఇది వ్రాసినందుకు యితర తాలూకాఫీసులకు కోపం రావచ్చు– మే మే నా అంతకన్నాతిసిపోయింది అని!

## రామతీర్థం రోడ్డు

మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి 15 తేది రామతీర్థం దేవాలయం రోడ్డుకు ప్రారంభోత్సవం జరిపారు. ఒంగోలు, కర్నూలురోడ్డు నుండి రామతీర్థం దేవాలయం దాకావున్న అరోడ్డు సరిది 1.2 కి. మీ. మద్దిపాడు సమితి అధ్యక్షుడు యం. వున్నయ్యచౌదరి మంత్రికి స్వాగతం చెప్పారు.

## చీమకుర్తి
## స్మాల్ సేవింగ్స్

మద్దిపాడు సమితి చీమకుర్తిలో 18 తేది నేషనల్ స్మాల్‌సేవింగ్స్ పక్షోత్సవాలకు సమితి అధ్యక్షుడు యం. వున్నయ్యచౌదరి ప్రారంభోత్సవం చేశారు. ఒంగోలు సబ్ కలెక్టరు శ్రీ మోహన్‌కందా అధ్యక్షించి, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు పంచారు. ఏ. డి. ఓ. శ్రీ యస్. సుబ్బారావు వందన సమర్పణం చేశారు.

## 60 మైళ్ళకు మూడు
## బస్సులు మారాలి!

కనిగిరి తాలూకాబొట్లగూడూరు నుండి ఒంగోలుకు హెచ్చుతక్కువగా 60 మైళ్ళు. అదూరంప్రయాణించడానికిమూడుబస్సులు మారాలి. ప్రగతిసాధించేస్తున్నామని మన నాయకులు అదేపనిగా బాగవూదుతుంటారు. ఇదీ మనంసాధిస్తున్న ప్రగతి; ఇట్టావున్నాయి మన ప్రయాణసౌకర్యాలు! బొట్లగూడూర్లో బస్సెక్కి పెద అలవలపాడు చేరాలి; అక్కడ మళ్ళీ సింగరాయకొండ బస్సు పట్టుకోవాలి; సింగరాయకొండ నుండి బస్సో రైలో చూచుకోవాలి. ఒక్క రోజు ప్రయాణం! అర్జెంటుగా యే కోర్టు వనమీదనో ఒంగోలుకు పోవాలంటే మనుషులిరోజుల్లో కాశీయాత్ర చేసినంతపని అవుతుంది. ఆ బస్సులైనా ప్రైమ్‌కు వస్తాయని, వద్దినా సీటు వుంటుందని గ్యారంటీ లేకపోయె! ఇట్టాంటి గ్రామాలు ఒంగోలు జిల్లాలోనేకాదు; నెల్లూరు జిల్లాలో నూ దండిగావున్నాయి. వెంకటగిరి తాలూకాలో జయంపువుంది. అక్కడనుండి నెల్లూరు రావాలంటే, వెంకోడుదాకానడక; అక్కడ రైలు; వెంకటగిరినుండి బస్సు! ప్రయాణం చేసేప్రజకి ప్రాణాలు పోతాయి! లాంగ్ రూట్లను విపరీతంగా పెంచేబదులు, యిట్టాంటి దిన్న రూట్లను ప్రయాణికుల సౌకర్యం దృష్టిలో వుంచుకొని యేర్పర చడం మంచిది.

## ఒంగోలు దుస్థితి

ఒంగోలు గబ్బుకొట్టు కొంటూంది. మునిసిపాలిటీకి చీమ కట్టినట్టుకూడాలేదు. నట్టనడిబజార్లో మురికి సిళ్లు నిలబడిపోతున్నాయి. కలవల్లద్వారా వాటిని తీసెయ్యాలనే తలంపుకూడా మునిసిపాలిటీకి వచ్చినట్టులేదు. కూరగాయలమార్కెట్టు, బంద్ బిట్టు, గానుగుపాళెం, తూర్పు పాళెం ప్రాంతాలు దుర్గంధభూయిష్టంగా వున్నాయి. ఎక్కడపడితే అక్కడ పెంటకుప్పలు; ముక్కులు మూసికొని నడవాల్సినట్టుంది. ఇక దోమబాధ చెప్పనలవి కాదు; ఈగల సైజులో వున్నాయి.

రోడ్ల పరిస్థితికూడా అస్తవ్యస్తంగా వుంది. డాంబు పెయ్యగుతున్నా కొత్తరోడ్డు పడడంలేదు. ఉన్న రోడ్డు గతుకులతో, గుంటలతో అడుగు పెట్టడానికి లేకుండా వున్నాయి. మునిసిపాలిటీవారి నడిగితే డబ్బు లేదంటారు సిబ్బంది జీతాలకేడబ్బు బాలడం లేదంటారు. అ మాత్రానికి మునిసిపాలిటీ అని ఒకటెందుకు?

## కందుకూరు కాలేజి

అంతర్విశ్వవిద్యాలయాల అటలపోటీల్లో యస్. వి. యూ వర్సిటీ టీమ్‌లో అటగాళ్ళుగా కందుకూరు కాలేజి విద్యార్థులు నలుగురు సెలక్టయ్యారు. యస్ సుబ్బారావు వాలీబాల్ టీమకు, ఖా. వ్యసన్న కుమార్, యస్. కె. రసూల్, పి వర సింహారావు బ్యాట్ మింటన్ టీమకు యెన్నికయ్యారు. కందుకూరుకాలేజి చదువుల్లోనేగాక, అటల్లోనూ ముందుకు వచ్చింది.

---

## వారం...వారం

(3 వ పేజీకొరవ)

పార్లమెంట్ ఎన్నికలలో కండ్లుమూసుకుని ఇనం ఓట్ చేస్తారు. అభ్యర్థుల చరిత్రలోకి వారు పోరేరు. చరిత్రను వారెయగు దురు. ఐనా అసలైన అభ్యర్థి వ్యక్తిగత మంత్రే గనక అంతా ఆమె దక్కచేస్తుం దనకున్నారు.

ఈసారికూడా అంతేనా? అంతనమ్మకం హైకమాండ్ వారికిలేదు. అందుకే అభ్యర్థు లను గర్జయించే కమిటీలను బేశమంతటా మార్చేస్తున్నారు. మనము ఎవరమూ వూహించనిరీతిగా కమిటీ నిర్మాణం కాబోతున్నది; ఈ పాటికి అయిపోయిందేమో కూడా!

రాడికల్స్ అడిగినన్ని స్థానాలు మాత్రం రావని ఢిల్లీనుంది వచ్చిన వృత్తాంతం. రాడికల్ అల్పసంఖ్యాకులు రాడికల్‌గాక– కన్సర్వేటివ్‌గాక వుండేవారుగావుంటే బరంపోడ్డిస్తా:?

కన్సర్వేటివులు ఇందిరాపెండెంటుగా నిల్చారా? గిల్చి నెగ్గి మళ్ళీ లొవలికిరారా?

ఇప్పటికిమాత్రం ఇందిరాకాంగ్రెసు నెదిరించి దలదినట్టు ఎవరూ అనడంలేదు. మంత్యోద్యుక్తులై వున్నారు. కాని ఎన్నికలు సమీపించేసమయానికి సంకస్సులెవరైనా, స్థానభ్రష్టులెవరైనా సాహసిస్తారా?

ఇందిరా కాంగ్రెస్ తత్వం ఏవిటో, మున్ముందు ఆ పార్టీ పేరాన్ని ఎక్కడకు తీసుకపోతుందో ఎవరికీ తెలియదు. ఎవరికీ చెప్పరు. చెప్పనవసరంలేదనే భావం కాబోలు!

సారస్యతంలేదు, కార్యాలయాలలో అలికిడిలేదు, వ్యూహాలలో సూ సంచలనం లేదు. సామాన్య వ్యూహాలలో వ్యూహాచ మంత్రిపై ఒక విశ్వాసం వున్నది. అవిశ్వాసమే దేశాన్ని రక్షిస్తుందా?

వీమో అంతా అగమ్యగోచరం.

' ' '

ఇందిరా కాంగ్రెస్‌పార్టీ సోషలిజం కోరితే, సోషలిస్టు ఘోరం దేనికో?– అనే విమర్శ బయలుదేరింది. మహారాష్ట్రలో ఘోరంవాటికీ, వ్యతుర్వంవారికీ పూర్వణ వచ్చింది.

ఇప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (వ్యతుర్వానికి సమీపం) విడేండ్లనాటిదని, అప్పుడేర్పడిన పార్లమెంటరీబోర్డు రేపటి ఎన్నికలకు అభ్యర్థులను ఎంపికచేయడం హాస్యాస్పదమని ఘోరంవారన్నారు. అవినీతులకు, వంచినులకు ఎక్కువగా ప్రాతినిధ్యమిచ్చి మహారాష్ట్ర అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీని కొత్తగా నిర్మించవలెనని వారి వాదం.

చవాణ్ నాయకత్వం, వి. పి. నాయక్ ముఖ్యమంత్రిత్వం రెండూ కరిగిపోయేట్లు వున్నవి. సమయానికి ఘోరం సభలకు పోరై చవాణ్ తట్టుకున్నాడుగాని నాయక్ తట్టుకోలేడు.

ఎన్నికలైన తర్వాత రెండేండ్లవరకు నాయక్ ముఖ్యమంత్రిగావుండి, పిమ్మట మరాఠవాడా యస్. ఆర్. చవాణ్ (ఇప్పుడాయన ఒకమంత్రి, కాబో సిఐపాడుదల) కావలెనని, ఆ పిమ్మట పశ్చిమ మహారాష్ట్ర నుంది ముఖ్యమంత్రి రావలెనని నాయక్ అనుయాయులంటున్నారు. కాని పశ్చిమ మహారాష్ట్రవారు అంతవరకు వేచివుండ దలచుకోలేదు. బొంబైనగరం ఆ ప్రాంతంలోది గనక బొంబై నాయకుడొకడు ఈ ఎన్నికలు కాగానే ముఖ్యమంత్రి కావలెనని పశ్చిమ మహారాష్ట్రుల అభిమతం.

మొత్తాన మహారాష్ట్రలో ఘోరం మున్ముందు కాంగ్రెస్ పాలసీను, కార్యక్రమాలను నడిపించేదిగానూ, సమ్మతైన రాడికల్ వ్యక్తులను ఎదవులకు నూదించేదిగానూ వున్నదని తెలుస్తున్నది.

ఈ పరిస్థితిలో మహారాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ, సోషలిస్ట్ ఘోరం పరస్పరం అనుగుణంగా నడవడానికి ప్రయత్నించక తప్పదు. ఈ లోగా మర్షణలు చర్యకువచ్చి సమస్యలు పరిష్కారం కావలెను. కొద్దిగానో, గొప్పగానో, అన్ని రాష్ట్రాలలోనూ ఇంతే కాబోలుంటేమో?

---

# గానకోకిల జానకి-
## మూడు అవార్డులను పొందింది;
## 14 భాషలలో 3500 పాటలుపాడింది!

జానకి చక్కగా పాడుతుందనటం న్యూస్ కాదు. అది విశేషమూకాదు. అసలు విశేషమేమంటే 1970 వ సంవత్సరంలో ఆమె ఉత్తమగాయనిగా మూడు బహుమతులను పొందటం. మళయాళ చిత్ర రంగంలో అవార్డును కేరళ ముఖ్యమంత్రి అచ్యుతమీనన్, తమిళ రంగంలో అవార్డును తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి చేతులమీదుగా జానకి అందుకుంది. మద్రాసు ఫిలిం ఫాన్స్ వారి అవార్డుమూడోది.

పధ్నాలుగు భాషల్లో ఆమె ఇంతవరకూ మూడువేల అయిదు వందల పాటలు పాడింది. ఇది మరీ విశేషం! విదేశాల్లో కూడా మన సంగీత సాహిత్యాలను ఆమె వినిపించే అవకాశం ప్రభుత్వం కలిగిస్తే ఎంతైనా సంతోషం.

ఘంటసాల యిటీవలనే విదేశయాత్ర చేసివచ్చారు. గానకోకిలలాంటి జానకికూడా విదేశ యాత్ర చేసివస్తే తెలుగువాడు గర్విస్తాడు!

### నిజంచెబితే నమ్మరు!

హైదరాబాద్ అజంతాస్టుడియోలో కృష్ణ చిత్రవారు నిర్మిస్తున్న చిత్రంపేరు యిది. ఇప్పటికి పదిరీళ్ళ చిత్రం పూర్తి అయింది. ఇందులో హరనాథ్ ద్విపాత్రాభినయం విశేషం. దేవిక, విజయశ్రీ ముఖ్య పాత్రలు ధరిస్తున్నారు. శ్రీవిద్య, ప్రమీల, టి. వి. ఖాను, విజయరేఖ, శ్రీనివాస్, సతీష్ అనే కొత్తతారలు పరిచయం కాబోతున్నారు.

ప్రముఖ హిందీ సంగీత దర్శకుడు సి. రామచంద్ర యీ చిత్రానికి ఆరు పాటలు కూర్చారు. రాజేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి గౌతమ్ మాటలు రాశారు. టి. కె. రెడ్డి నిర్మాత.

### తుకారాంగా నాగేశ్వరరావు

అంజలీ పిక్చర్స్ ఎన్నో వాక్సాఫీసు చిత్రాల్ని నిర్మించింది. ఆసంస్థ ద్వారా ఆదినారాయణరావుగారు అమరగానాన్ని అందించారు. ఆయన హిందీచిత్రం 'ఫూలౌంకే సేజ్' చిత్రాన్ని నిర్మించి దెబ్బతినటమేకాక, అంజలీ పిక్చర్స్ సంస్థనే మూసేయవలసివచ్చింది. ఇదంతా జరిగి ఏడేళ్ళయింది.

ఇప్పుడు ఏన్నాళ్ళ తని విరగడయింది. మళ్లీ అంజలీపిక్చర్స్ తలెత్తింది. అయితే- చిన్నిబ్రదర్స్‌కూడా అందులో భాగస్వాములైనందువల్ల అంజలీపిక్చర్స్ కంబైన్స్ పేరున 'తుకారాం' చిత్ర నిర్మాణంలో వున్నారు. తుకారాంగా నాగేశ్వరరావు నటించేందుకు అంగీకరించారు. ఆయనఅంగీకరించటమేమిటి;అసలు ఈ చిత్రాన్ని అంజలీపిక్చర్స్ చేనరులో తీయవలసిందని ప్రోత్సహించిందే ఆయన.

నాగేశ్వరావునుండి ఆ మాట రావటమే తడవుగా, ఆదినారాయణరావుగారు వి. మధుసూదనరావును దర్శకుడుగా, ఆత్రేయను రచయితగా నియమించి కథాకార్యక్రమంలో వున్నారు.

అంజలీదేవి జిజియాబాయిగా నటించే యీ చిత్రానికి, సంగీతదర్శకుడు,నిర్మాత ఆదినారాయణరావు. వచ్చే సంవత్సరం ఏప్రెల్ నెలలో హైదరాబాద్‌లో షూటింగ్ ప్రారంభమవుతుంది.

నాగేశ్వరరావును భక్తుడి వేషంలో చూసి చాలాకాలమైంది. అలనాటి విష్ణుపంత్ పగ్నిస్‌ను, సి. ఎస్. ఆర్. ను మరిపించేట్లుగా నాగేశ్వరావు నటించగలరనే ఆశిద్దాం.

### హైదరాబాదులో ఇంగ్లీషు చిత్రం!

విశ్వచిత్రవారి సినిమాస్కోప్, కలర్ ఇంగ్లీషు చిత్రం 'విశ్వధర్మ' గౌతమబుద్ధుని జీవితం బౌద్ధమత సిద్ధాంతాలపైన రూపొందించబడుతుంది.

డిసెంబరు 3 తేదీన హైదరాబాద్‌లోని అజంతా స్టుడియోలో సిలోన్ మహాబోధి డైరెక్టర్ డాక్టర్ ఇ. నందీశ్వరన్ ఈ చిత్ర రూపకల్పనకు అన్నివిధాలా సహకరిస్తూ తమ ఆశీస్సులు అందచేస్తున్నారు. జి. రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తయారవబోతున్న ఈ చిత్రాన్ని ఆరు నెల్లో పూర్తి చేయాలని ఆరాన సంకల్పం.

బుద్ధ, ఉపగుప్త, పాత్రలను షేక్స్‌పియర్ సొసైటీనుంచి నటుల్ని ఎన్నుకుంటున్నారు. ఆమ్రపాలి, వాసవదత్త పాత్రలకు విజయశ్రీ, శ్రీవిద్య ఎన్నుకోబడ్డారు.

హైదరాబాద్‌లో నెలకొల్పనున్న బుద్ధవిహార్‌కు అజంతా స్టుడియో అధిపతులు వారి తల్లిగారి జ్ఞాపకార్థంగా ఆమె పేరిట స్థలాన్ని దానమిచ్చారు. ఈ బౌద్ధవిహారానికి శంకుస్థాపనకూడా అదేముహూర్తంలో జరపడానికి భారీఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు రామకృష్ణారెడ్డి.



కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్‌నుండి అవార్డునుఅందుకొంటున్న శ్రీమతి జానకి

చిత్రసమీక్ష

# పవిత్రహృదయాలు
## అసలు కథను గుమ్మడి, జమునలమీద నడిపివుంటే బాగుండేది!

ఎన్. టి. ఆర్. నటించిన 'పవిత్ర హృదయాలు' చిత్రాన్ని ఈమధ్య చూశాను. ఈ చిత్రానికి కథను రాసింది నిర్మాత సి. ఎస్. రాజు. అయితే గుమ్మడి, జమునల పాత్ర పోషణల్లో కొన్ని బెంగాలీ కథల ఛాయలు కనిపిస్తాయి. చిత్రం తొలిభాగం 'పెంకుటిల్లు' నవలను గుర్తుకు తెస్తుంది. ఈ విధంగా నడిచిన కథ అతుకుల బొంతగానే తయారైంది. పైగా కథానాయకుని పాత్ర పోషణ సరిగాలేదు. అంతర్జాతీయ ఖ్యాతిని గడించిన ఒక గాయకుడు బృందావన్ గార్డెన్స్‌లో భంగ్రా డ్యాన్స్ చేయటం హాస్యాస్పదంగా ఉండటమేకాక, కమ్మని ఆ పాట పిక్చరైజేషన్‌కూడా దెబ్బతింది. అదేపాటలో 'సిగ్గేస్తుందీ' అని పాడుతూ చంద్రకళ సిగ్గును అభినయించకుండా గంతులువేయటం హాస్యాస్పదంగా ఉంది. ఇలాంటి లోపాలు చాలావున్నాయి.

అసలు కథను గుమ్మడి, జమునల మీద నడిపివుంటే చాలాబాగుండేది. ఉత్తమ

—కొరవ 10 వ పేజీలో

### కొత్త అమ్మాయి కావాలి

తెలుగు సినిమా రంగంలో అమ్మాయిలకు కొరతలేదు. మరీ యిటీవల రోజుల్లో అమ్మాయిలు— అందగత్తెలు, నెరజాణగత్తెలు, నాట్యగత్తెలు – తెగ పుట్టుకొస్తున్నారు. అయినా కొత్త అమ్మాయిలకు పిలుపు వస్తూనేవుంది. నిర్మాత యిూ. యిూ. భట్ ఉమా ప్రొడక్షన్స్ బ్యానర్ క్రింద నిర్మించబోతున్న ఈస్ట్‌మన్ కలర్ జేమ్స్‌బాండ్ మార్కు చిత్రంలో నాయికగా కొత్త అమ్మాయిని పరిచయం చేయాలను కొంటున్నాడు. ఆ చిత్రంలో యస్వీరంగారావు, కృష్ణ, జ్యోతిలక్ష్మి, విజయశ్రీ, జయకుమారినటిస్తారు.దర్శకుడు కె.ఎస్. ఆర్. దాసు.

# ప్రశ్నోత్తరావళి

**ఎం. మునిరత్నం పొదలకూరు**

ప్ర: 'భక్తప్రహ్లాద'లో రోజారమణి నా 'రామాలయం'లో నటించింది?

జ: అవును.

**రంగా కృష్ణమూర్తి కావలి**

ప్ర: లారెల్, హార్డీ జంటలాగా పద్మనాభం, రాజబాబు జంటతో చిత్రాలు తీస్తే ఎలా వుంటుంది?

జ: బాగానే వుంటుంది.

**మస్తాన్ నార్త రాజుపాళెం**

ప్ర: రవీంద్రా ఆర్ట్ పిక్చర్స్ కలర్ చిత్రం 'ధర్మపుత్రుడు'లో హీరో నాగేశ్వరరావా, శోభన్‌బాబా?

జ: నాగేశ్వరరావు హీరో. శోభన్‌బాబు ఆ చిత్రంలో లేరు. కృష్ణ నటిస్తున్నారు.

**టి. రామారావు జోగిపేట**

ప్ర: కొన్ని చిత్రాల్లో రికార్డు చేసిన అన్ని పాటలూ వుండటంలేదు. కారణం చెప్పారా?

జ: పాటలు రికార్డు చేయడం, గ్రామఫోను కంపెనీ వారికి యివ్వడం చిత్రం విడుదలకు ముందే జరిగిపోతుంది. తీరా చిత్రం పూర్తయ్యేప్పటికి ఆ పాటకు తావులేకపోవడమో, అనవసరం కావటమో, సెన్సార్ ఆక్షేపణతో జరిగి, మిగిలి పోతుంటాయి.

**ఇ. సుబ్రహ్మణ్యం అరవపాళెం**

ప్ర: 'మోసగాళ్ళకు మోసగాడు'లో బొడ్డ పాటిని కే. కే. అన్నారు. ఆయన ఆ సినిమాలో తుపాకీల ప్రమదానికి గురై చనిపోయాడా?

జ: ఆ సినిమాలో ప్రమాదమేమీ జరుగలేదు. ఆయన ఆ తర్వాత జబ్బుచేసి చనిపోయాడు.

**పి.సి. కోటయ్య జగదేవిపేట**

ప్ర: పవిత్రమైన రామాలయంలో పదిమందికి వుపయోగించే ఉద్ధరిణతో పూజారి తీర్థం తీసుకొని, స్పృహకోల్పోయిన జమున నోట్లో పోస్తాడు. అట్లా ఎంగిలి చేయడం సబబా?

జ: ఉద్ధరిణ కన్నా పవిత్రమైనది దానికి జీవితం. ఆమెను రక్షించడంలో పూజారి తనను తానే మరచిపోయి వుంటాడు!

**వి. రామచందర్ కలువాయి**

ప్ర: 'బొమ్మబొరుసా' విజయవంతం కావటానికి నిజమైన కారణం వివరిస్తారా?

జ: కథావస్తువు. ఏమీ లేని ఒక అతడి, అల్లుడు డబ్బులో వచ్చిన అహంకారాన్ని, మరో అల్లుడు అణగార్చిన విధానాన్ని ప్రజలు హర్షించారు – ఘోంత అసహజంగావున్నా!

**ఆనంద్ ఏంజమూరు**

ప్ర: 'దసరాబుల్లోడు' 260 దినోత్సవానికి తిరుపతి విచ్చేసిన నాగేశ్వరరావుపై ప్రజలు చెప్పు వర్షం కురిపించారట. ఎంత దురవస్థ?

జ: నాగేశ్వరరావు తప్పేముంది? మిగతా వారు ఆయనమాటలు చెవినపెట్టివుంటే ఆ రభస అంతగా జరిగేదికాదు. ఇక అల్లరిచేయాలని మాత్రమే వచ్చినవారిని యెట్లా అదుపులో పెట్టగలరు?

**యం. ఈశ్వరయ్య పీరంపల్లి**

ప్ర: 'నిజంచెబితే నమ్మరు' యెంతవరకూ వచ్చింది? సంగీత దర్శకుడు యెవరు?

జ: హైదరాబాద్ అజంతా స్టుడియోలో షూటింగ్ జరుగుతూంది. దాదాపు సగం చిత్రం పూర్తయింది. సంగీతం సి. రామచంద్ర – ప్రఖ్యాత హిందీ సంగీత దర్శకుడు.

**అవుల నాగేశ్వరరావు నెల్లూరు**

ప్ర: 'ప్రేమనగర్'లో మొదట విమానం నుండి దిగిన వ్యక్తి నిర్మాత రామా

—కొరవ 10 వ పేజీలో

ప్రశ్నోత్తరాలు

పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలె

కొలను బ్రహ్మానందరావు,
7–నాగేశ్వరరావు రోడ్డు,
టి. నగర్,మద్రాసు—17.


నిమిషాలలో మాయమయిన జలుబు!



అమృతాంజనం




అమృతాంజనం 10 రోగాలు కలిసినది.
నొప్పులను, జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్

నొప్పులకు, జలుబులకు
బాలాజీ బ్రాండు
బామాయిలును
ఎల్లప్పుడు వాడండి.
అన్ని ఫ్యాన్సీషాపులలోను
దొరకును.

మద్రాసులో
మీకు సుఖం
★
నెల్లూరు రుచులతో భోజనం,
నెల్లూరు పరిచయస్తులు,
నెల్లూరి మర్యాద,
అంతా నెల్లూరు వాతావరణం
★
దయచేసి
విడిది చేయండి
హోటల్ నవయుగ
బోర్డింగ్ & లాడ్జింగ్
1 బిషప్ అవెన్యూ రోడ్డు
మైలాపూరు
మద్రాసు-4.
టెలిఫోన్: 76 64.

చీరాల డి॥ ము॥ కోర్టులో
O. S, No. 278 of 1971
గాదంశెట్టి సత్యనారాయణ —వాది.
1. తులాబందుల రామకృష్ణారావు వగైరాలు —ప్రతివాదులు.
To.
1. తులాబందుల రామకృష్ణారావు S/O సూర్యనారాయణ 2. తులాబందుల సూర్యనారాయణ S/O కృష్ణయ్య 3. తులాబందుల బాలకృష్ణ S/O సూర్యనారాయణ

ఈ నెంబరున వాది దావాలో కోరివుండు పరిహారములకు డిక్రీ యిప్పించమని మీపైన దావా దాఖలు చేసినందుకు నోటీసు నిమిత్తం 29-12-71 తేదికి వాయిదా వేసియున్నారు. వాయిదారోజు పగలు 11 గంటలకు యీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
—శేగు బాలయ్య. వాది అడ్వకేటు.

జమీన్ రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు. 15-00 |
| 6 మాసములకు | రు. 8-00 |
| విడిప్రతి | రు. 0-30 |




ఆరోగ్య, అనారోగ్య పరిస్థితులలో
లోధ్ర
మహిళలు ఆధారపడునది
ఆరోగ్య సౌభాగ్యములకు
70 సంవత్సరముల పైగా ప్రసిద్ధికెక్కినది.
కేసరి కుటీరం
(ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

# మూర్తిరాజు

(3 వ పేజీ కొరవ)

దంపతులు జయప్రకాశ్‌తో తమ భవనాన్నే విరాళంగా యిచ్చివేస్తామని, ఏదైనా ప్రజాహిత కార్యక్రమానికి వినియోగించమని జయప్రకాశ్‌తో అన్నారు. అందు కాయన ఆశ్చర్య చకితులై "అంత పెద్ద విరాళాన్ని నేను భరించలేను. నాకువద్దు" అన్నారు. ఈ విషయం ఆంధ్ర సర్వోదయ మండలి అధ్యక్షుడు ప్రభాకర్‌జీయే ఒక సభలో వెల్లడి చేశారు. దీన్నిబట్టి 8 లక్షల ఆస్తిని ప్రజలకు ధారపోసిన మూర్తిరాజు ఓత్త శుద్ధిని శంకించడం సబబు కాదని తేల్తుంది.

ఇంకొక ఆరోపణ — ప్రభుత్వం నుండి కౌలుకు 500 ఎకరాలు తీసికొన్నారని, స్టేటుబ్యాంకు నుండి 5 లక్షలు ఋణం తీసికొన్నారని, ఇంతవరకు అ బాకీ తీర్చలేదని. కొల్లేరులో కొంత భూమిని కౌలుకు తీసికొన్న మాట నిజం. కాని అది ఆ ప్రాంతపు హరిజనులు, పల్లెవారు మొదలైన వారిచే సహకార పద్ధతిని వ్యవసాయం చేయిస్తున్న సంగతి ఆప్రాంతీయు లందరూ యెరిగిన సత్యం. ఈ కౌలుకూడా రహస్యంగా తీసికొన్నదికాదు; దురాక్రమణ కాదు. స్టేటుబ్యాంకు నుండి మూర్తిరాజుగారు తన స్వంత బాధ్యతపై, తన ఆస్తిపాస్తుల హామీపై ఋణం తీసికొన్నందుకు ఎవరూ తప్పుపట్టే అవకాశం లభ్యించడం లేదు. అందరి లాగానే, చట్టబద్ధంగా స్టేటుబ్యాంకు ఋణం తీసికోవడం నేరమెట్లా అవుతుంది? పైగా, మూర్తిరాజు సహకార వ్యవసాయానికి కౌలుకు తీసికొన్న భూమి వల్ల ఆయనకు ప్రతి ఏడూ 3 లక్షలు నష్టం వస్తూవుంది.

మూర్తిరాజు తన తండ్రి బాపిరాజుగారి పేరిట ఒక ధర్మ సంస్థ స్థాపించి, దాని తరఫున షుమారు 60 ఉన్నత పాఠశాలలు, 3 జూనియర్ కళాశాలలు, 3 ఓరియంటల్ కళాశాలలు, మరికొన్ని సంస్థలు నిర్వహిస్తున్నారు. వీరు నడుపుతున్న హైస్కూళ్లలో పదిహేడింటికి ప్రభుత్వం నుండి గత రెండేళ్లుగా గ్రాంట్లు రావడం లేదు. మూడు జూనియర్ కళాశాలలను 5 ఏళ్ళ వరకు ప్రభుత్వం నుండి యేలాంటి గ్రాంట్లు ఆశించని పద్ధతిలో నడిపే ఒప్పందం మీద ప్రభుత్వం వాటికి అనుమతి నిచ్చింది. ఇవిగాక మరొక మూడు జూనియర్ కాలేజీలకుకూడా ప్రభుత్వం గ్రాంట్లు యివ్వడం లేదు. వీటినన్నిటినీ మూర్తిరాజు అధిక వ్యయ ప్రయాసలకు లోనై, స్వంత ధనాన్ని వెచ్చించి నడుపుతున్నారు. ప్రతి నెలా యీ సంస్థల తాలూకు జీతాల బిల్లు సుమారు లక్ష 70 వేల రూపాయలైతే, ప్రభుత్వం నుండి వచ్చేది లక్ష 17 వేలు మాత్రమే. అంటే ప్రతి నెలా మూర్తిరాజుగారు అప్పో సొప్పో చేసి 53 వేలు తానుగా పెట్టుకొంటున్నారన్నమాట. ఇదికూడా అందరూ ఎరిగిన సంగతే, అయినా విమర్శకులు పత్రికల ద్వారా 'బాపిరాజు ట్రస్టు పేరుతో గొలుసుకట్టుగా విద్యా సంస్థలు నడపడం వారి వ్యాపారం' అని ప్రకటించడం అనుచితం. ఇది కేవలం ప్రజలను తప్పుదారి పట్టించడమే అవుతుంది.

మరొక విమర్శ — ఏలూరు సెయింట్ థెరిసిస్ కాలేజీకి వంద ఎకరాల స్థలం వుచితంగా యిచ్చి, ఆ తర్వాత ఆ స్థలం బాగు చేసేందుకు వారినుండి ప్రతి నెలా 30 వేల రూపాయలు మూర్తిరాజు తీసుకొంటున్నారని! ఇదికూడా సత్యదూరమే.

మూర్తిరాజుగారికి, ఆయనతండ్రి ఇచ్చిన 1800 ఎకరాల్లో ఈనాడు ఆయనకు వున్నది 180 ఎకరాలు మాత్రమే! తన ఆస్తిని, తన సొమ్మును ఖర్చుపెట్టి ప్రజాహిత కార్యాలు చేశారేగాని, ప్రజలను దోచుకొని, ప్రభుత్వాన్ని మోసగించి ఆయన మెక్కలేదు. ప్రజారంగంలో వున్నవారు స్వల్ప వ్యవధిలోనే పదులను వేలు, లక్షలు చేయడం మనం ఒక్కొక్కరా చూస్తున్నాము మూర్తిరాజుగారికి లక్షలకొలది ఋణాలు వున్నాయి; తరుగుతూవున్నాయి. ప్రజాసేవవల్ల ఆయన వ్యక్తిగతంగా నష్టపోయాడేగాని, లాభపడలేదు.

కొంతకాలం క్రితం మూర్తిరాజుకు పశ్చిమగోదావరిజిల్లా కమ్యూనిస్టు ప్రముఖులొకరు వ్రాసిన ఉత్తరంలోని వాక్యాలు యిక్కడ పేర్కొనడం అప్రస్తుతంకాదు—

"నేను మీకు దూరంలో వుండడంచేత యిన్నాళ్ళు మీ త్యాగాన్ని చూడలేక పోయాను. పైగా చాలాకాలంగా మిమ్మల్ని బ్లాక్ పిక్చరుగా చూపే పార్టీలో వున్నాను. అందుకే మిమ్మల్ని, మీ త్యాగాన్ని యిన్నాళ్ళు చూడలేకపోయాను".

— ఈ మాట నుబట్టి మూర్తిరాజుగారి సేవాజీవితం యెంత నిర్మలమైందో, యెంత త్యాగపూరితమైందో అర్థం చేసికోవచ్చు.

ఈ ఆరోపణలు చేసినవారు, మూర్తిరాజు పశ్చిమ గోదావరి జిల్లాలో రాజకీయంగా రెండు బలమైన వర్గాలకు ప్రతినిధులు. మూర్తిరాజు మంత్రి కావడంతో జిల్లాలో తమ వర్గం బలహీన పడుతుందేమో నన్న కలవరం ప్రత్యర్థుల్లో కలిగింది. వీరు మొదటినుండి మూర్తిరాజు ప్రజాహిత కార్యాలకు అడ్డుతగులుతూనే వున్నారు. లోగడ వీరు ముఖ్యమంత్రి వద్దకు వెళ్ళి, మూర్తిరాజు విద్యా సంస్థలకు గ్రాంట్లు యివ్వవద్దని మొరపెట్టుకొని వున్నారు; గ్రాంట్లు ఆపుచేయించి వున్నారు.

వర్గ వైషమ్యాలు, విభేదాలు రాజకీయాల్లో క్రొత్తకాదు. కాని రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి వ్యక్తిగత విమర్శలకు దిగడం సమంజసంకాదు. పైగా మూర్తిరాజు సచ్ఛీలతనుకూడా యీ రొంపిలోకి తీసుకరావడం మానవతా లక్షణంకాదు.

మంచి జరుగుతుంటే అందుకు సహకరించవలసినదిపోయి, వ్యక్తిగత స్పర్ధతో విమర్శలకు, ఆరోపణలకు దిగడం ఆరోగ్యకరమైన వైఖరికాదు. ఈ వైఖరిని ప్రజలు, పత్రికలు ఖండించాల్సిన అవసరముంది.

—ఒక పరిశీలకుడు.

## లోకవృత్తం

(3 వ పేజీకొరవ)

లేని రీతిగా వికసించేవి. వందో ఒకవ్వందు వదించి, విస్మరించిన సూతపుష్పాలు, నూరు ఆలోచనలు చర్చకువచ్చి సంఘర్షణలేకుండా వర్ధిల్లేవి.

అప్పుడు రష్యాలో, మిగిలిన పాశ్చాత్య సీమలలో అమెరికాతోసహా సహజీవనం గల సోషలిస్టు శక్తులు వుండేవి. ఎర్రటి సీమలో కమ్యూనిజం గిరిదాటని అభిప్రాయ భేదాలతో సాగిపోయే విధానం వుండేది; హంగరీ, జెకోస్లోవేకియాల పోరకలి అసంభవమయ్యేది. ఇతర సీమలలో సోషలిజం—కన్సర్వేటిజం రెంటికీ చెందిన శక్తులు సిద్ధాంతరీత్యా స్వీకరించినా సోషలిజం ఆశయాలు పైచేయిగానే వుండేవి.

దీనిప్రకారం తృతీయ ప్రపంచమైన పదేసి ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికాలలో మెక్సికోవంటి, భారతదేశం రాజ్యాలెక్కువగా పైకివచ్చేవి; అక్కడక్కడా క్యూబా, చిలీ వంటి ఎర్రటిసీమలు కొన్ని వుండేవి. షేహెవారా ప్రబోధించిన విప్లవాన్యమానికి రూపురేఖలు వేరుగావుండేవి. ఫ్రాన్సులో వచ్చిన కోహిన్‌బెండిట్ తిరుగుబాటు (యువజనుల మహోత్సవం) సఫలమయ్యేది, రాజ్యసమ్మతమయ్యేది!

చూడండి. ఒక పెద్ద తప్పు ఎన్ని విపత్తులకు దారితీసిందో? మనదేశంలో విభజన, ఇర్లాండులో కలహం ఏవిధంగా ఈ రెండు దేశాలను చంపుకతింటున్నవో చూస్తున్నాంగిదా?

సరే ■ చైనా ప్రస్తుతం వదిలి, అమెరికా — రష్యాల సంగతి చూదాం. ప్రక్కనుంచే షేక్ ముజీబుర్ రహమాను సాహెబును వదిలి, ఏదో విధంగా బాంగ్లాప్రజల కోర్కె తీర్చి పరువు కాపాడుకోవయ్యా, యాహ్యా! — అని అమెరికా అధ్యక్షుడు నిగ్సన్ ప్రాధేయపడినాడు. భారతదేశంతో స్పెషల్ సంబంధం తనకు తప్పనిసరి అని విశ్వసించిన రష్యా పాక్ నియంత దుశ్చర్యను ప్రతిరోజూ ఏదో విధంగా ఖండిస్తూ, బాంగ్లాప్రజల కోర్కె తీర్చి సమాధాన పడడమే యాహ్యాకు క్షేమమని అన్నది.

మూడు రాజ్యాలు — మూడు దారులు. మూటితో మనకు సంబంధం తప్పదు. రష్యాతో స్పెషల్ సంబంధం, అమెరికాతో నల్-సంబంధం, చైనాతో సరసమైన వ్యవర్తన.

మొత్తాన బాంగ్లాదేశ్ విప్లవం రానే వచ్చిందిగనీ అందరి రంగులు తెలిసిపోయినవి. ద్విజాతి సిద్ధాంతాన్ని, హిందూరాష్ట్ర వాదాన్ని తుత్తునియలుచేసింది. ఒక వెలుగు కొత్తగా వెలిగించింది.

—

## కీటకాలు

(4 వ పేజీకొరవ)

ప్రాంతములలో ఈ రకములను పండించాలి. ఇటీవల కేంద్ర వరి పరిశోధనా సంస్థలో డిడి—136 అనే పేరుతో పిలువబడే పరోక్షజీవి జన కీటకములు వృద్ధి చేయబడినాయి. ఈ కీటకములు కాండమును దొలిచే పురుగులపై దాడిచేసి వాటిని నాశనము చేస్తాయి. ఈ కీటకముల సహాయముతో కాండమును దొలిచే పురుగులను అరికట్టే పద్ధతికూడా అమలులోనికి వస్తూంది.

పైన పేర్కొనిన పద్ధతులలో ఆయా ప్రాంతములకు అనవైన పద్ధతులను అవలంబించి కాండమును దొలిచే పురుగు బారి నుండి వరిపంటను రక్షించ వచ్చును.

—

## చిత్రసమీక్ష

(9 వ పేజీకొరవ)

చిత్రంగానైనా ఉండేది. అలా కాకుండా, అంతర్జాతీయ ఖ్యాతిని గడించిన హీరో చేత స్టంట్లు, మారువేషాలతో నింపి మామూలు బాక్సాఫీసు ఫార్ములా చిత్రంగా తయారు చేశారు.

చిత్రంలో చెప్పుకోదగ్గ నటనను చూపింది గుమ్మడి, జమున. గుమ్మడి ఇంత ఉత్తమ నటనను ప్రదర్శించిన చిత్రం యిటీవల రాలేదు.

ఈ చిత్రంలో టాప్ చలపతిరావు సంగీతం. ఇంత కమనీయమైన సంగీతాన్ని ఆయనింత వరకూ అందించలేదు. ప్రతి పాటా చాలాబాగుంది. కాని ఒక్క గుమ్మడి బోటు పాట మినహా ఏ ఒక్కటీ పిక్చరైజేషన సరిగా లేనందువల్ల రాణించలేక పోయాయి.

### "శ్రీమహావిష్ణు మహిమ"

శ్రీనివాసా కంబైన్స్ వారి డబ్బింగ్ చిత్రాన్ని చూశాను. చిత్రం రంగుల్లోఉంది. శివాజిగణేశన్, నాగేష్, కె. ఆర్. విజయ, జానకి, పద్మిని, రాజసులోచన మొదలైన ప్రసిద్ధ తారాగణం ఉంది.

ఈ చిత్రంలో మూడు కథలున్నాయి. మూడు పాత్రలనూ శివాజిగణేశన ధరించాడు. ఒక్కోదానిలో కె. ఆర్. విజయ, జానకి పద్మిని హీరోయిన్స్‌గా నటించారు.

మొదటి కథ ఆండాళ్ చరిత్ర. రెండోది దొళదేశపు దగాధ. తిక్కధ. మూడోది విప్రనారాయణ.

ఈ మూడింటిలోనూ శ్రీ మహావిష్ణువు మహిమ కనిపిస్తుంది.

మొదటి రెండింటిలో శివాజీగణేశన్ బాగానే ఉన్నాడుగాని, విప్రనారాయణుడుగా ఆయన కనిపించేసరికి మన మెదడులో నాగేశ్వరరావే కనిపిస్తాడు. అందుకే శివాజీ నటన నచ్చలేదు.

డబ్బింగు, పాటలూ బాగున్నాయి.

—

## ప్రశ్నోత్తరావళి

(9 వ పేజీకొరవ)

నాయకుడుకదూ?
జ: అవును.

**రఘు — నెల్లూరు**
ప్ర: ఈమధ్య రామారావు నటించిన శ్రీకృష్ణ విజయం, రాజకోట రహస్యం, కొండదంపతులు, శీలిత దళం, రైతుబిడ్డ, అదృష్టజాతకుడు, చిన్ననాటి స్నేహితులలో అధిక విజయం సాధించిన చిత్రం చెప్పగలరా?
జ: చిన్ననాటి స్నేహితులు యింకా నడుస్తూనే వుందిగా! మిగతావాటిలో రైతుబిడ్డ బాగానే వసూలు చేసింది.

**యు. ఆర్. యస్. — చేజర్ల**
ప్ర: బొరుకొట్టించే చిత్రాలనుకూడా గీటురాళ్ళు, మైలురాళ్ళు, పర్వతాలరాళ్లని సినిమా పత్రికలు యెందుకు పొగుడుతాయి?
జ: పొగిడినవారినే అడగండి.

**పి. స్వరాజ్యలక్ష్మి — కందుకూరు**
ప్ర: జమునారాణి మరణించిందని పుకారు పుట్టింది. కాని యిటీవల 'మూగప్రేమ'లో ఆమెపాట విన్నాము. ఆ పుకారు అబద్ధమేకదా?
జ: జమునారాణి సజీవంగానేవుంది.

**పి. అరుణ — కందుకూరు**
ప్ర: ఆర్. నాగేశ్వరరావులాంటి నటుడు మళ్ళీ రాలేదు. ఏమంటారు?
జ: ఎందుకు రాలేదు? ఆయన్ను మించిన వాళ్ళున్నారు.

**పి.వి.ఆర్. రెడ్డి — కలిచేడు**
ప్ర: జగ్గయ్య నిర్మిస్తున్న చిత్రమేది?
జ: యస్. యన్ లాల్ దర్శకత్వంలో నిర్మిస్తున్నాడు. అందులో ఆయన ద్విపాత్రాభినయం.

**ఎం. చెంచురత్నయ్య — పిడూరు**
ప్ర: 'మోసగాళ్ళకు మోసగాడు' ఇంగ్లీషులోకి అనువదిస్తున్నారా? విదేశీయులు ఆదరిస్తారంటారా?
జ: ఆచిత్రం విషయమై కృష్ణ ఇంతవరకూ అదృష్టవంతుడే! ఒక్కొక్కప్పుడు వొక్కోరోజు అదినా డబ్బులొస్తాయిగా!

**నిరంజన్ రెడ్డి — నెల్లూరు**
ప్ర: శ్రీకృష్ణాంజనేయ యుద్ధం యే పురాణంలోనిది?
జ: వుక్కిటి పురాణం. నందమూర్తి సృష్టి మాత్రంకాదు. కాంత సుబ్రహ్మణ్యం నాటకంగా వ్రాశాడు. ఆంధ్రదేశంలో బహుళాదరణ పొందింది. అందుకే తెరకెక్కిస్తున్నారు.

**ఏ. రామచంద్రరావు — నెల్లూరు**
ప్ర: కళాదృష్టిలో 'విజయ' నవలను అత్యంత మనోహర దృశ్య కావ్యంగా రూపొందించిన డి. యల్. నష్టపోయాడా? మళ్ళీ సినిమా తీశడా?
జ: తీసాడుగా - దెబ్బకుదొంగలము రా!

**సాధన — నెల్లూరు**
ప్ర: తమిళ 'దసరాబుల్లోడు'లో శివాజీ పులివేషం అడుగులు తప్ప మిగతా అంతా నాగేశ్వరరావు లాగానే వేస్తాడను కొంటాను- ఏమంటారు?
జ: ఇద్దరిలో ఎవరూ ఎవరికీ తీసిపోరు.

**యన్. ప్రభాకర్ — నెల్లూరు**
ప్ర: 'చిన్ననాటి స్నేహితులు'లో శోభన్‌బాబు తన ప్రేయసి ముందు నేర్పు చూపడం కోసం ఎర్ ఇండియా విమానాన్ని సాంకేతిక వుపయోగించుకొని, ఏరోడ్రోమ్‌లోనే విహారం చేస్తాడు. అది నేరమని, అసంభవమని దర్శకునికి తెలీదా?
జ: నేరమే; అయినా చిత్రీకరణ సొగసుల కోసం అట్లాంటి నేరాలు యెన్నైనా చేస్తారు మన దర్శకులు.

—

# శివారెడ్డి పద్యాలు

### అమెరికా యిన్లాండ్ కవరు

విర్జీనియల్లో పోయిన వారమ్ము యిన్లాండు
కవరు నొకటివచ్చె కవికినాకు
విప్పిచూడ దాన్లో విషయాలు వివరిస్తె
మంచిచెడ్డ తమకు మనవిచేస్త.

అందమైనవూళ్లు అడాదసెలయేళ్లు
చెప్పదగిన స్కూళ్లు గొప్పగొప్ప
వైద్యశాల్లు దాని వైభోగమేమందు
దానిముందు స్వర్గధామమెంత?

వండికూర వెయిలి, ప్రతిరోజు యెగ్గంటి
రేపుమాపుగూడ చేవలంట,
యిండియాలో బ్రదికివుండి లాభంలేదు
అమెరికాకుపోతె హాయి జల్సా!

పాకివాన్కేం ఫస్టానుకానంట,
చాకివాని కెయ్యి రూకలంట
కాని అమెరికాలో బర్రెంతో బమలంతె
అయితె పేరుగొప్ప అంతమటుకె!

విందులారగిస్తు విహరిస్తు వుంటారు
అడమగకుతేడ అమెరికాలో
అక్కడేమిలేదు, ఆ సన్నివేశాలు
వలకరిస్తె వొడలు పులకరించు!

ఎక్కడోదొగాడు ఏగా జనార్దనరెడ్డి
అపర స్వర్గసీమ అమెరికాలో
తాను సంచరిస్తు తన స్వంతహస్తాల్తొ
వ్రాసినాడు బాబు వస్తరాబు!

### జీపు ప్రమాదం

గోపాలరెడ్డిగారికి
జీపు ప్రమాదంలో యెముక విట్టిందని చూ
దా పేపర్లో, దగ్గఱ
దాపాపాయిరాను చేత దమ్మిడిలేదే!

శివుని ఆజ్ఞలేంద చీమని దన్నొచ్చి
ముట్టబోదు, భయద మృత్యుముఖము
నుండి బయటబడితి గండమ్ము గడచింది
అంతెదాలు అబ్బ ఎంతమేలు!

### నెల్లూరు స్టేట్ బ్యాంకు టవును బ్రాంచి తృతీయ వార్షికోత్సవం

కఱవుకాటకాల్లొ కష్టాల్లొనష్టాల్లొ
అప్పునప్పలిస్తు ఆదరిస్తు
వద్దుచేర్చెదీవు, వర్ణింప నీ ప్రజా
సేవ మాకుగాదు స్టేటుబ్యాంకు!

ఆస్తిపాస్తులేవి అక్కర్ల జామీను
పేరుకంతె రైతు కోరినంత
అడిగినంతడబ్బు ఆ దానకర్ణుణ్ణి
శివిని మించితీవు స్టేటుబ్యాంకు!

పాలుబంచుకొంటు ప్రబల కష్టసుఖాల్లొ
ఆదరిస్తు రైతు సోదరుణ్ణి
ప్రగతిపథమునందు పదికాలములపాటు
వరలెదీవు, పొయ్యివస్త సెలవు.

### ఇంతగడ్డు లడ్డు

బావనాయ్న పెళ్లి బహుమానమిచ్చాడు
యింతగడ్డుఁ డ్డు మొత్తకొచ్చి,
కొటికిచూచ దాన్ని కొనవాల్కపైవేసి
వుప్పుబావ ఎట్లొ చప్పరించ!

మొగలివనసపండు, ముంతమామిడిపండు, ...
పాయసమ్ము కాదు పాలకోవ
బావనోళ్ళసొత్తు బలమైనబానిక్కు
అన్నిబాధ్యములకు యౌషధమ్ము!

---

## మాటిక చేరి

(5 వ పేజీకొరవ)

కావు పాతరలనేవి యిప్పటికీ బళ్ళారి జిల్లాలో ప్రముఖంగా వున్నాయట. కూజా ఆకారంలో తొలిచి, అందులో ధాన్యం నిల్వ చేసికొనే ఆచారం యిప్పటికీ వుందట. నిచ్చెన వేసికొని వాటిలోకి దిగుతారని, ధాన్యంతో నింపినతర్వాత బండిచక్రంవేసి మూస్తారని ఆయన చెప్పారు.

రాతిని మచరమనెది క్రీ. శ. 500–800 ప్రాంతంలో జరగుతుండేది గనుక ఈ కావు పాతరలుకూడా అప్పటివే అయి వుండ వచ్చునన్నారు. ప్రక్కనే పెన్న, యెత్తు ప్రదేశం కావడం, డ్రైనేజికి అనుకూలంగా వుండటం – యివన్నీ చూస్తే ఆ ప్రాంతంలో పెద్ద సెటిల్‌మెంట్ వుండి తీరాలన్నారు.

ఆయన అభిప్రాయాల ననుసరించిచూస్తే వెయ్యేళ్ళ క్రితం జన్నవాడ పెద్ద పట్టణమయి వుండాలి. సస్యశ్యామలమైన ప్రాంతమయి వుండాలి. ఆ కావు పాతర్లలో ధాన్యమేగాక, విలువైన నగ నట్రాకూడా దాచిపెట్టుకొనే ఆచారముండట. యుద్ధంవల్లనో, వ్యాధులవల్లనో ఆ ప్రాంత వాసులు వూరు ఖాళీచేసి వెళ్ళిపోయి వుండవచ్చు; అట్లా ఆ ప్రాంతం పాడుబడి వుండవచ్చు–అన్నారాయన.

ఆయన చెప్పిందంతా బాగానేవుంది కానీ కొన్ని సందేహాలు మాత్రం తీరలేదు. అవి వట్టి కావు పాతర్లే అనుకొందాం. మరి వాటిలోకి ధాన్యం దించడం, పైకి తేవడం అంత సుఃళమైన పనిగా కనిపించదు. కూజా ఆకారంలోవున్న రెండవదానిమూతి వెడల్పు 20 అంగుళాలు. కాస్త లావాటి మనిషయితే ఆ మూతిలోనే యిరుక్కపోతాడు; క్రిందికి దిగడం యిబ్బందే! మరి ధాన్యం పైకి తీసుక రావాలంటే ఏ బుట్టో తట్టో వుండాలిగదా! అట్లాంటివి వచ్చేందుకు అవకాశం కల్పించడంలేదు. పైగా మూతి నుండి 54 అంగుళాల పొడవున నేరుగా తొలచబడివుంది. ఆ తర్వాత 47 అం. లు గుండ్రంగా తొలచబడింది. మొత్తంభూమిపై భాగాన్నుండి, అడుగు వరకూ 101 అం. లుంది. ధాన్యమే అయితే దండిగానే పట్టవచ్చు. కానీ దిగడం యెక్కడమే కష్టమైన పనిగాతోస్తుంది. బుట్టలతో ధాన్యం పైకి తేవడం అసంభవమనే చెప్పవచ్చు.

అదీగాక, అవి ధాన్యాగారాలే అయితే ఏదో ఒక రూపంలో కొంతైనా ధాన్యం కనిపించాలిగదా! అలాంటి ఛాయలేమీ లేవు. పైగా వాటిలో దొరికిన వస్తువులకు పాతర్లకు సంబంధమేలేదు. ఊరు ఖాళీ చేస్తూ, ఆ వస్తువులు వాటిలో పారేసి వెళ్ళి వుండవచ్చునటారా పరిశోధకుడు. ద్విముఖం కథ ఏమిటో అంతుపట్టటంలేదు. అది బాగా తవ్వబట్టి, కాడ నగానికి విరిగిపోయివుంది.

ఇంకోమాటఅనుకోవచ్చు–మొదట అవి కావు పాతర్లుగానే వెలిసినా, కాలక్రమేణా పాడుబడిపోయి, ఆ తర్వాత యెప్పుడో ఎవరైనా సాధువులకు జప తపాలు చేసికొనేందుకు వుపకరించి వుంటవా? శాస్త్ర పరిచయంలేని 'లేమ్యాజ'గా ఇట్లా వూహించడమేగాని, ఆధారాలు వుండి కాదు. ఏమైనా పరిశోధకులు కొంచెం తీవ్రంగా పరిశోధించవలసినవిగానే వున్నాయి.

వెయ్యేళ్ళనాటి కావు పాతర్లే అయితే నెల్లూరు జిల్లా చరిత్రలో వొక ముఖ్యమైన అధ్యాయం వెలుగులోకి వచ్చే అవకాశముంది. వెయ్యేళ్ళ క్రితం మంచి నాగరికతకు ఆలవాలమైన పట్టణం అక్కడ వుండిందంటే, అది ఎన్నో కొత్త సంగతులను మనకు చెప్పగలదు. ఏ పట్టణం అది? ఆనాటి స్థితిగతులేమిటి? ఆ పట్టణవాసులు యెందుకు దాన్ని వదలిపెట్టి వెళ్ళిపోవల్సి వచ్చింది? యే యుద్ధం, యే దోపిడి, యే ముట్టడి అందుకు కారణమయ్యింది? లేక యే అంటువ్యాధో భయంకరంగా వ్యాపించడంవల్ల ప్రజలు ప్రాణాలు అరచేత పట్టుకొని పరుగెత్తి వెళ్ళిపోయారా?–ఇవన్నీ పరిశోధకులు తేల్చవలసిన సంగతులు. మన పరిశోధక మహాశయులు కాస్త శ్రద్ధవహిస్తే, మనస్సుంచి పనిచేస్తే యీ జన్నవాడ భూగృహాలు కొత్త చరిత్ర తెస్తాయి; వింత కథలను వెలుగులోకి తెస్తాయి!

★ ★ ★

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ 'తెలుగు సామెతలు' మూడవ యెడిషను ప్రచురించడానికి పూనుకొన్నది. శ్రీ మరుపూరు కోదండ రామరెడ్డి కన్వీనరుగా, డాక్టరు దివాకర్ల వెంకటావధాని, డాక్టరు పి. యశోదారెడ్డిగార్లతో వొక కమిటీ నియమించింది.

ప్రథమ సంకలనం అబంరరగావుంది. ఒక సామెతనే తిప్పింది మళ్ళింది వ్రాసి, సంఖ్య పెంచారేగాని, సమగ్రతను సాధించలేక పోయారు. తర్వాత రెండవ కూర్పు విశ్వనాథ, యశోదారెడ్డి, మరుపూరుగార్ల ఆధ్వర్యంలో జరిగింది. మొదటికూర్పు అబందరను తగ్గింది, కొత్తగా కొన్ని వేల సామెతలను చేర్చారు. ఉరామీగ్గా, పది వేలసామెతలు కూరాయి. ఇప్పుడుమూడవ సారి సంకలనం ప్రారంభించారు. ఇందులో ముఖ్యంగా కావ్యాలనండి సామెతలను సేకరించాలని ప్రయత్నమట. గ్రంథస్థం కాని సామెతలనుకూడా సేకరించి చేరుస్తారు.

సామెతలకు పుట్టిల్లు మనపల్లెసీమలు. జనసామాన్యంనిత్యజీవితంలో కోకొల్లలుగా సామెతలు దొర్లుతుంటాయి. వాటిలో కవిత్వపు పోకడలు, గంభీరమైనభావాన్ని చిన్నమాటల్లో అందంగా పొదగడం మనకు ఆశ్చర్యాని కలిగిస్తుంది. నగ్నంగా, స్వచ్ఛంగావుండే సామెతలను ఛందస్సు చట్రాల్లో బిగించడానికి మన కవులు వాటి నడుము విరగగొడ్తుంటారు. అచ్చ తెనుగు సామెతలను సంస్కృతీకరించి, సహజమైన అందాన్ని రూపుమాపుతుండటం గూడా జరుగుతూంది. అందుకే కావ్యస్థమైన సామెతల అసలురూపం యేమిటో సేకరించి, సంకలనంచేస్తే మేలు!

పోతే, బూతు సామెతలున్నాయి. అవి గ్రంథస్థం కావడానికి అవకాశంలేదు. బూతులతీసేసి, మిగతా సామెతను యథాతథంగా ప్రచురిస్తే బాగుంటుంది లేక బూతులతోనే ప్రచురిస్తే, అవి మళ్ళీ దిగంబర కవిత్వంలాగా, 'దిగంబరసామెతలు'గా తయారవుతాయేమో! ఏమైనా అం. ప్ర. సాహిత్య అకాడమీ యేదో తరుణోపాయం ఆలోచించి, బూతుసామెతలను గూడా సేకరించే ప్రణాళిక చేపట్టాలి.

ఈ సామెతల సేకరణ అన్నది యే ఒకరిద్దరితోనో అయ్యేపనిగాదు పాండిత్యంతో సాధించగలిగేదీకాదు. అందుచేత– నేను పాఠకులకు సూచన యేమిటంటే, మీకు యెన్నిసామెతలు తెలుసో అన్నీవ్రాయండి. మీ వూళ్ళో ముసలిముతకలను అడిగి తెలుసుకొని, వ్రాసుకోండి. అన్నీ మరుపూరుకు పంపండి. అందులో తనకు కావల్సినవి ఆయన యేరుకొంటారు. ఈ మూడవ యెడిషన్‌లో మన జిల్లా సామెతలు ఒక్కటీ కొరవపోకుండావచ్చేట్టు మనమందరం ప్రయత్నిస్తాం!

---

## పల్లెలు

(5 వ పేజీకొరవ)

అర్థంగాని, మన శాసన సభ్యులనేవాళ్ళకు మాట్లాడడానికి ఇటువంటి విషయాలు దొరకవే!

### కావలిలో జిల్లా రిటైర్డ్ టీచర్ల సంఘం

ఉద్యోగులందరివలె రిటైర్డు టీచర్ళకు పెన్షనుతోపాటు డి. ఏ. ఇవ్వడంలేదు. జిల్లాపరిషత్తులో, సమితుల్లో, రిటైరుకాబడిన టీచర్లకు నెలలుకాదు, సంవత్సరాలైనా పెన్షను శాంక్షనుకాదు. ప్రావిడెంటుఫండు లెక్క పరిష్కారముకాదు. అడియద్ద్వసూల అనరేలేదు. వారిమొర అరణ్యరోదనమైందే కాని వినిపించుకొనేనాథుడే ఉన్నట్టులేదు. అందుచేతనే జిల్లాలోని రిటైర్డు టీచర్లు నందరినీ సంఘటితపరచి తమ సాధక బాధకాలను మేనేజిమెంట్లకు, ప్రభుత్వానికి చెరకళ్ళచెప్పకానికి సి. రామస్వామిరావు (రిటైర్డు హెడ్ మాష్టరు) గారు 21-11-71 తేది కావలిలో పలువురు రిటైర్డు హెడ్‌మాష్టర్లను అసిస్టెంట్లను సమావేశపరచి సంఘం ఏర్పాటుచేశారు. వలసకు గొంతెత్తి అరిస్తేనేకాని వినుపించుకొనే ఈ కార్యకరవైనకాలంలో ఇట్టి సంఘం ఎంతైనా అవసరం. కాబట్టి జిల్లాలోని రిటైర్డు టీచర్లందరూ సభ్యులుగాచేరి కార్యసాధకులు కావాలి అని రామస్వామిరావుగారు అహ్వానిస్తున్నారు.

### ఆత్మకూరు జాబు

ఆత్మకూరు నుండి 'ఒక ఉపాధ్యాయుడు' వ్రాసినజాబు వచ్చింది. ఆయన మాకు ధర్మోపదేశం చేస్తున్నాడు, నీతులు బోధిస్తున్నాడు. కాని ఈ నీతిమంతుడికి తాను వ్రాసిన కాగితంలో సంతకం చేయాలనే విషయం తెలియలేదు; వుపాధ్యాయ వృత్తిలోవుండే ఇతను 'చీటికి ప్రాణంబు వ్రాలు' అనే సుమతీశతకపు పద్యంకూడా చదువుకున్నట్టులేదు!

ఈ పేరులేని ఉపాధ్యాయుడు వ్రాసింది నిజమేనని ధృవపడింది. సందర్భం వచ్చినపుడు తప్పక ఆ విషయాన్ని ప్రకటిస్తాము.

### ఎవరిదీ సంచి?

13-11-71 తేది చంద్రమౌళి నగర్ (రేగడచెలిక) వద్ద ట్రంకురోడ్డుమీద పోతున్న ఒక కారులోనుండి ఒక సూట్‌కేసు పడిందట. ఆ పెట్టిలో నిక్కర్లు, పాంట్లు, షాకులు వుండినాయట. ఆ పెట్టె తలమంచి గ్రామమునసబు స్వాధీనం చేయబడివుందని, ఎవరిదో రుజువుపరచుకొని తీసుకపోవచ్చునని శ్రీ జడలవాడ లక్ష్మయ్య తెల్పుతున్నాడు.

### అనంతసాగరం సన్మానం

హైస్కూలు ఉపాధ్యాయబృందం 28తేది శ్రీ నూరం శ్రీనివాసులుగారి అవధానాన్ని ఏర్పాటు చేసింది. హెడ్మాస్టరు శ్రీ ఎ. మోహనబాబు అధ్యక్షతవహించారు. కనిగిరి జూనియర్ కాలేజి ఆంధ్రభాషాధ్యాపకులు శ్రీ ఎ. సర్వేశ్వరరావు అవధాన కళను గురించి వుపన్యసించారు. శ్రీయుతులు ఎస్. గోపాలయ్య, ఎ. వెంకటసుబ్బయ్య, ఎస్. సుందరరామరెడ్డి, సి. ధర్మారెడ్డి, జె. సి. పెంచలయ్య, టి. వి. శేషయ్య, డి. సి. ఓబులరాజుగారలు పృచ్ఛకులుగా అవధానిని పట్టి చూదారు; సభను రంజింపచేశారు. అఖరున అవధాని సన్మానింపబడినారు. ప్రారంభంలో శ్రీ ఎ. సుబ్బారావు స్వాగతం చెప్పగా, చివరన శ్రీ వి. వి. రమణయ్య వందనాలు సమర్పించారు.

---

## మషూరి వరి

(5 వ పేజీ కొరవ)

నార్తురాజుపాలెం నుండి శ్రీ కొడవలూరు బలరామయ్య ఇలా వ్రాస్తున్నాడు:

నార్త రాజుపాలెంలో ట్రంకురోడ్డు ప్రక్కనే డి. వి. దలపతిరావుగారు 10 ఎకరాలలో అక్టోబరులో మషూరి వేశారు నేనూ శాంపిల్‌గా అరఎకరంలో వేశాను. పైరు చాలబాగుంది. ఎక్కువ పిలకలు వేసింది. దాన్నిప్రక్కనే ఐ. ఆర్. 8 హైబ్రిడ్-9 వేసివున్నారు. దానికి మూడుసార్లు మందులు చల్లవలసివచ్చింది మషూరికితెగులేరాలేదు. దీని ఆకులు దర్భ ఆకులవలె గరుకుగా వున్నవి. ఈ గరుకుకు పురుగులు నిల్వలేవు. ఇప్పుడు చిరపొట్టదశలో వుంది. జనవరిలో ఫలితం తెలుస్తుంది ఏమైనా తెగుళ్ళబాధలులేవుకాబట్టి ఐ. ఆర్. 8 హైబ్రిడ్ 9తో సమానంగా పండినా సంతోషించవచ్చు.

మా అనుభవంలోకూడా మషూరికి సంబంధించిన పై అనుభవం వెలిబుచ్చిన అభిప్రాయాల్లో కించిత్ కూడా అతిశయోక్తి లేదనిపిస్తుంది. మొక్కదుసు ఎకరాకు రెండుపుట్లు పండితే, అదినాణ్యమైన ధాన్యమైతే రైతుకు ఇంకేమి కావాలి? జనవరిలో ఫలితం తెలిసిన తర్వాత మన జిల్లాలో మషూరి జాతకాన్ని చెప్పవచ్చు.

—మా. వి.

---

## ఏంజమూరు టీచర్లు

(5 వ పేజీకొరవ)

సమ్మెకాలపు వేతనం ఇంతవరకు రాలేదట. వాళ్లు కయ్యోమొర్రో అంటూ కొట్టుకొంటున్నారు. ఈ ఏడుమందిలో రేపు జూన్‌లో రిటైర్ కాబొయ్యే టీచరుకూడా ఒకరున్నారు. వుద్యోగ విరమణ చేయబోయే సమయంలో వుద్యోగంకోసం దేబిరించవలసిరావడమనేది ఎంత అన్యాయమో చూడండి!

---

# పంచాంగం

### గురుఅస్తమయ ఫలం

71 నవంబరు 25 తేది గురువారం గురు అస్తమయమైనందున ధరలు అర్ఘాది సకల సమస్తులు ఒక్కట్లుగానే యుండగలవు.

### జ్యేష్ఠకార్తె

డిశంబరు 3 తేది పగలు గం. 12–34 నిమిషములకు జ్యేష్ఠకార్తె ప్రవేశం.

### డిశంబరు తిథులు

| | | | |
|---|---|---|---|
| 4 శని | విదియ ఉ. | 10–02 | గం. వ. |
| 5 ఆది | తదియ ఉ. | 9–10 | ,, |
| 6 సోమ | చవితి ఉ. | 8–53 | ,, |
| 7 మంగళ | పంచమి ఉ. | 8–53 | ,, |
| 8 బుధ | షష్ఠి ఉ. | 9–29 | ,, |
| 9 గురు | సప్తమి ఉ. | 10–33 | ,, |
| 10 శుక్ర | అష్టమి ఉ. | 11–52 | ,, |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

---


## WANTED

A permanent full time Brahmin Servant Maid (Pudur Dravidas or Brihachharanams preffered) for the Nurishment in all Domestical Services of their three infant childern deserted by their mother Smt. V. Lakshminarasamma D/o Sri Udali Subbarama Sastry M. A. Principal, Veda & Sanskrit College Moolapet, Nellore as she is lame, inability and sick since 1969 and left abruptly to her birth place.

Please contact with:
SRI VAJHULA ANANTHA SRINIVASA SARMA,
Dinne, Hamlet of Dandigunta,
VARINI POST,
Kovur Taluk,
Nellore District,

హరనాథపురంలో

## ఇండ్లప్లాట్లు

నెల్లూరు హరనాథపురంలో ఇండ్లప్లాట్లకు పనికివచ్చు 3 ఎకరాల స్థలం అమ్మబడును. మొత్తంగాగాని, విడిగాగాని అమ్మబడును. ఈ పొలానికి మూడువైపుల ఇండ్లువున్నవి. వివరాలకు:-

ఎస్. మస్తాన్‌రెడ్డి,
(మద్రాసు బస్టాండు సమీపం)
నెల్లూరు – ఫోను: 466.

# జనవాణి

(2 వ పేజీకొరవ)

హారణాలు తీసికోవడం సమంజసమా? కొండయ్యగార్ని పాత కాంగ్రెస్ నాయకుల్లో ముఖ్యుడుగా యెంచుకొనబట్టే ఆయనకు సుకుతరబాధ్యత అప్పగించబడింది. పార్టీ పునాదులే కదలిపోయాయన్న కారణంతో ఆయన పార్టీనుండి వైదొలగడం సముచితమైనది అనిపించడంలేదు పాత కాంగ్రెసు అధికారంలో లేకున్నా చెప్పుకో దగినబలం కలిగివుంది. కొండయ్య వొక్కరే 'మహాసముద్రాన్ని యెదిరించి నిలువ'వలసిన పరిస్థితిలేదు. దక్షిణానైన, ఉత్తరాదిన పాతకాంగ్రెసుకు అండదండలుగా నిల్చే నాయకులు తగినంత మందివున్నారు.

కాంగ్రెసు చీలిక తర్వాత కొండయ్య పాత కాంగ్రెసులో వుండిపోవడానికి కారణం అనాటి వాతావరణం. మధ్యంతర యెన్నికల్లో పాతకాంగ్రెసు విజయం తథ్యమన్న ఆశతోనే ఆయన ఆ పార్టీలో నిల్చిపోయారని యీనాటి మార్పునుబట్టి అనుకోవల్సివస్తూంది కొండయ్య తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడివుండే వారైతే, యిప్పుడు యేవేవో కారణాలచూపి కొత్త కాంగ్రెసులో చేరడానికి ప్రయత్నించివుండే వారుకాదు. ఆయన కమ్యూనిస్టుపార్టీనుండి ఏ. యస్. పి. కి, దాన్నుండి కాంగ్రెసుకు మారినప్పుడు ఆ పార్టీలు క్షీణదశలో వున్నాయన్న కారణం చెప్పలేదు. మధ్యంతర యెన్నికల్లో ప్రచారానికి శ్రీ రేబాల దశరథరామరెడ్డి, శ్రీ కాటూరు నారాయణస్వామి, శ్రీ రావిపాటి మహానందంతో కొండయ్యగారు పొదిలికి వచ్చినప్పుడు బహిరంగసభలో "మీరిప్పుడు దుయ్యబడుతున్న కొత్తకాంగ్రెసును భవిష్యత్తులో అనుసరించడంగాని, ప్రస్తుతపు పార్టీని విడనాడడంగాని జరుగదని హామీ యివ్వగలరా?" అని వారిని ప్రశ్నిస్తే, ఆయన హామీ యివ్వగలనని సమాధానమిచ్చారు. కానీ యిప్పటి నిర్ణయం ఆయనమీద నమ్మకం వుంచడానికి వీల్లేకుండ చేస్తూంది.

ప్రజాస్వామ్యంలో పాలక వర్గం కొంత వరకైనా చైతన్యవంతంగా, ఋజుమార్గంలో నడవాలంటే బలమైన ప్రతిపక్షమవసరం. అలాంటి ప్రతిపక్షంలో కొండయ్యగారి లాంటి దావ గలిగిన నాయకులు ఎంతైనా అవసరం. కాని అట్లాంటి నాయకులే మారడం విచారకరం.

కొండయ్యగారిలో యీనాడు కలిగిన మార్పు మళ్ళీ 1977 ఎన్నికల నాటికి మారకుండా, కృష్ణగారు వూహించినట్లు కొత్త కాంగ్రెసులోనైనా వుండి ప్రజలకు వుపయోగ పడ్తారని ఆశిస్తున్నాను.

పొదిలి — చిల్లా హనుమంతరావు

▲

## పిల్లల ఆస్పత్రి దుస్థితి

ఆర్.యల్.రెడ్డిగారి గొప్పమనస్సుతో, వదాన్యతతో నెల్లూరులో యేర్పడిన 'పిల్లల ఆస్పత్రి' దుస్థితిని కళ్లారా చూదాను; ఆ బాధ అనుభవించాను. అక్కడ మంచి డాక్టరు వున్నారు. పసిపిల్లలను ఓర్పుగా, శ్రద్ధగా పరీక్షించి వైద్యం చేస్తారు. కాని అస్పత్రి నిర్వహణ సరిగ్గాలేని కారణంగా తలిదండ్రులు తమ బిడ్డల నక్కడికి తీసుకపోవడానికి జంకుతున్నారు. నవంబరు 22 తేది నేను నాకుమారైను ఆ ఆస్పత్రికి తీసుకపోయాను. డాక్టరుగారు బిడ్డను రెండు రోజులు అస్పత్రిలో వుండాలన్నారు. ఆ రాత్రి అస్పత్రిలో లైట్లులేవు. నర్సులను అడిగితే సమాధాన మివ్వరు. జబ్బుతో వున్న బిడ్డలను చీకట్లో వుంచుకోవాలంటే ఏ తల్లి భయపడదు? డి. యం. ఓ గారుగాని, సూపరింటెండెంటు గారుగాని తగిన శ్రద్ధ తీసుకొని, అంత పెద్ద అస్పత్రిని సక్రమంగా నిర్వహించ గలిగితే, తల్లిదండ్రులకు ధైర్యం వుంటుంది.

నెల్లూరు — యస్. లలిత

▲

## నామమాత్రపు చౌక డిపోలు

కోవూరు తాలూకాలోని వందలాది గ్రామాలకుగాను 30 గ్రామాలకు మాత్రమే చౌకడిపోలు తెరిచారు. వాటిలో కిలో బియ్యం ఒక్కరూపాయిలెక్కన అమ్మే డిపోలు 15 గూడా లేవు. మిగతావి కిలో రూ. 1-40 చొప్పున మొగొలుకులు అమ్మేడిపోలు. నామమాత్రంగావున్న ఆ డిపోల్లో నవంబరు 25 తేదినుండి బియ్యం యివ్వటం లేదు. స్టాకులేదని, హైదరాబాదుకు వ్రాసివున్నామని చెప్తున్నారు. ధరలు రోజురోజుకధికంగా పెరుగుతున్నాయి. పరిస్థితులిట్లాగే వుంటే జనం అగచాట్లు చెప్పనలవి కాకుండా పోతాయి. లేనిచోట్ల వెంటనే చౌకడిపోలు తెరవాలని, వున్నడిపోలకు వెంటనే సరుకు సప్లయిచేయాలని కోరుతున్నాను.

కోవూరు — జి. రామచంద్రారెడ్డి, తాలూకా కమ్యూనిస్టు కమిటీ

▲

## ఏర్పేడురోడ్డు బ్రిడ్జి

గూడూరు ఏర్పేడు రోడ్డులో రైల్వే స్టేషనుకు 1 మైలు పడమర, నెల్లూరు ఎలక్ట్రిసిటీ సబ్‌స్టేషనుకు తూర్పు, గూడూరు పెద్ద చెరువుకు నప్లయి యిచ్చు యేటికాల్వకు 200 సంవత్సరముల క్రిందట వెడల్పులేని యినుపవంతెనకు ఇరుప్రక్కల యినుప పట్టాలు వుంటుండేవి. దక్షిణం వైపు నిలువుకమ్ములుగాని, అడ్డపట్టాలు గానిలేవు.

ఈ బ్రిడ్జిమీద ట్రాఫిక్కు చాలా యెక్కువగా వుంటుంది. రాపూరు, వెంకటగిరి, తిరుపతి, చిత్తూరు బస్సుల రాకపోకలు యెక్కువ. ప్రక్కనే ఎ. పి. ఇ. సెంట్రల్ స్టోరు, గోగినేనిపురం ఫ్యాక్టరీలు వుంటున్నవి. లారీలుకూడా జాస్తిగా పోతు టవి. ఏటిప్రవాహం యెక్కువైనప్పుడు రోడ్డుమీద నీరుపారి ట్రాఫిక్‌కు అటంకం కలిగిస్తూంటుంది. ప్రమాదాలు జరిగే అవకాశముంది. ఈ బ్రిడ్జికి పడమరతట్టు దారి దారివెడల్పుచేసి, ప్రక్కనవున్న ఎలక్ట్రిక్ స్తంభానికి లైటువేసి, దక్షిణంవైపు పట్టాలు బిగిస్తే రాకపోకలకు యిబ్బంది తొలగుతుంది; ప్రమాదాలు నివారించవచ్చు.

గూడూరు — జి. వి. రాఘవయ్య.

▲

## అభినందన

గత 15 సంవత్సరములుగా 'జమీన్ రైతు' చాలా పరిణతి చెందింది. జిల్లాలోని వివిధ సంఘటనలకు దర్పణం వలె వుంటూ, వారం వారం సమగ్ర రూపాన్ని సంతరించుకొంటూంది. దేశ విదేశ వార్తలే గాక మేధావుల రచనలు, రైతుసమస్యలు, నేటిఆర్థికవ్యవస్థలో ఆఖరిమెట్టుపై వున్న ప్రజల అవస్థలు — అన్నీ ప్రతిబింబించేలా పత్రిక వెలువరిస్తున్నందుకు ధన్యవాదాలు. న్యాయస్థానాల తీర్పులు యెలావున్నా అవినీతిని, దురాచారాన్ని గర్హించడంలో మీరునిర్భీతితో ముందడుగు సాగడం చాలాసంతోషాన్ని కలిగిస్తూంది. ప్రజల అండదండలే బలంగా కలిగిన మీ పత్రిక మున్ముందుకూడా యిట్టి ధీరోదాత్త వైఖరిని అవలంబించి, విశ్వకవి ఆశించిన—

"ఎక్కడైతేమనసుకు భయసంకోచాలు లేకుండా ధైర్యంగా తలయెత్తుకు తిరగగలమో; ఎక్కడైతే విద్యావిజ్ఞానాలు అడగటమే తడవుగా లభ్యమౌతాయో; ఎక్కడైతే సత్యకుహరం నుండి మాటలువెలువడుతాయో; ఎక్కడైతే యీ మనస్సు ఆలోచన, ఆచరణవల్ల సదా సువిశాలమవుతూ, నీవల్లముందుకునడుపబడుతుందో— ఆ స్వతంత్ర్య స్వర్గసీమ వైపుగా ప్రభూ! నాదేశాన్ని మేల్కొలుపు" ..యీ లక్ష్యం వైపు పురోగమించుగాక!

ఇంత ప్రజానురంజకత్వాన్ని సాధించి, యెవరి దయాదాక్షిణ్యాలమీద అధారపడవలసిన అగత్యంలేక సాగిపోతున్న మీ పత్రిక, మారిన కాలానికి అనుగుణంగా "ఆంధ్రరైతు" అనో, "తెలుగురైతు" అనో పేరు మార్చుకొంటే సమంజసంగా వుంటుందని భావిస్తాను.

— చదలవాడ వెంకటశేషయ్య

వెంకటగిరి

▲

## టీచర్ల బాధలు

పంచాయతీ పాలనలో వుపాధ్యాయుల బాధలు ఘోరాతిఘోరంగా వున్నాయి. సక్రమంగా నెలనెలా జీతాలు యివ్వటం లేదు; యేవో సాకులు చూపుతున్నారు. సోషల్ వెల్ఫేర్ వుపాధ్యాయులకు నాలుగైదు మాసాలకు ఒక్కమారు ఒక్కమాసానికే జీతం యిస్తున్నారు. గూడూరు, కావలి మునిసిపల్ టీచర్లకు గత అరుమాసాలుగా జీతాల్లేవు. సమ్మెకాలానికి యింతదాకా జీతం ముట్టలేదు. ఎప్పుడు టీచర్లు చేరికి వస్తుందనుకొన్న ప్రావిడెంటుఫండు సంవత్సరం దాటినా రావడంలేదు. జి. ప. ఫండుకు అయా సమితులనుండి మినహాయింటుకొన్న ప్రావిడెంటుఫండు చందాధనాన్ని 1965 నుండి జమకట్టలేదు. 1965 నుండి అయా సమితుల్లో కంట్రిబ్యూషన్స్ (బోనసు) పరిషత్తుకు జమకట్టడంలేదు.

సక్రమంగా జీతాలు వస్తేనే కుటుంబాలు గడుపుకరావడం కష్టంగావున్న గడ్డురోజులివి. జీతాలకోసం ఆఫీసులచుట్టూ తిరగడంతో సరిపోతుంది. ఎన్ని విజ్ఞప్తులుచేసినా అరణ్యరోదనమే అవుతూంది.

ప్రతి సంవత్సరం జిల్లా కలెక్టరు, జి. ప. సెక్రటరి, ఆర్. డి. ఒ యిన్‌స్పెక్షను చేస్తున్నారుగదా ఈ విషయాలన్నీ పరిశీలించరా? చర్య తీసికోరా? జిల్లా కలెక్టరు గారు ప్రత్యేక శ్రద్ధ తీసికొని, ఉపాధ్యాయులను అదుకోవాలని, రక్షణ కల్పించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాము.

నెల్లూరు — ఎస్. అబ్దుల్ ఖాదర్, జనరల్ సెక్రటరీ, డిస్ట్రిక్ట్ ఎలిమెంటరీ టీచర్స్ యూనియన్.

▲

## నెల్లూరు రోడ్లు— ఏవగింపు!

నెల్లూరురోడ్లు యేవగింపు కలిగిస్తున్నాయి. కాలినడకన, కారునడకన పోయే వాళ్ళు తిట్టినతిట్టు తిట్టడంలేదు. డ్రైనేజి స్కీము అని రోడ్లనుత్రవ్వి, లక్షలు ధారబోశారు. అది మొదలుపెట్టి యేళ్ళుగడిచినా ఫలితందక్కలేదు. పెట్టినఖర్చు బూడిదలో పోసిన పన్నీరైంది. ఆ డబ్బు యింక దేనికైనా వెచ్చించివుంటే ఫలితమైనా వుండేది. రోడ్లు అధ్వాన్నంగా తయారవడంతప్ప యింకొక ప్రయోజనం లేకపోయింది. అదేమంటే మునిసిపాలిటీకి డబ్బులేదనే పాతపాట వినిపిస్తారు. సరైన అంచనాలు లేకుండా యీ పనులు యెందుకు తలపెట్టాలి? నాయకులు ముందు పట్టణం అభివృద్ధికి కృషిచేస్తే ప్రజల మన్ననలందుకొంటారు.

నెల్లూరు — పి. ఆదిశేషారెడ్డి

## హైదరాబాదులేఖ

(మొదటిపేజీ కొరవ)

ఇందులో రహస్యం స్పష్టమే. అధికార కాంగ్రెసులో చేరదలచుకున్నవారిలో అధిక సంఖ్యాకులు బ్రహ్మానందరెడ్డిగారి వ్యతిరేకులు. వీరంతా చేరితే, అధికార కాంగ్రెసు పోషలిజం ఆశయం దెబ్బతింటుంది కాబట్టి వారిని తీసుకొనకూడదని యూత్ కాంగ్రెసు కోరుతున్నది. నిజానికి ఆంధ్ర యూత్ కాంగ్రెసులో సోషలిస్టులెవరూ ఎవరూలేరు, వారంతా బ్రహ్మానందరెడ్డి భక్తులు.

ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు గారు మళ్లీ ఢిల్లీ వెళ్లారు. తిరిగి వచ్చేటప్పుడు "హైకమాండ్" వదిలించుకొని వస్తారో తెలియదు. కాని ఆయన మంత్రివర్గ నిర్మాణం విధానంలాగే ఎడ్‌హాక్ కమిటీ నిర్మాణంకూడా హాస్యాస్పదంగా తయారైంది. ఇప్పుడు మహ్మద్ ఇస్మాయిల్ కాక పిడతల రంగారెడ్డిగారు ఎడ్‌హాక్ కమిటీచైర్మెన్ అవుతారని, వైస్-చైర్మెన్‌గా శ్రీమతి శ్రీకాంతమ్మగారి స్థానే హ్యాక నాయకుడు బి. అంజయ్య అవుతారని తెలుస్తున్నది.

అన్ని సైజుల పాలిథిలిన్ సంచులు, ట్యూబులు, షీట్లు, లైమన్ స్పాట్ క్వాలిటీ ప్లాస్టిక్ కేను, సరసమైన ధరలకు దొరుకును.

తయారుచేయువారు:

**V. S. ప్లాస్టిక్స్,**

ఫోన్సు: 335, 738, 1015.

సంతపేట - నెల్లూరు.

**విజయవాడ ప్రి॥ సబ్‌కోర్టులో**

**O.S. 310 of 71 I.A. 2619 of 71**

**I. A. No. 2620 of 71**

మరెడ్డి వెంకటరంగారెడ్డి-వాది (పిటీషనరు)

పర్వతనేని వెంకటాచలపతిరావు S/O మాణిక్యం సా॥ పటమట—1-వ ప్రతివాది 1-వ రెస్పాండెంటు.

ఈ నెంబరు 1-వ ప్రతివాదిపై అమలు జరుగవలసిన దావానోటీసుల న్నూ, సదరు పైలు అప్లు పిటీషనులపై అమలు జరుగవలసిన నోటీసులు నిమిత్తము న్నూ 29-12-71 తేదికి వాయిదా అయివున్నది. గాన అక్షేపణలున్నయెడల పైకోర్టువారి యెదుట సదరు తేది ఉదయం 10 గంటలకు హాజరై తెలుపుకోవలెను. లేనియెడల వరోక్షమందు తీర్మానించబడును.

— వై. వి. హనుమంతరావు. వాదితరపు అడ్వకేటు.

ఒంగోలుకు విచ్చేయండి

**"టూరిస్టులాడ్జి"లో**

మకాం చేయండి

పట్టణములో అన్ని వ్యాపార కేంద్రములకు, పరిశ్రమలకు, సినిమాహాల్సుకు, ట్రంకురోడ్డుకు సమీపంలోవుండి మీకు అందుబాటులో వుంటుంది.

రెండవ అంతస్తులో మంచి గాలి, వెలుతురు. సుఖకరమైన స్నానపువసతి. రూములకు అనుబంధించి యుండును. వాహనములు నిలుపుకొనుటకు వసతిగా వుంటుంది.

**3 వ అంతస్తులో 100 "మడత మంచములు" కు**

ఏర్పాటువలన గాలి, ప్రశాంతతకు కరువులేదు. ఒంగోలులో ఇంత వసతులుగల లాడ్జిలేదు.

**పుష్కలముగా పేడిసిరు, చన్నీరు**

సదుపాయములు గలవు.

ఇట్లు,

**దేవారెడ్డి సుందరరామారావు**

ప్రొప్రైటరు టూరిస్టులాడ్జి ఒంగోలు.

**వరి తెగుళ్లను**

మా నాగలిమార్కు

బి. హెచ్. సి. 10%

ఎండ్రిన్ 20%, 25%

మలాథియాన్ 50%

అద్భుతంగా నివారిస్తవి.

పైమందులన్నీ భారతీయ ప్రామాణికసంస్థ (ISI) ప్రమాణాలకు తగినట్టు, శాస్త్రీయంగా తయారుచేయబడి, తెగుళ్ల నివారణకు అద్భుతంగా పనిచేస్తున్నట్లు రాష్ట్రమంతటా రుజువైంది.

— ఉత్పత్తిదారులు —

**ది ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రాడక్ట్స్ (ప్ర) లిమిటెడ్ - నెల్లూరు**

ఫోన్: 67 PP

Edited, Printed and Published by M. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thippapajuvari Street, Nellore (A. P.)